VISALAANDHRA, VIJAYAWADA Phone 6376

ఉదయం

విశాలాంధ్ర

Regd No. H. 203

సంపుటి 16, సంచిక 153] విజయవాడ 26—8—1966 శుక్రవారం [6 పేజీలు 10 పై.

విశాలాంధ్ర
చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం	రు. 38 00	రు. 45 00
ఆరు మాసాలు	19 00	22 50
మూడు మాసాలు	9 75	11 25
ఒక మాసం	3 25	3 75

కంచి, ధర్మవరం, కొత్తూర్, బెంగుళూర్, బెనారస్ పట్టుచీరలకు పేరు పొందిన
మేహర్ క్లాత్ షాప్
బ్రా॥ మాదిరెడ్డి రాజు మేనేజింగ్ పార్టనరు ఎస్.కె.
ఫోను నెం. 6322

అధికధరలకు నిరసనగా బొంబాయిబంద్

నగరజీవితం పూర్తిగా స్తంభన; కార్మికుల సార్వత్రికసమ్మె

దుకాణాలు, హోటళ్లు మూసివేత; బస్సులు, టాక్సీలు ఆపివేత

రెండుచోట్ల పోలీసుకాల్పులు; ఇద్దరికి గాయాలు

సంఘవిద్రోహులనేసాకుతో 2 వేలమంది అరెస్టు

బొంబాయి, ఆగస్టు 25

అధిక ధరలకు నిరసనగా వామపక్షాలు ఇచ్చిన 'బొంబాయిబంద్' పిలుపు ఫలితంగా నగర పౌర జీవితం సంపూర్తిగా స్తంభించింది. నగర వీధులన్నీ నిర్మానుష్యంగా వున్నాయి. ఒక బస్సుకానీ టాక్సీకాని కనిపించలేదు. కార్మికుల సమ్మె వల్ల మిల్లులన్నీ మూతపడ్డాయి. షాపులు, హోటళ్లు. మూసివేశారు.

తమ పైరాళ్ళు రువ్వారనే మిషతో రెండుచోట్ల పోలీసు ఆఫీసర్లు రివాల్వర్‌తో కాల్పులు జరిపారు. ఒకచోట జరిగిన కాల్పుల్లో ఇద్దరు గాయపడ్డారు. నగరంలో పెద్ద ఎత్తున పోలీసు బందోబస్తు ఏర్పాటుచేశారు.

పై ఘటనలు తప్ప బంద్ ఉద్యమం ప్రశాంతంగా జరిగినట్లు మహారాష్ట్ర హోం మంత్రి శ్రీదేశాయి అంగీకరించారు.

ఆసుపత్రులు, అగ్నిమాపక దళాలు మొదలగు అత్యవసర సర్వీసులను బంద్ ఉద్యమం నుండి మినహాయించిన ఫలితంగా వాటి పనిచేస్తున్నవారుమాత్రం సమ్మెలో చేరలేదు.

బ్యాంకులు, ఇన్సూరెన్సు కంపెనీలు, కర్మాగారాలు, వ్యాపార కంపెనీల ఆఫీసులను తెరచి వుంచారు. కాని పనివారు లేనందున వాటిలో పనిజరగలేదు.

పోలీస్ ఆఫీసర్లచే కాల్పులు

బొంబాయి శివారుల్లో బాందుప్‌వద్ద ఒక పోలీసు ఆఫీసరు రివాల్వరుతో కాల్పులు జరిపిన ఫలితంగా ఇద్దరు గాయపడ్డారు.

ఆ ప్రాంతంలో ఒక రసాయనిక ఫ్యాక్టరీ వద్ద పోలీసులపై ప్రజలు రాళ్ళు రువ్వినందువల్ల పోలీసు ఆఫీసరు రివాల్వరుతో కాల్పులపని వచ్చిందని పోలీసులు అంటున్నారు.

కుర్లావద్ద కూడ మరో పోలీసు ఆఫీసరు గాలిలో రివాల్వరు కాల్చారు. అక్కడ ఆటోమొబైల్ ఫ్యాక్టరీవద్ద ప్రజలు రాళ్ళు రువ్వుతున్నందువల్ల వారిని చెదర గొట్టడానికై ఆయన గాలిలోకి మూడు రౌండ్లు పేల్చారని పోలీసుల కథనం.

శివారుల్లో పోలీసులు పదిమందిని అరెస్టు చేశారు.

గత అర్ధరాత్రి ప్రారంభమైన బొంబాయి బంద్‌లో మున్సిపలు బస్సులు, టాక్సీలు పాల్గొనడంతో నగర వీధులలో ఒక బస్సు గాని, టాక్సీగాని కనిపించడంలేదు.

ఈ బంద్ ఉద్యమాన్ని సంయుక్త సోషలిస్టుపార్టీ, కమ్యూనిస్టుపార్టీ, మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ, ఇతర వామపక్షపార్టీలు తలపెట్టాయి.

ఈ బంద్‌ను కాంగ్రెసు, జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు, స్వతంత్ర పార్టీ, జనసంఘాలు వ్యతిరేకిస్తున్నాయి

వీధుల్లో వెలుగుతున్నదీపాలు

గత అర్ధరాత్రి బంద్ ప్రారంభం కావడంలో, నీటి తెల్లవారగట్ట పట్టుప్రాంతాలలో వీధులలో వెలుగుతున్న దీపాలను ఆర్పివేసే దిక్కు, లేని పరిస్థితి ఏర్పడింది. అందువలన నేడు పగలుకూడా వీధిదీపాలు వెలుగుతూనే వున్నాయి.

నేటి ఉదయం 7 గంటలకు ప్రారంభం కావలసిన మొదటి షిఫ్టు పనులకు వెళ్ళే కార్మికులు, గ్యాస్ కంపెనీ, బోయర్ కార్మికులు హాజరు కాలేదు.

అనేక ముఖ్యమైన కేంద్రాలలో ప్రభుత్వం పోలీసుబలగాలను దించింది.

పశ్చిమ, మధ్యరైల్వేల ప్రాంతాలలో పోలీసు కాపలా పెట్టారు.

గత అర్ధరాత్రి అనంతరం పోలీసులు ఒకవ్యక్తిని అరెస్టుచేశారు. అర్ధరాత్రి అనంతరం నగరంలోని మధ్య, ఉత్తర ప్రాంతాలలో రాస్పవిసరిన దుమనులు లేవని నేటి ఉదయం పోలీసులు తెలిపారు.

పోలీసు కమిషనర్‌చే నిషేధాజ్ఞల జారీ

బొంబాయిబంద్ సందర్భంగా గత అర్ధరాత్రినుంచి హింసాకాండను, ప్రదర్శనలను నిషేధిస్తూ, గుంపులు వ్యక్తులు ఒక చోట సమావేశం కావడాన్ని నిషేధిస్తూ బొంబాయి పోలీసు కమిషనర్ నిషేధాజ్ఞలు జారీ చేశారు.

అలాగే ప్రజాజీవితంలో జరిగే ఉల్లంఘనలు, సమ్మెను అమలుపరిచే ఉద్యమం కమిషనర్ ప్రతిపాదించినట్లు తెలిసింది.

2 వేల మంది అరెస్టు

నేడు జరుగుతున్న బొంబాయి బంద్ సందర్భంగా నిన్న పోలీసులు 2 వేలమందిని అరెస్టు చేశారని, వీరు గూండాలు, సాంఘిక వ్యతిరేక శక్తులని ఆరోపిస్తూ మహారాష్ట్ర హోంమంత్రి శ్రీ దేశాయ్ ప్రకటించారు. పనులకు హాజరయ్యే కార్మికులకు రక్షణ కల్పిస్తామని ఆయన తన ప్రకటనలో పేర్కొన్నారు.

అన్ని ఫ్యాక్టరీల మూత

బంద్ పిలుపునందుకొని కార్మికులు తమ తమ పనులోకి హాజరుకానందున బొంబాయి నగరంలోని అన్ని మిల్లులు, ఫ్యాక్టరీలు, ఇంజనీరింగు, రసాయనిక పరిశ్రమలు, మూతపడ్డాయి.

పెరుగుతున్న ధరలకు వ్యతిరేకంగా గతంలో 1963 నుంచి రెండుసార్లు బొంబాయి బంద్ విజయవంతంగా జరిగింది. 3 వ సారిగా జరుగుతున్న నేటి బంద్‌లో పని నిలుపుదల పూర్తి విజయవంతమయింది నగరంలో వాతావరణం పూర్తి శాంతియుతంగా వున్నది.

వెయ్యి మునిసిపలు బస్సులలో 25 బస్సులను మాత్రమే నగరంలోని దక్షిణ ప్రాంతాలలో అతికొద్దులు నడుపుతున్నారు. వాటిని కూడా పోలీసు కాపలాతో త్రిప్పుకున్నారు.

నగరంలోని మధ్య, ఉత్తర ప్రాంతాలలో పారిశ్రామిక ప్రాంతాలలో బస్సుల రాకపోకలు నిలచిపోయాయి.

మిల్లులలో పనిచేస్తున్న 2 లక్షలకు పైగా కార్మికులలో 20 శాతం కన్నా తక్కువగానే తమ పనులకు హాజరయ్యారని అధికారులు చెబుతున్నారు.

దుకాణాల మూత

నగరంలో 85 శాతం దుకాణాలు, భోజన శాలలునేటి బంద్ సందర్భంగామూతబడ్డాయి.

రాష్ట్ర కార్మిక మంత్రి ఆత్మవంచన

నగరంలోని పారిశ్రామిక కార్మికులలో 53 శాతం బంద్ పిలుపును పట్టించుకోనే లేదనీ, యథావిధిగా పనులోకి వెళ్లారని రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ తిర్కే పత్రికల వారికి చెప్పారు.

బిక్కచోయిన బొంబాయి వీధులు

మన దేశంలోని మరే నగరంలోనూ పుండనంత రద్దీగావుండే బొంబాయినగర వీధులు ఈ రోజు బంద్ పరిపూర్ణంగా నిర్మానుష్యంగా మారిపోయాయని, ట్రాఫిక్ పోలీసు బలగానికి యేమాత్రం పనిలేకుండాపోయిందనీ, చెబుతున్నారు.

పాఠశాలలకు పిల్లల్ని తీసుకు వెళ్ళే బస్సులు, గుర్రపు బగ్గీలు కూడా ఎక్కడా కనిపించలేదు. ఈ రోజు మధ్యాహ్నానికి రోడ్డుపైన జనసంచారం మామూలుగా వుంటే దాంట్లో 10 శాతానికి మించి లేదని, నగర పోలీసుశాఖ ట్రాఫిక్ విభాగంవారు అంచనా వేశారు.

ప్రధాన వీధుల్లో రోడ్లమెంట చిల్లర సరుకులు అమ్మేవారుకూడా లేరనే వేలాది చిరవర్తకులున్నారు. వీధుల్లో వాళ్ళ సందడి ఒక్కటీ కనపడలేదు.

స్థానిక రైతుల్ఖుషీ

నగరంలో ఎక్కడ చూసినా తిరిగే పోకర్ రైతులపై ప్రయాణీకుల రద్దీగా

(మిగతా 5 వ పేజీలో)

బంద్ సందర్భంలో ఒక విచిత్ర ఘటన

బొంబాయి, ఆగస్టు 25

నేడు బొంబాయి బంద్‌ను నిర్వహించిన అధిక ధరల వ్యతిరేక కార్యాచరణ సమితి కార్యదర్శి, ఎస్. ఎస్. పి. నాయకుడు జనశ్రీ డాక్టర్ ఫెర్నాండెజ్, తనే ఈ బంద్ దిమాండును ఎదుర్కొనవలసి వచ్చిన సంఘటన నేడిక్కడ జరిగింది.

బొంబాయి బంద్ సందర్భంలో సెంట్రల్ బొంబాయిలో పాతకాలపు బాలురు కొందరు దుకాణాలను మూసివేయవలసిందిగా కోరుతూ వస్తున్న సందర్భంలో అక్కడ ఒక లేబర్ యూనియన్ కార్యాలయం తెరిచివుంది. ఈ బాలుర ప్రతినిధులు కార్యాలయంలోకి వెళ్ళి అక్కడవున్న ఒక వ్యక్తిని ఆ కార్యాలయం మూసివేయవలసిందిగా కోరారు. ఆ వచ్చిన ప్రతినిధులలో ఒకరు ధరలపెరుగుదల విషయం తమకు తెలియదా అని హూంకారం ఆడేరు. ఆ కార్యాలయంలోని వ్యక్తి అధికధరల వ్యతిరేక కార్యాచరణ సమితి కార్యదర్శి జనశ్రీ ఫెర్నాండెజ్. అనే విషయం ఆబాలురకు తెలియదు. ఈకార్యాలయం. బంద్‌కు పనిచేస్తున్నదని, తాను ఫలానా వ్యక్తినని, ఈకార్యాలయం మూసివేస్తే బంద్ కార్యక్రమంకూడా ఆగిపోతుందని ఆయన ఆ బాలురకు చెప్పటంతో వాడుఒకోలాగా అనిబంద్‌కు విజయవంతం చేయడానికి తాము శక్తి వంచన లేకుండా కృషి చేయగలమని ఆయనకు వాగ్దానం చేసి అక్కడనుంచి వెళ్లారు.



రూకవిలువ తగ్గింపువ్వారా అమెరికన్ సహాయలనవాదం సుడిగుండంవైపు పయనిస్తున్న ఇందిరాగాంధి ప్రభుత్వం

పాక్ జైల్లో ఫక్తూన్ ప్రజల నాయకుని మరణం

న్యూఢిల్లీ, ఆగస్టు 24

పాకిస్తాన్ జైలులో దీర్ నవాబ్ షాకాన్ మరణంపై కాబూలులో అనేకులు ఆగ్రహాన్ని, దుఃఖాన్ని వ్యక్తంచేశారు.

ప్రభుత్వంపై తిరుగుబాటు చేశారనే నేరంపై షాకాన్‌ను 6 సంవత్సరాల క్రితం పాకిస్తాన్ ప్రభుత్వం అరెస్టు చేసి లాహోర్ జైలులో నిర్బంధించింది.

ఈ వార్త అందగానే కాబూల్‌లో ఒక బహిరంగసభ ఏర్పాటు చేశారు.

సభకు ప్రధాని సర్దార్ మహమ్మద్‌హాషీం ఉపముఖ్య మంత్రి మహమ్మద్ దావుద్, అనేకమంది మంత్రులు ఫక్తూన్ ప్రజా నాయకుడు ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్ మొదలగువారు హాజరయ్యారు.

ఫక్తూన్ ప్రజల స్వాతంత్ర్యానికి పోరాడిన యోధుడని షాకాన్‌ను సభలో వక్తలు ప్రశంసించారు.

విజయవాడలో 17 మంది స్వర్ణకారుల అరెస్టు

తాలూకా ఆఫీసు ఎదుట పికెటింగ్; 2000 మందితో ఊరేగింపు

విజయవాడ, ఆగస్టు 25

ఈరోజు ఉదయం గం. 11-00 లకు శ్రీ కటకం భాస్కరరావు నాయకత్వాన తాలూకాఫీసు యెదుట సత్యాగ్రహం చేస్తున్న 17 మంది స్వర్ణకార సత్యాగ్రహులను పోలీసులు అరెస్టు చేశారు.

అంతకుముందు సత్యాగ్రహులు పికెటింగ్ చెయ్యడంతో, కొంతమంది పోలీసులు వారిని నెట్టివేయడానికి ప్రయత్నించారు.

సత్యాగ్రహానికి ముందు రెండువేల మందితో బ్రహ్మాండమైన ఊరేగింపు జరిగింది. నిరశన వ్రతం మామూలుగానే జరుగుతోంది. పికెటింగు జరపడంతో పోరాటం నూతనదశను చేరుకుందోంది.

స్వర్ణ నియంత్రణ పత్ర దహనం

విజయవాడ, ఆగస్టు 24

నేటి రాత్రి యిక్కడ సామూరంగం చౌకలో స్వర్ణకార సమ్మేళన్ ఆధ్వర్యాన జరిగిన బహిరంగసభ ఆనంతరం స్వర్ణ నియం

(5వ పేజీ తరువాయి)

దక్షిణ వియత్నాంకు సైనిక ప్రాముఖ్యంగల సరుకుల ఎగుమతి

భారత వాణిజ్యంపై రాజ్యసభలో విమర్శ

న్యూఢిల్లీ, ఆగస్టు 25

భారతదేశం దక్షిణ వియత్నాంకు సైనిక ప్రాముఖ్యంగల సరకులను ఎగుమతిచేస్తున్నదని కమ్యూనిస్టు సభ్యులు శ్రీ భూపేష్‌గుప్తా కాంగ్రెసు సభ్యులు శ్రీ అర్జున అరోరా నేడు రాజ్యసభలో నిశితంగా విమర్శించారు.

దక్షిణ వియత్నాముతో మనం మామూలు వ్యాపార సంబంధాలను మాత్రమే కలిగి వున్నామనీ, అక్కడికి పంపుతున్న వస్తువులు కేవలం పౌరులకు పనియోగపడేవి మాత్రమేననీ వాణిజ్య మంత్రి శ్రీ మనూభాయ్‌షా అన్నారు.

ఏటా రు 2 కోట్ల 87 లక్షల వ్యాపారం

అంతకుముందు శ్రీ అర్జున అరోరా ప్రశ్నకు సమాధానమిస్తూ మంత్రి శ్రీ మనూభాయ్‌షా సమాధానం చెబుతూ 1965 - 66 సంవత్సరంలో దక్షిణ వియత్నాంకు రు 2 కోట్ల 87లక్షల మేరకు ఎగుమతులు జరిగాయన్నారు. ఈ ఏడు ఏప్రిల్-మే మాసంలో రు 42 లక్షల మేరకు ఎగుమతులు జరిగాయన్నారు.

ఇనుము, ఉక్కు, యంత్ర పరికరాలు, డీజెల్ ఇంజన్లు, విద్యుచ్ఛక్తి యంత్రాలు, పరికరాలు, పాదరాలు, రవాణా సామాగ్రి; రసాయనిక మూల పదార్థాలు, రసాయనిక మిశ్రమాలు, రాగి, వంటదార, మందులు, లక్క, కాగితం, పిల్లలు మన్నగు వస్తువులు ఎగుమతి చేయబడినట్లు చెప్పారు.

అమెరికా సహాయం క్రింద దక్షిణ వియత్నాంకు పంపే సరకులను అమెరికా పతాక నౌకలలోనే ఎగుమతి చేయవలసి వున్నదన్నారు. ఇతర సరకులకు అలాంటి రవాణా ఆంక్ష లేమీ లేవన్నారు.

శ్రీ అర్జున అరోరా: వియత్నాం సమస్యపై అంతర్జాతీయ కంట్రోలు కమిషన్ చైర్మన్‌గా వున్న భారతదేశం అమెరికా సహాయం క్రింద దక్షిణ వియత్నాంకు పంపే సరకులను అమెరికా పతాక నౌకలలోనే పంపాలన్న "అవమానకరమైన షరతును" ఎందుకు తలఒగ్గింది?

శ్రీ షా: నూటికి 50 పంతుల సరకులను అమెరికా పతాక నౌకలలోనే పంపడానికి అంగీకరించడంలో అవమానకరమైన దేమీ లేదు. భారతదేశం పూర్తిగా మామూలు ప్రాతిపదికపైనే దక్షిణ వియత్నాంలో వాణిజ్యం నెరపుతున్నది.

శ్రీ అరోరా: భారతదేశం దక్షిణ వియత్నాంకు ఎగుమతిచేస్తున్న రసాయనిక మూల పదార్థాలు, రసాయనిక సమ్మిశ్రణాలు, ఆచేశంమందుగుండు సామగ్రికికాక కేవలం ఎరువులకు మాత్రమే ఉపయోగిస్తున్నదని మన ప్రభుత్వం నికరంగా చెప్పగలదా?

శ్రీ షా: దక్షిణ వియత్నాంకు పంపే రసాయనిక మూలపదార్థాలలో ఎక్కువ భాగం చర్మాలను పదును చేయటానికి, రంగులు వేయడానికి పనికివచ్చేవే. ఎలాంటి యుద్ధసామగ్రిని పంపరాదని ప్రభుత్వం నిషేధించింది. మనం ఎగుమతి చేస్తున్న

(మిగతా 5 వ పేజీలో)

ఢిల్లీలో జనసంఘ ప్రదర్శన

రూకవిలువ తగ్గింపుకునిరసన

న్యూఢిల్లీ, ఆగస్టు 25

రూక విలువ తగ్గింపు, ధరల పెరుగుదలకు నిరసనగా ఈ రోజు పార్లమెంటు భవనంముందు జనసంఘం ఆధ్వర్యాన పదివేలమంది ఒక పెద్ద ప్రదర్శన జరిపారు. ఈ ప్రదర్శనలో సుమారు సగంమంది స్త్రీలు.

రామ్‌లీలా మైదానం నుండి 1½ మైలు పొడుపున సాగిన ఈ ప్రదర్శనకు ఢిల్లీ రాష్ట్ర జనసంఘ్ నాయకుడు నాయకత్వం వహించారు.

పార్లమెంటులోని జనసంఘం గ్రూపు నాయకులు శ్రీ వాజ్‌పాయ్, తెంగ్రీ కూడా సభనుండి బయటికివచ్చి ప్రదర్శనలో పాల్గొన్నారు.

గవర్నరు వసతుల రద్దు, మంత్రుల సంఖ్య తగ్గింపులాంటి పొదుపు చర్యలు అమలు జరపాలని, గోవధ నిషేధించాలని ప్రదర్శకులు నినాదాలు యిచ్చారు.

రూకవిలువ తగ్గింపు ఫలితంగా యేర్పడిన దుష్పరిణామాలనుఅరికట్టేందుకు, ధరలను అదుపులో పెట్టేందుకు గట్టి చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం విఫలమైతే వచ్చేనెల 12వ తేదీ నుండి జనసంఘ్ బహుముఖమైన ఆందోళనోద్యమం ప్రారంభిస్తుంది. అని జనసంఘ నాయకులు ప్రకటించారు.

ప్రదర్శనల తరవున ఒక మెమొరాండాన్ని లోక్ సభ స్పీకర్, రాజ్యసభ అధ్యక్షునిద్వారా రాష్ట్రపతికి, శ్రీ అటల్‌బిహారీ వాజ్‌పాయ్ అందజేశారు.

బందరు బంద్

మచిలీపట్నం, ఆగస్టు 25

అఖిలపక్ష కమిటీ పిలుపునుసరించి నేడు 'బందర్‌బంద్' జరిగింది. పౌర సరఫరాల కమిషనర్ నేడిక్కడకువచ్చి వివిధ పార్టీల వారిని కలుసుకున్నారు. ఈ పట్టణానికి 520 బస్తాల బియ్యం విడుదల చేయడానికి, వివిధ పక్షాలతో యేర్పడినకమిటీ ఆధ్వర్యాన బియ్యం ధరను యిస్తుకున్న కిలో 79 పైసల రేటునగాక 69 పైసలదాన్న అమ్మించే యేర్పాటు చేయడానికి అయన నమ్మతించారు.

మచిలీపట్నంలో గాంధీతత్వ సమితి కార్యదర్శి నిరశనం

బియ్యం సరఫరా డిమాండ్ చేస్తు కలెక్టరు ఆఫీసు ఎదుట

బందరు, ఆగస్టు 25

బందరు పట్టణంలో బియ్యం డిపోలన్నింటికీ బియ్యం సప్లయి చెయ్యాలని, బియ్యంధర ప్రస్తుతం వున్న రేటు కిలో 0.67 పైసలు మాత్రం వుండాలని, స్థానికావసరాలకు సరిపడా నిల్వలు లేనందున యితర ప్రాంతాలకు ఎగుమతులు చెయ్యరాదని కోరుతూ మొన్న పురదుం 6 గంటల నుండి శీనువ్వులకృష్ణప్పూర్ణచంద్రరావు (గాంధీతత్వ సమితి కార్యదర్శి) కృష్ణాజిల్లా కలక్టరు ఆఫీసు ఎదుట నిరశనవ్రతం చేస్తున్నారు. 22-8-66 తేదీ లోపల బియ్యం సప్లయిలు చెయ్యకపోతే 23 వ తేదీనుండి సత్యాగ్రహం చేస్తానని వారు లోగడే ముఖ్యమంత్రికి, ఆహారమంత్రికి, ఆహార కార్యాలయ కమిషనర్‌కు నోటీసు యిచ్చి వున్నారు. సమయానికి యేమియు రానందున మొన్నటినుండి నిరశనవ్రతానికి పూనుకొన్నారు. (పి. ఏ.)

ఢిల్లీ మహా ప్రదర్శన

విజయవాడ నుండి 400 మంది పయనం

ఉత్సాహపూరిత వాతావరణంలో కమ్యూనిస్టుపార్టీ నాయకులచే వీడ్కోలు

విజయవాడ, ఆగస్టు 25

శ్రీమతి ఇందిరాగాంధీ ప్రభుత్వం రాజీనామా చేయాలని డిమాండ్‌చేస్తూ సెప్టెంబరు 1 న ఢిల్లీలో పార్లమెంటు యెదుట జరుగనున్న మహా ప్రదర్శనలోపాల్గొనడానికి నేటిసాయంత్రం యిక్కడనుండి 8 బస్సులలో 400 మంది వాలంటీర్లు పయనమై వెళ్ళారు.

వీరికి విజయవాడ కమ్యూనిస్టుపార్టీ కార్యాలయంవద్ద ఘనమైన వీడ్కోలు యిచ్చారు.

తూర్పుగోదావరి, నెల్లూరు, కర్నూలు, కడప, ముఖ్యంగా కృష్ణా, గుంటూరుజిల్లాల వాలంటీర్లు, ఈ బస్సులలో వెళ్ళారు.

ఇందులో దివితాలూకా నుంచి 15 గ్రామాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న 92 మంది వాలంటీర్లు 2 బస్సులలో వెళ్ళారు. వీరు దల్లపల్లిలో ఊరేగింపు జరిపి అక్కడనుండి విజయవాడకు చేరుకున్నారు.

వీరిలో 58 మంది రైతులు, 24 గురు యువజనులు, 10మంది వ్యవసాయకార్మికులు ఉన్నారు.

కృష్ణాజిల్లా నుండి మొత్తం 212 మంది బస్సులో జయమైనారు. మరో 50 మంది రైలులో వెళ్ళడానికి యేర్పాటు చేసుకున్నారు.

గుంటూరుజిల్లా నూతక్కి గ్రామం నుండి 90 మంది వాలంటీర్లు రెండు బస్సులలో వెళ్ళడం ప్రత్యేక విశేషం.

వీరిలో 40 మంది యువకులు, 20 మంది రైతులు, 20 మంది వ్యవసాయ కార్మికులు 10 మంది 60, 70 సంవత్సరాల మధ్యనున్న వృద్ధులు వున్నారు.

మిగతా 4 బస్సులలో ఒంగోలు, కావలి, బందరు, పెడన, సూర్యాపేట, చిత్తూరు, నెల్లూరు, గుంటూరు మొదలైన ప్రాంతాల నుండి వచ్చిన వాలంటీర్లు వెళ్ళారు.

వీరిలో 100 మంది రైతులు, 55 మంది యువకులు, 35 మంది వ్యవసాయ కార్మికులు, 15 మంది మహిళలు వున్నారు.

వీడ్కోలు సభ

400 మంది వాలంటీరు పయనమై వెళ్ళబోయేముందుగా విజయవాడ పార్టీ కార్యాలయంవద్ద పట్టణ కమ్యూనిస్టు సమితి, కృష్ణాజిల్లా కమ్యూనిస్టు సమితుల ఆధ్వర్యాన వీడ్కోలు సభ జరిగింది.

ఈ సభలో పేలాటి ప్రకాశీకం పాల్గొన్నారు.

సభకు కృష్ణాజిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ తంగిరాల రామలింగయ్య అధ్యక్షత వహించారు.

ఈ సభలో కృష్ణాజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ దాసరి నాగిశెట్టి రావు ప్రసంగిస్తూ, అమెరికా సామ్రాజ్యవాదులకు లొంగుబాటు వైఖరిని ప్రదర్శించి రూపాయి విలువను తగ్గించిన శ్రీమతి ఇందిరాగాంధీ ప్రభుత్వం రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సాగుతున్న మహత్తర ఉద్యమం యిది అన్నారు.

ఈదూర ప్రయాణంలో అనేక వ్యయ ప్రయాసలకు ఓర్చి ఢిల్లీలో సెప్టెంబరు 1 న జరుగనున్న మహా ప్రదర్శనను జయప్రదంచేసి, ఆ సందేశాన్ని ఆంధ్ర ప్రజానీకానికి అందింద పలసిందిగా విజ్ఞప్తి చేస్తూ కృష్ణాజిల్లా పార్టీ తరపున అభినందనలు తెలిపారు.

తరువాత రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు కాట్రగడ్డ రాజగోపాలరావు ప్రసంగిస్తూ నల్లేరు మీద బండితోలే పద్ధతిలో ప్రజానీకంపై భారాలు మోపుతున్న ప్రభుత్వం యిక పరిపాలించడానికి హక్కు కోల్పోయిందని డిమాండ్ చేయడానికి లక్షలాది ప్రజానీకం ఢిల్లీ ప్రదర్శనలో పాల్గొనబోతున్నారని అన్నారు. దేశాన్ని పరాయి దేశానికి తాకట్టు పెడుతున్న ప్రభుత్వం యిక పనడానికి వీలులేదని నినదింప దోరుతున్నారన్నారు.

దేశం ప్రజల మనోభావాలను ఢిల్లీ ప్రదర్శనలో ప్రతిధ్వనింప జేయడానికి పెడుతున్న మోపుడు మీదు. ఆంధ్ర దేశంతరపున పెడుతున్న మీదుఆగ్రస్థానంలో నిలబడి ధైర్యాన్ని దీక్షనూ ప్రదర్శించి, ఈ ప్రదర్శనను జయప్రదంచేయండిఅనిఆయనవిజ్ఞప్తిచేశారు.

ఆప్రదర్శన సందేశాన్ని ఆంధ్ర దేశంలో ఇంటింటా ప్రచారం చేయాల్సిన దాధ్యతతమపై వున్నదని తెలుపుతూ, వాలంటీర్లకు తన అభినందనలు తెలిపారు.

పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ టి. వెంకటేశ్వరరావు పట్టణ కమ్యూనిస్టుపార్టీ తరపున అభినందనలు తెలిపారు.

శాసనసభ్యులు శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు ప్రసంగిస్తూ, సమస్యలను సృష్టించిన

(మిగతా 5 వ పేజీలో)

బెంగాల్ టీ తోటల సమ్మె

డార్జిలింగ్ వద్ద పోలీసు కాల్పులు

ఒకవ్యక్తి మరణం; మరో ముగ్గురికి గాయాలు

కలకత్తా, ఆగస్టు 25

డార్జిలింగుకు 20 మైళ్ళ దూరంలోవున్న పుమారియా అనే ప్రదేశంలో ఈ రోజు మధ్యాహ్నం పోలీసులు జరిపిన కాల్పుల్లో ఒక వ్యక్తి మరణించాడు. మరో ముగ్గురికి తీవ్రంగా గాయాలు తగిలాయి.

కనీస వేతనాల సంఘం సిఫారసులను వెంటనే అమలు జరపాలని కోరుతూ నేటికి 4 రోజులుగా బెంగాల్ రాష్ట్ర సంతటా తేయాకుతోటల కార్మికులు నిరవధిక సమ్మె చేస్తున్న విషయం పాఠకు లెరిగినదే.

పూమారియాలోని ఒక తేయాకు ఫ్యాక్టరీ వద్ద 4 వందల మంది సమ్మెదారులు గుమిగూడిన సందర్భంలో పైఅధికారం జరిగి

విశాలాంధ్ర

రూపాయి విలువ తగ్గింపు; అధు పరిశ్రమలకు ముప్పు

రూపాయి విలువ తగ్గింపు దేశానికి ఎంత హానికరంగా పరిణమింపతున్నదో రోజులు గడచిన కొద్దీ మరింత స్పష్టంగా బయటపడుతూంది.

ఈ చర్యవల్ల ఎగుమతులు గ్రుహ్యోండంగా పెరిగి పోతాయని ఇందిరాగాంధీ ప్రభుత్వం ఎంత ధైర్యంతుకు చించుకు చెప్పినా వాస్తవంతో అది బూటకంగా తయారైంది. తిరిగి ఎగుమతుల ప్రోత్సాహక పథకాలను పునరుద్ధరిస్తే తప్ప మన ఎగుమతులు అభివృద్ధి కాదని తేలిపోయింది. కాని రూపాయి విలువ తగ్గింపువల్ల మనం దిగుమతి చేసుకొనే యంత్ర పరికరాలు, పారిశ్రామిక ముడి సరకులు, నాన్ ఫెర్రస్ లోహాల ధరలు పెరిగి ముఖ్యంగా మధ్య రకం, లఘు పరిశ్రమలకు తీరని హానికలిగింది.

అందుకు ఆంధ్రప్రదేశ్ లఘు పరిశ్రమల నేటి దుస్థితే ప్రబల తార్కాణం. ఆంధ్రప్రదేశ్‌లో అసలు ఉన్న పరిశ్రమలే అంతంత మాత్రం. కేంద్రప్రభుత్వ సవతితల్లి వైఖరి ఫలితంగా నాన్ ఫెర్రస్ లోహాలుపారిశ్రామికముడిసరకులు కోటా తగినంత లేక ఆంధ్రలోని లఘు పరిశ్రమలు కునారిల్లిపోతున్నాయి. యంత్ర పరికరాల దిగుమతికి విదేశ మారకం కేటాయించడంలో ఆంధ్రప్రదేశ్‌ను ఫిక్కుతూ కడ పంక్తిలోనే కూచోబెట్టడం జరుగుతూంది. ప్రభుత్వ పారిశ్రామిక ఎన్టేట్ల పథకం కూడా ఏడుగూబొదుగూ లేక చివరకు ఒక పెద్దగుదిబండగా తయారైంది.

ఇతర రాష్ట్రాల కంటే విద్యుచ్ఛక్తి రేట్లు ఎక్కువగా ఉండటం కూడా రాష్ట్రంలోనిలఘుపరిశ్రమల అభివృద్ధికి తీరని ఆటంకంగా వుంది.

ఇటువంటి నిరుత్సాహకార వాతావరణంలో ఉన్న రాష్ట్ర పరిశ్రమలకు రూపాయి విలువ తగ్గింపుతో తీవ్ర దుస్థితి ఏర్పడింది.

హైదరాబాద్‌లో సనత్‌నగర్‌లోని పరిశ్రమలలో నూటికి 60 నుండి 65 లఘు పరిశ్రమలకు రూపాయి విలువ తగ్గింపువల్ల తీరని విఘాతం సంభవించింది. ఈ పరిశ్రమలకు విదేశాలనుండి కావలసిన యంత్ర పరికరాల, ముడి సరకుల ధరలన్నీ విపరీతంగా పెరిగి పోయాయి. ఉదాహరణకు ఒక పరిశ్రమ దారుడు వాయిదా పద్ధతిపై దిగుమతి చేసుకుంటున్న యంత్ర పరికరాలకు 262 లక్షలు అదనంగా చెల్లించుకోవలసి వచ్చిందట.

ఇదే విధంగా రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలో ఉన్న లఘు పరిశ్రమలకు కావలసిన నాన్ ఫెర్రస్ లోహాల ధరలు, యంత్ర పరికరాల ధరలు పెరిగిపోయాయి. అందుచేత ఈ పరిశ్రమలద్వారా తయారయ్యే సరకుల ధరలన్నీ పెంచవలసిన పరిస్థితి ఏర్పడింది.

ఈ హెచ్చుధరలతో మార్కెట్లో పోటీ చేయలేక, ఉత్పత్తి గిట్టుబాటు కాక ఉన్న కొద్ది పరిశ్రమలు దెబ్బతినే పరిస్థితి ఏర్పడింది. ఆంధ్ర నుండి విదేశాలకు ఎగుమతి చేయగల లఘు పరిశ్రమల సరకులు అసలు లేనేలేవు కదా?

ఇటీవల హైద్రాబాద్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూటు ఆఫ్ ఎకనామిక్స్‌లో ప్రసంగించిన రాష్ట్ర లఘు పరిశ్రమల సేవా సంస్థ డైరెక్టరు కూడా రూపాయి విలువ తగ్గింపువల్ల రాష్ట్రంలోని లఘు పరిశ్రమలకు తీవ్ర దుస్థితి ఏర్పడిందని అంగీకరించారు.

దేశాన్ని ఉద్ధరించడానికే రూపాయి విలువ తగ్గించామని కాంగ్రెస్ పాలకులు చెప్పేమాటలు ఎంత బూటకమో తెలుపడానికి ఇంతకంటే వేరే ఉదాహరణ ఏమి కావాలి?

ఇంజనీరింగ్ కళాశాల మూసివేత

వరంగల్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల సమ్మెకు దారితీసిన పరిస్థితులను, తత్కారణంగా, కళాశాలను నిరవధికంగా మూసివేస్తూ ప్రిన్సిపాల్ చేసిన ప్రకటనను జాగ్రత్తగా పరిశీలించితే అధికారుల బాధ్యతారహిత ప్రవర్తన గోచరిస్తుంది.

ఆర్థిక శాస్త్ర అధ్యాపకునిపై విద్యార్థులు కొంతకాలంగా ఎన్నో ఆరోపణలు చేస్తూవచ్చారు. ఆయన విద్యాబోధన లోప భూయిష్ఠంగా వుందనీ నేషనల్ పరీక్ష పత్రాలను దిద్దడంలో తక్కువ మార్కులు వేసి తమ భవిష్యత్తును నాశనం చేస్తున్నాడనీ విద్యార్థులు ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదుచేశారు. కళాశాల పాలక మండలిని సమావేశపరచి తమకు జరుగుతున్న అన్యాయాన్ని తొలగించవలసిందిగా అభ్యర్థించారు.

ప్రిన్సిపాల్ సరాలంలో ఎలాంటి చర్యతీసుకోలేదు. పాలక మండలిని సమావేశ పరచడానికి ప్రయత్నించలేదు. ఆర్థిక శాస్త్ర అధ్యాపకునిపై ఆరోపణలను పరిశీలించనూలేదు. ఇంజనీరింగ్ కళాశాలవంటి ఉన్నత విద్యాసంస్థను నిర్వహించుతున్న బాధ్యుడుగా ప్రిన్సిపాల్ తన ధర్మాన్ని నెరవేర్చలేదు.

తమ మొరలకించేవారు లేరనే దృష్టిలో గట్టిచర్యం లేక విద్యార్థులు సమ్మె చేశారు. తదనంతరం కళాశాల ఆవరణలోకి పోలీసులను రప్పించడంకోసమూ, నిరవధికంగా కళాశాలను మూసివేయడంలోనూ జాగ్రత్తగా పరిశీలించితే అధికారుల బాధ్యతారహిత ప్రవర్తన గోచరిస్తుంది.

ఇంజనీరింగ్ కళాశాల వంటి ఉన్నత సాంకేతిక విద్యా సంస్థను నిరవధికంగా మూయడం స్వల్ప విషయం కాదు. విద్యార్థులకు గతమైనవీ, రహస్యం తెలుసుకోవాలనుకొని అడిగిన ప్రశ్నలైనా పెద్ద దాపరికం లేకుండా సమాధానాలిస్తారు. మాకు అనేకమార్లు అటువంటి అనుభవం కలిగింది. భయమూ బెదురూ లేకుండా వాళ్ళు సమాధానమిచ్చిన తీరు చూస్తే మాకు ఆశ్చర్యం వేసింది.

సోషలిస్టు దేశాలతో పోల్చిచూస్తే అక్కడి ప్రజల జీవనస్థాయి హెచ్చు. దుకాణాల్నిండా వాడకం వస్తువులు దండిగా వున్నాయి. యువతీయువకులు అందంగా దుస్తులు ధరిస్తున్నారు. అదునాతనమయిన పాశ్చాత్య అలంకరణలు చేసుకొంటున్నారు. ఇళ్ళలో రిఫ్రిజిరేటర్లు, టెలివిజన్, రేడియో సెట్లూ వున్నాయి.

అమెరికాకు వలసవాగేవున్న బడుగు దేశంలో విప్లవం జరిగిన వెంటనే ఈ స్థితి ఏలా సాధ్యమయింది?

క్యూబన్ సోషలిస్టు పంథాలోవుంది ఆ రహస్యం. ఆ పంథాను గురించి తదుపరి వ్రాస్తా. దీనిలో అమెరికా ప్రభావం కూడా వుంటమనంలో సందేహం లేదు.

అమెరికాకు దగ్గరలో వుండడంచేత క్యూబాలో ఈ హెచ్చుస్థాయి జీవన ప్రమాణాన్ని నిలపడంలో రాజకీయ ప్రాముఖ్యం కూడా వుంది. కొద్దికాలం క్రితం తూర్పు-పశ్చిమ బెర్లిన్ల జీవనస్థాయిలలో వుండిన తేడా వలన కలిగినప్పటి ఈ రెండింటి మధ్యా విశేషమయిన తేడాగనుక వుంటే అనంతమయిన సామాజిక, మానవనమస్యలు ఉత్పత్తిల్లే స్థితివుంది.

సాంస్కృతిక ప్రదర్శనలు అనేకం జరిగాయి. బహుళ జాతులకు చెందినవారు వాటిలో పాల్గొన్నారు. బాలే, శాస్త్రీయ సంగీతం, సినిమా రంగాల్లో క్యూబా ప్రవేశించడం కొత్త సన్నివేశాలు, సంగీత

శ్రీ ఇంద్రజిత్ గుప్త

విద్వాంసులు, సినిమా కళాకారులు, ప్రొడ్యూసర్లు యిప్పుడిప్పుడే పైకి వస్తున్నారు.

ఆ సంధ్యారంగాన్ని నైట్ క్లబ్బులు పాశ్చాత్య పద్ధతుల్లో, నృత్యాలను నాటకప్రదర్శనలను పెంపొందిస్తున్నాయి.

పూర్తి మడికట్టుకొనేపద్ధతుల్ని ప్రవేశపెట్టడంగాని, అసభ్యపద్ధతుల్ని పూర్తిగా అనుసరించడంగానిలేదు. "మా దేశంలో సంగీత ప్రియులు ఉన్నారు" ఒక క్యూబా నాయకుడు చెప్పారు. "సంగీతంలోని ఆనందాన్ని వారిని అనుభవించనివ్వాలి, అది వారి స్వాభావిక లక్షణం."

రంగస్థల ప్రదర్శనకు అనుగుణంగా సాంఘిక జానపదసంగీతం, నృత్యం పునరుద్ధరించబడుతోంది. క్యూబా పూర్తి నిరీశ్వరవాద చిహ్నాలు ప్రాథమిక దశలోనే యింకా వుండటంవల్ల, క్యూబా సినిమా థియేటర్లు ఫ్రాన్స్, ఇటలీ, బ్రిటన్, సోవియట్ రష్యా, పోలెండు, జపాన్ దేశాల చిత్రాలను ప్రదర్శిస్తున్నాయి. అటువంటప్పుడు సత్యజిత్‌రాయ్ సినిమాలను ఎందుకు ప్రదర్శించకూడదు? 16000 మంది ప్రదర్శించిన బ్రహ్మాండమైన జుమ్మానిక్ ప్రదర్శనను జూలై 26 న చూసినప్పుడు, జకార్తా వేకియానుండి అనేక సాంకేతిక వివరాల్ని ఎరువు తెచ్చుకున్నాం.

ఆర్నెస్టు హెమింగ్‌వే థియేటరును ఆయన కృషికి క్యూబావల్ల ఆయనకు గల ప్రేమకు చిహ్నంగా దాన్ని ఒక వస్త్రప్రదర్శనశాలగా తీర్చవచ్చాం. యువచిత్ర కళాకారులు మహత్వాకాంక్షలు, లెక్కచెయ్యకుండా జూలై 26 వ తేదీనల్ల తమ గౌరవాన్ని పుస్తకరించుకుని వివిధషాపుల గ్లాసు తలుపులైన ఫైబర్ కాస్ట్రో రంగుల చిత్రాల్ని వేశారు.

క్యూబాలో శ్వేతజాతి, రంగుజాతి ప్రజలను సమైక్యపరచడం అత్యంత సంతోషకరమైనవిషయం. నీగ్రోలు, ముల్లాటోలు, మెస్టిజోలు, ఇండియన్లు, శ్వేతజాతీయులు, నిఖార్సైన స్పెయిన్ జాతీయులు నివసించే మొట్టమొదటి సోషలిస్టుదేశం క్యూబా.

అక్కడ సాంఘిక సమానత్వం, ఆర్థిక, సాంఘిక రాజకీయ సమానత్వం వర్ధిల్లుతోంది. రంగుల ప్రాతిపదికన్నైన అక్కడ ఏ విధమైన వివక్ష ఉన్నట్లు వినిపించదు.

విప్లవానికి పూర్వస్థితి క్యూబా ఆర్థిక వ్యవస్థ పెద్ద ఫ్యూడల్ మూ వ్యవస్థపైన, చక్కెర తోటలపైఆధారపడవుండేది. పందవారభద్రతపరిశ్రమ ఇనుపపరిశ్రమలు ఉత్తర అమెరికాగుత్తపెట్టుబడిదారీసంస్థల పెత్తనంక్రింద వుండేవి. స్థానికపెట్టుబడులుబొగ్గుకు, చాళ, రోహ పరిశ్రమ వగైరాలపై వినియోగింపబడేవి.

విదేశీ సామ్రాజ్యవాద గుత్త పెట్టుబడులతో మిలాఖతై అమెరికా హస్తంతో సంబంధాలు కలిగి, క్యూబా బానిస్వభావంలో పెత్తనం చెలాయించే అభివృద్ధి నిరోధక పెట్టుబడి దారులకు క్యూబా పారిశ్రామికాభివృద్ధి పట్ల ఎన్నడీ శ్రద్ధలేదు.

క్యూబా విప్లవ ప్రభుత్వం మొట్టమొదటి చర్యగా పెద్ద పెద్ద ఫ్యూడల్ ఎస్టేటులు రద్దుపరచి, విదేశీపెట్టుబడులను జాతీయంచేసింది. జాతీయం చెయ్యడంలో కూలంకషమైన కార్యక్రమం అమలు జరపబడింది.

చేయి గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ క్షేత్రాలు, సహకార క్షేత్రాలు, ప్రయివేటు వ్యక్తుల చిన్న చిన్న క్షేత్రాలు కనిపిస్తాయి. వ్యక్తిగత రైతులు బతుకు కేవలమ్యార్థం భూమి కుటుంబ అవసరాలకు ఉంచుకోడానికి అనుమతింప బడింది. కొద్ది షాపులు మినహా అన్ని పరిశ్రమలు వాణిజ్యం ప్రభుత్వమే నిర్వహిస్తోంది.

క్యూబాకు గల పరిమిత వనరులు, జనాభా దృష్ట్యానూ, అమెరికా కుగల శాశ్వత సామ్రాజ్య దృష్ట్యానూ, ఒక ఉత్తేజకరమైన మార్గాన్ని క్యూబా అనుసరించవలసివుంది. దక్షిణ అమెరికా దేశాల ప్రజలకు నూతన మార్గాన్ని చూపవలసి ఉంది. ఆ దృష్ట్యా క్యూబా వ్యవసాయోత్పత్తులను పెంచేందుకు ఒక పథకాన్ని చేపట్టింది.

పారిశ్రామిక కీకరణకు వ్యవసాయ మార్గమువలె ఈపద్ధతిని ప్రొఫెసర్ కుబిస్కీ నామకరణం చేశారు. అదనిక పారిశ్రామిక పద్ధతుల ద్వారా వ్యవసాయాన్ని పెంచడం ఈ పద్ధతులు ముఖ్య లక్షణం. వ్యవసాయోత్పత్తికి ఇతోధికంగా తోడ్పడగల పరిశ్రమలపైననే క్యూబా ప్రభుత్వం ప్రస్తుతం శ్రద్ధ వహిస్తున్నది.

పక్కెర, పొగాకు, ఉష్ణదేశాలలో ఉత్పత్తి అయే పండ్లు, పాలు, పెరుగు, మత్స్య పరిశ్రమలపై క్యూబా ప్రత్యేకించి శ్రద్ధ వహిస్తు

(మిగతా 8వ కాలంలో)

అమెరికా ఖండంలో మొదటి సోషలిస్టు జ్యోతి - క్యూబా

హవానా వెళ్ళండి. మరెక్కడికి వెళ్ళండి అమెరికన్ సామ్రాజ్యవాదం అంటే జనానికి ఎంత అసహ్యం, కోపం వుందో స్పష్టంగా కనిపిస్తుంది. గొంటనామోలో అమెరికా స్కంధావారం ఇంకా సాగుతూనే వున్నా వారికి భయంలేదు, అసహ్యం తప్ప. ప్లాయాగిరాన్ విజయం వలన ఆత్మసంతృప్తితో స్థబ్దవరకు బదులు విప్లవాత్మకమైన హెచ్చరికే కలిగింది. ప్రజాదళాలలో (తిరిక సమయాలలో జీతం తీసుకోకుండా పనిచేసే వలంటీర్లు) పనిచేస్తున్న స్త్రీ పురుషులు ప్రభుత్వ భవనాలను, కార్యాలయాలను, వంతెనలను, విధ్వంసకారుల బారినుండి కాపాడుతున్నారు. ఇది నిజానికి. సాయుధులయిన ప్రజలచేత నిర్వహించబడుతున్న ప్రజాతంత్రం.

సోషలిస్టు ప్రభుత్వం, గ్రామీణవర్గ నియంతృత్వం ఏర్పడిన కొత్తలో సాధారణంగా కనిపించే దిగుబులు, బెదురులు క్యూబాలో కనిపించవు. మే మున్నది కొద్ది రోజులే అయినా వ్యత్యాస్ని మేము స్పష్టంగా చూశాము.

దేశాన్ని వదలివెళ్ళిపోవాలనుకొన్న వారిని యెవ్వరూ అటంకపరచడంలేదు. పైగా ప్రోత్సాహంకూడా ఇస్తున్నారు. అమెరికాలో బంధువులున్నవారు అక్కడి 'జీవిత సౌభాగ్యాల్ని' గురించి వ్రాస్తూంటే ఆశపడిన వాళ్లు, ఇక్కడి నూతన ఆర్థిక, సామాజిక వ్యవస్థతో మానసికంగా సర్దుకోలేని వాళ్ళు దేశం వదలి పోవాలను కొంటారు.

అల్లాంటి వారికి క్యూబా ప్రభుత్వం ఒక క్యాంపును నడుపుతూంది. బస ఇచ్చి, భోజనం ఏర్పాటు చేస్తూంది. వారిని ఓడ ఎక్కించి ఫ్లోరిడా పంపేస్తూంది.

"క్యూబాలో అసంతృప్తులుండ నక్కర్లేదు. వాళ్ళువెళ్లడమేమంచిది. వాళ్ళు వెళ్ళిపోతే మనదేశం ఏకాభిప్రాయం కలిగి వుంటుంది."- అని చెప్తున్నారు.

కాస్త్రో నిర్బంధ చర్యలకు భయపడి ఎంతో పారిపోతున్నారనే అమెరికను సామ్రాజ్య వాదుల అనుమానం బండారం ఇది. నిజానికి ఈపద్ధతి నుంచి క్యూబా తిరిగి వెనాలనుకునే వారిని నిర్బంధిస్తున్నారు.

యాదృచ్ఛికంగానే ఓరోజున హెమింగ్‌వే మాడి పట్టబడినదాను, ఆయన తడ్డేము, వాళ్ళు ముగ్గురు అన్నదమ్ములు. వాళ్ళకో డిస్టిల్లరీ వుండేది. వాళ్ళకి 3 లక్షల పెసోలు (పెసోడాలరుతో సమం) వసూలు చుట్టి ప్రభుత్వం దానిని స్వాధీనపరచుకొంది. ఆ కర్మాగారపు అ ముగ్గురికి ఒక్కొక్కరికి నెలకు 500 పెసోలు యిస్తున్నారు.

పెట్టుబడిదారుల ఆస్తుల్ని లెక్కన ఇవి పెద్ద మొత్తం కాకపోవచ్చు. అయితే ఆ మొత్తంలో వారు సుఖంగా జీవించగలుగుతున్నారు. మంచి యిల్లు కట్టించుకున్నారు. చిన్నసెట్టు పనిచేయనక్కరలేదు.

అయినను ఓ పుస్తకాగారం చూసి నెలకు 90 డాలర్లు యిస్తామన్నారు. కాని అది నాకోసి అనిపించి అయన నిరాకరించేడు. 'క్యూబా నుంచి వెళ్ళిపోలేదేం' అని ప్రశ్నించేడు— "ఏం ఎందుకు పోవాలి? ఏది ఏం జరిగినా నేనూ క్యూబావాడినే" అన్నారు.

అయనకున్న విచారమల్లా ఒక్కటే. విప్లవానికి రెండేళ్ళు ముందు ఒక అమెరికా కంపెనీ డిస్టిల్లరీని 20 లక్షల డాలర్లకు అమ్మమంటే అమ్మకపోతిమే అని.

క్యూబాలో మొగమెరికలేని వారింటికి వెళ్ళినా ఆహ్వానిస్తారు, కబుర్లు చెబుతారు. ఎంతో వ్యక్తిగతమైనవీ, రహస్యం తెలుసుకోవాలనుకొని అడిగిన వీప్రశ్నలైనా పెద్ద దాపరికం లేకుండా సమాధానాలిస్తారు. మాకు అనేకమార్లు అటువంటి అనుభవం కలిగింది. భయమూ బెదురూ లేకుండా వాళ్ళు సమాధానమిచ్చిన తీరు చూస్తే మాకు ఆశ్చర్యం వేసింది.

సోషలిస్టు దేశాలతో పోల్చిచూస్తే అక్కడి ప్రజల జీవనస్థాయి హెచ్చు. దుకాణాల్నిండా వాడకం వస్తువులు దండిగా వున్నాయి. యువతీయువకులు అందంగా దుస్తులు ధరిస్తున్నారు. అదునాతనమయిన పాశ్చాత్య అలంకరణలు చేసుకొంటున్నారు. ఇళ్ళలో రిఫ్రిజిరేటర్లు, టెలివిజన్, రేడియో సెట్లూ వున్నాయి.

అమెరికాకు వలసవాగేవున్న బడుగు దేశంలో విప్లవం జరిగిన వెంటనే ఈ స్థితి ఏలా సాధ్యమయింది?

క్యూబన్ సోషలిస్టు పంథాలోవుంది ఆ రహస్యం. ఆ పంథాను గురించి తదుపరి వ్రాస్తా. దీనిలో అమెరికా ప్రభావం కూడా వుంటమనంలో సందేహం లేదు.

అమెరికాకు దగ్గరలో వుండడంచేత క్యూబాలో ఈ హెచ్చుస్థాయి జీవన ప్రమాణాన్ని నిలపడంలో రాజకీయ ప్రాముఖ్యం కూడా వుంది. కొద్దికాలం క్రితం తూర్పు-పశ్చిమ బెర్లిన్ల జీవనస్థాయిలలో వుండిన తేడా వలన కలిగినప్పటి ఈ రెండింటి మధ్యా విశేషమయిన తేడాగనుక వుంటే అనంతమయిన సామాజిక, మానవనమస్యలు ఉత్పత్తిల్లే స్థితివుంది.

సాంస్కృతిక ప్రదర్శనలు అనేకం జరిగాయి. బహుళ జాతులకు చెందినవారు వాటిలో పాల్గొన్నారు. బాలే, శాస్త్రీయ సంగీతం, సినిమా రంగాల్లో క్యూబా ప్రవేశించడం కొత్త సన్నివేశాలు, సంగీత విద్వాంసులు, సినిమా కళాకారులు, ప్రొడ్యూసర్లు యిప్పుడిప్పుడే పైకి వస్తున్నారు.

ఆ సంధ్యారంగాన్ని నైట్ క్లబ్బులు పాశ్చాత్య పద్ధతుల్లో, నృత్యాలను నాటకప్రదర్శనలను పెంపొందిస్తున్నాయి.

పూర్తి మడికట్టుకొనేపద్ధతుల్ని ప్రవేశపెట్టడంగాని, అసభ్యపద్ధతుల్ని పూర్తిగా అనుసరించడంగానిలేదు. "మా దేశంలో సంగీత ప్రియులు ఉన్నారు" ఒక క్యూబా నాయకుడు చెప్పారు. "సంగీతంలోని ఆనందాన్ని వారిని అనుభవించనివ్వాలి, అది వారి స్వాభావిక లక్షణం."

రంగస్థల ప్రదర్శనకు అనుగుణంగా సాంఘిక జానపదసంగీతం, నృత్యం పునరుద్ధరించబడుతోంది. క్యూబా పూర్తి నిరీశ్వరవాద చిహ్నాలు ప్రాథమిక దశలోనే యింకా వుండటంవల్ల, క్యూబా సినిమా థియేటర్లు ఫ్రాన్స్, ఇటలీ, బ్రిటన్, సోవియట్ రష్యా, పోలెండు, జపాన్ దేశాల చిత్రాలను ప్రదర్శిస్తున్నాయి. అటువంటప్పుడు సత్యజిత్‌రాయ్ సినిమాలను ఎందుకు ప్రదర్శించకూడదు? 16000 మంది ప్రదర్శించిన బ్రహ్మాండమైన జుమ్మానిక్ ప్రదర్శనను జూలై 26 న చూసినప్పుడు, జకార్తా వేకియానుండి అనేక సాంకేతిక వివరాల్ని ఎరువు తెచ్చుకున్నాం.

ఆర్నెస్టు హెమింగ్‌వే థియేటరును ఆయన కృషికి క్యూబావల్ల ఆయనకు గల ప్రేమకు చిహ్నంగా దాన్ని ఒక వస్త్రప్రదర్శనశాలగా తీర్చవచ్చాం. యువచిత్ర కళాకారులు మహత్వాకాంక్షలు, లెక్కచెయ్యకుండా జూలై 26 వ తేదీనల్ల తమ గౌరవాన్ని పుస్తకరించుకుని వివిధషాపుల గ్లాసు తలుపులైన ఫైబర్ కాస్ట్రో రంగుల చిత్రాల్ని వేశారు.

క్యూబాలో శ్వేతజాతి, రంగుజాతి ప్రజలను సమైక్యపరచడం అత్యంత సంతోషకరమైనవిషయం. నీగ్రోలు, ముల్లాటోలు, మెస్టిజోలు, ఇండియన్లు, శ్వేతజాతీయులు, నిఖార్సైన స్పెయిన్ జాతీయులు నివసించే మొట్టమొదటి సోషలిస్టుదేశం క్యూబా.

అక్కడ సాంఘిక సమానత్వం, ఆర్థిక, సాంఘిక రాజకీయ సమానత్వం వర్ధిల్లుతోంది. రంగుల ప్రాతిపదికన్నైన అక్కడ ఏ విధమైన వివక్ష ఉన్నట్లు వినిపించదు.

విప్లవానికి పూర్వస్థితి క్యూబా ఆర్థిక వ్యవస్థ పెద్ద ఫ్యూడల్ మూ వ్యవస్థపైన, చక్కెర తోటలపైఆధారపడవుండేది. పందవారభద్రతపరిశ్రమ ఇనుపపరిశ్రమలు ఉత్తర అమెరికాగుత్తపెట్టుబడిదారీసంస్థల పెత్తనంక్రింద వుండేవి. స్థానికపెట్టుబడులుబొగ్గుకు, చాళ, రోహ పరిశ్రమ వగైరాలపై వినియోగింపబడేవి.

విదేశీ సామ్రాజ్యవాద గుత్త పెట్టుబడులతో మిలాఖతై అమెరికా హస్తంతో సంబంధాలు కలిగి, క్యూబా బానిస్వభావంలో పెత్తనం చెలాయించే అభివృద్ధి నిరోధక పెట్టుబడి దారులకు క్యూబా పారిశ్రామికాభివృద్ధి పట్ల ఎన్నడీ శ్రద్ధలేదు.

క్యూబా విప్లవ ప్రభుత్వం మొట్టమొదటి చర్యగా పెద్ద పెద్ద ఫ్యూడల్ ఎస్టేటులు రద్దుపరచి, విదేశీపెట్టుబడులను జాతీయంచేసింది. జాతీయం చెయ్యడంలో కూలంకషమైన కార్యక్రమం అమలు జరపబడింది.

చేయి గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ క్షేత్రాలు, సహకార క్షేత్రాలు, ప్రయివేటు వ్యక్తుల చిన్న చిన్న క్షేత్రాలు కనిపిస్తాయి. వ్యక్తిగత రైతులు బతుకు కేవలమ్యార్థం భూమి కుటుంబ అవసరాలకు ఉంచుకోడానికి అనుమతింప బడింది. కొద్ది షాపులు మినహా అన్ని పరిశ్రమలు వాణిజ్యం ప్రభుత్వమే నిర్వహిస్తోంది.

క్యూబాకు గల పరిమిత వనరులు, జనాభా దృష్ట్యానూ, అమెరికాకుగల శాశ్వత సామ్రాజ్య దృష్ట్యానూ, ఒక ఉత్తేజకరమైన మార్గాన్ని క్యూబా అనుసరించవలసివుంది. దక్షిణ అమెరికా దేశాల ప్రజలకు నూతన మార్గాన్ని చూపవలసి ఉంది. ఆ దృష్ట్యా క్యూబా వ్యవసాయోత్పత్తులను పెంచేందుకు ఒక పథకాన్ని చేపట్టింది.

పారిశ్రామిక కీకరణకు వ్యవసాయ మార్గమువలె ఈపద్ధతిని ప్రొఫెసర్ కుబిస్కీ నామకరణం చేశారు. అదనిక పారిశ్రామిక పద్ధతుల ద్వారా వ్యవసాయాన్ని పెంచడం ఈ పద్ధతులు ముఖ్య లక్షణం. వ్యవసాయోత్పత్తికి ఇతోధికంగా తోడ్పడగల పరిశ్రమలపైననే క్యూబా ప్రభుత్వం ప్రస్తుతం శ్రద్ధ వహిస్తున్నది.

పక్కెర, పొగాకు, ఉష్ణదేశాలలో ఉత్పత్తి అయే పండ్లు, పాలు, పెరుగు, మత్స్య పరిశ్రమలపై క్యూబా ప్రత్యేకించి శ్రద్ధ వహిస్తు

(మిగతా 8వ కాలంలో)

దుర్గాపూర్ లో పోలీసు కాల్పులకు తీవ్ర నిరసన

పశ్చిమ బెంగాల్ శాసనసభలో ప్రతిపక్షాలచే సంయుక్తంగా వాయిదా తీర్మానం

కలకత్తా, ఆగస్టు 24

ఇటీవల దుర్గాపూరు ఉక్కుకర్మాగారం వద్ద జరిగిన పోలీసు కాల్పులు, మిడ్నాపూర్‌లో పోలీసుల హింసాకాండలను చర్చించడానికి నేడు ప్రభుత్వ బెంగాలు శాసన సభలో సమీప ప్రతిపక్షాలతరఫునసంయుక్తంగా వాయిదా తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.

పోలీసుల హింసాకాండ పరిణామంగా అనేకమంది గాయపడ్డారని, కొంతమంది పోలీసు గుండ్లపు బలిఅయ్యారని ఆ తీర్మానంలో తెలిపారు.

ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టిన ప్రతిపక్ష పార్టీలలో నూతనంగా యేర్పడిన బంగ్లా కాంగ్రెసు కూడా వున్నది.

ఆ తీర్మాన ప్రతిపాదకులు ప్రతిపక్ష నాయకులు శ్రీ జ్యోతిబసు ప్రసంగిస్తూ. 90 శాతం కార్మికులు ప్రాతినిధ్యం వహిస్తున్న కార్మిక సంఘాన్ని గుర్తించని దుర్గాపూరు ఉక్కుకర్మాగార యాజమాన్యం చర్యను విమర్శించారు. దుర్గాపూర్‌లో పోలీసుల లాఠీచార్జిని, కాల్పులను ఖండించారు.

ఈ కాల్పులలో ఇద్దరు కార్మికులు మృతి చెందిన విషయం పాఠకులకు విదితమే.

ఫార్వర్డ్ బ్లాకు నాయకులు శ్రీ సేనమంత పనర్జీ మాట్లాడుతూ, కార్మికుల న్యాయమైన కోర్కెలను పోలీసుగుండ్లద్వారా యే ప్రభుత్వమైన అణచలేదని తెలిపారు.

ఆగస్టు 15 న మిడ్నాపూర్‌లో ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను తగులబెట్టిన సందర్భంగా ప్రజలపై బాష్పవాయువును ప్రయోగించారని, కాల్పులు జరపారని కమ్యూనిస్టు సభ్యులు శ్రీ సోషనాథ లాహిరి పేర్కొన్నారు.

ఆరోజున మిడ్నాపూర్‌లో జిల్లామెజిస్ట్రేటు కాంగ్రెసు సభను యేర్పాటుచేయాల్సిన దుస్థితి యేర్పడటం అవమానకరమని ఆయన తెలిపారు. మిడ్నాపూర్‌లో కాంగ్రెసు ఎప్పటికీ సభలను ఏర్పాటు చేయలేదని, ముఖ్యమంత్రి పోలీసులకు లొంగిపోవడం కారణంగానే ఆ పరిస్థితి యేర్పడిందని ఆయన అన్నారు.

కాంగ్రెసు పరిపాలనా చరిత్రలో లాఠీల ద్వారా మానవుని ప్రాణాన్ని అరికట్టడానికే గొప్పదనం పశ్చిమ బెంగాలు ప్రభుత్వానికి దక్కిందని బంగ్లా కాంగ్రెసు నాయకులు శ్రీ అజయ ముఖర్జీ మాట్లాడుతూ ప్రభుత్వపై ఖరిని నిరసనగా విమర్శించారు.

ముఖ్యమంత్రి ప్రసంగించిన సభకు 25 వేల మంది ప్రజానీకం హాజరయ్యారనటం శుద్ధ అబద్ధమని, ఆ సభ జరిగిన ప్రదేశంలో 25 వేల ఎలుకలు కూడా పట్టవని ఆయన అన్నారు.

ప్రతిపక్షంవారి ప్రకటనలను కాంగ్రెస్ సభ్యులు శ్రీయుతులు ఆనంద గోపాలముఖర్జీ, గోపికాబాబు మిశ్రాలు ఖండించారు.

రెవిన్యూమంత్రి శ్రీ యస్. భట్టాచార్య దర్యాప్తు సమాధానమిస్తూ, మిడ్నాపూరు ఘటనలను పరిశీలించడానికి తాను స్వయంగా అక్కడకు వెళ్ళానని కాంగ్రెసుపార్టీ పూర్తి గెలుపును ప్రతిపక్షపార్టీలు అడ్డుకున్నాయని జాతీయ పతాకాన్ని తొక్కివేశారని, కాంగ్రెసు కార్యకర్తలను అవమాన పరచారని, ప్రతిపక్షాలపై నిందారోపణలు చేశారు.

అసందర్భంగా పోలీసులు ప్రవర్తించిన వైఖరిని సమర్థిస్తూ పోలీసులను అభినందించారు.

వాయిదా తీర్మానాన్ని 12 - 74 ఓట్లతో శాసనసభ తిరస్కరించింది.

ఉథాంట్ కు విజ్ఞప్తి

ఆల్‌బర్గ్, (డెన్మార్క్) ఆగస్టు 24

నవంబరు 3 న తమ ఉద్యోగపరిమితి ముగినేనాక మరల బరాస కార్యదర్శి పదవి ఎన్నికకు అమోదించవలసిందని ఉథాంట్‌ను కోరుతూ అయిదు నార్డిక్ దేశాలు నేడు విజ్ఞప్తి చేసాయి.

డెన్మార్క్, ఐస్‌లాండ్, ఫిన్లాండ్, నార్వే, స్వీడన్‌లు అయిదూ నార్డిక్ రాజ్యాలు.

ఈ అయిదు రాజ్యాల విదేశాంగమంత్రులు ఇక్కడ రెండు రోజులుగా సమావేశం జరిపి బరాస కార్యదర్శియందు విశ్వాసం ప్రకటించారు. తిరిగి పుర్వోద్యోగంలో నియమింపబడడానికి అంగీకరించగలరనే ఆశాభావం ప్రకటించారు.

బరాస పారిశ్రామిక అభివృద్ధిసంస్థ

ప్రధాన కార్యాలయం ఢిల్లీలో పెట్టాలని భారత ప్రభుత్వం కోరిక

బరాస, ఆగస్టు 24

బరాస పారిశ్రామికాభివృద్ధి సంస్థ ప్రధాన కార్యాలయాన్ని ఢిల్లీలో పెట్టవలసిందిగా భారతదేశం అభ్యర్థనను బరాస కార్యదర్శి జనరల్ అసెంబ్లీ సభ్యులందరకు పంపించారు.

గడచిన రెండు దశాబ్దాలుగా భారతదేశం పారిశ్రామికీకరణ తీవ్రకృషి సాగిస్తూకొంత వరకు విజయం పొందిందనీ, బరాస పారిశ్రామికాభివృద్ధిసంస్థ ప్రధాన కార్యాలయాన్ని ఢిల్లీలో వుంచితే అభివృద్ధి పొందుతున్న దేశాల పారిశ్రామికీకరణంలో వస్తున్న సమస్యలను సన్నిహితంగా పరిశీలించడం సాధ్యమవుతుందనీ, ఇంతవరకూ అంతర్జాతీ

కుందేరు రైతు సంఘ కార్యవర్గం

వెదుళ్ళపల్లి, ఆగస్టు 23

కుందేరు రైతుల సభ మొన్న మధ్యాహ్నం బాపట్లతాలూకా వెదుళ్ళపల్లి గ్రామములో శ్రీ పట్టాలు సాంబయ్య అధ్యక్షతను జరిగింది. సభకు 12 గ్రామాలనుండి ఆరవై మందికిపైగా ప్రతినిధులు హాజరైనారు.

తొలుత శ్రీ బాత్రా సోమయ్య ప్రతినిధులకు స్వాగతం తెలిపి, కుందేరు మూగాజీ చరిత్రను క్లుప్తంగా వివరించారు.

బాపట్ల లగాయతు చినగంగాడు వరకు విస్తరించి 2 వేలకు పైబడిన ఎకరాల విస్తీర్ణము కలదనీ, రొంపేరు తెచ్చి కుందేరులో కలపక పూర్వము కుందేరు మూగాజీ పర్యవసానము పోవటమన్నది లేదనీ వివరించగా బదేళ్ళ వరదలు వచ్చి కుందేరు రైతు మరీ క్రుంగిపోయాడనీ శ్రీ సాంబయ్య వివరించారు. ఇప్పుడు తెచ్చిపెట్టినదే కాకుండా మిగతా మూడవ పేరుతో మరి రెండు కొత్త కాల్వలు త్రవ్వబోతున్నారనీ దాని వలన ప్రమాదము హెచ్చగలదనీ కనుక కుందేరు రైతును దృష్టిలో పెట్టుకొని, వారికి నష్టంరాని విధంగా మాత్రమే కాల్వలు, త్రవ్వకపోతే బావాలి అనీ లేదా మొత్తం భూమిని స్వాధీనపరచి ఆయకట్టు క్రింద కు తీసుకొని తగు నష్ట పరిహారం చెల్లించాలనీ సూచించారు.

శ్రీయుతులు బొడ్డుపల్లి సుబ్బయ్య పంతులు, తులసి సోమేశ్వరరావు, బాలా బావయ్య, కుందేరు శివప్రసాద్ సంఘ నిర్మాణాన్ని గూర్చి, కుందేరు రైతుల యితర యిబ్బందులను గూర్చి విపులంగా మాట్లాడారు.

తమ దిగువవారిని కమిటీగా ఏకగ్రీవముగా ఎన్నుకొన్నారు. శ్రీ రావిపాటి వెంకటేశ్వర్లు (అధ్యక్షులు), పల్లపోలు సాంబయ్య (ఉపాధ్యక్షులు), తులసి సోమేశ్వరరావు, బాలా బావయ్య, కుందేరు శివప్రసాద్ సంఘ నిర్మాణాన్ని గూర్చి, కుందేరు రైతుల యితర యిబ్బందులను గూర్చి విపులంగా మాట్లాడారు.

తమ దిగువవారిని కమిటీగా ఏకగ్రీవముగా ఎన్నుకొన్నారు. శ్రీ రావిపాటి వెంకటేశ్వర్లు (అధ్యక్షులు), పల్లపోలు సాంబయ్య (ఉపాధ్యక్షులు), తులసి సోమేశ్వరరావు (కార్యదర్శి), అన్నం శ్రీహరిరావు (సంయుక్త కార్యదర్శి) గెద్దాడి పెంటయ్య (కోశాధికారి), బందారు శివప్రసాద్, అవసాల సుబ్బారావు, విప్పు మొలకల వెంకటేశ్వర్లు, దండా సుబ్బారెడ్డి సభ్యులుగా వున్నారు. కొన్ని తీర్మానాలను ఆమోదించారు.

తుంతి, తపాలా ఉద్యోగ సంఘానికి ఇంటర్వ్యూ నిరాకృతి

కమ్యూనికేషన్ల మంత్రిచే

హైదరాబాదు, ఆగస్టు 24

కమ్యూనికేషన్ల మంత్రితో ముందుగా చేసుకున్న యింటర్వ్యూ ఏర్పాటు ప్రకారం యీనెల 21 వ తేదీ ఉదయానికి ఆంధ్రప్రదేశ్‌లోని తంతి, తపాలా శాఖ అన్ని సర్కిల్ కార్యవర్గులను హైదరాబాదు రావలసిందిగా రాష్ట్ర సంఘం ఆహ్వానించింది. మంత్రికి విజ్ఞాపన పత్రం ముందుగా యివ్వబడింది. మంత్రిని కలుసుకోడానికి ప్రతినిధివర్గం వెళ్ళగా, "మీ సమస్యం, నా సమస్యం ఎందుకు వృథా చేస్తారు" అని చెప్పి, తమిన మర్యాదగా కూడా లేకుండా మంత్రి హాలు విడిచి వెళ్ళిపోయారు.

అందుచేత యింటర్వ్యూలు తీవ్రంగాను, ఆగ్రహంతోగాను వుంటాయనే హామీ అమలు జరిగేదీ, యిక ముందు యూనియన్ తమ శ్రేణులను యింటర్వ్యూలతో వృథా చెయ్యరాదని నిశ్చయించుకుంది.

తంతి తపాలాశాఖ వివిధ రకాల సర్కిల్ పరిపాలన నిర్వహణ పునర్వ్యవస్థీకరణకు సలహాలు యివ్వవలసిన బాధ్యత యూనియన్‌దు ఏమాత్రం లేదనీ, అటువంటి సలహాలను దిగువస్థాయిలో గ్రేడ్ రేటియూనియన్లతో నిర్ణయించాలనీ తంతి తపాలా జాయింట్ కౌన్సిలు సభ్యులు అభిప్రాయపడినట్లు తెలుస్తుంది.

ఏ. ఐ. సి. ఇ. యూనియన్ మాజీ కార్యదర్శి "ఆంధ్ర సర్కిల్ కార్యదర్శిని యింకొక శాఖలోకి మార్చవలసిందిగా కోరిన రోజ్‌లు తపాలా బోర్డు సభ్యుడు పరిశీలనలోకి తీసుకోకపోవడం సిగ్గుచేటు. ఈ సందర్భంలో రాష్ట్రపతి ఉత్తర్వులను కూడా తారుమారు చెయ్యడం కూడా విచారకరం. అందుచేత బోర్డు సూచనను జనరల్‌కి, ఆంధ్ర సర్కిల్ కార్యదర్శిని మరొక శాఖలోకి మార్చడానికి రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం తంతి తపాలా బోర్డు సరియైన అడుగులు యివ్వాలి.

ఆగస్టు 21 న మంత్రితో ఏర్పాటు చెయ్యబడిన యింటర్వ్యూ సందర్భంగా తపాలా బోర్డు సభ్యులు తీసుకున్న వైఖరి దృష్ట్యా, ఆగస్టు 22 సాయంత్రం ఏర్పాటు చెయ్యబడిన అరగంట యింటర్వ్యూకు హాజరు కారాదని, అట్టి యింటర్వ్యూ వ్యర్థమని నిర్ణయించబడింది.

కొత్తవలసలో దొంగల పట్టివేత

కొత్తవలస, ఆగస్టు 23

సుమారు రెండు మాసములనుండి శృంగవరపు కోట తాలూకాలో వారి దోపిడీలు చేస్తూ ఇండ్లలో తొరబడి ప్రజలను బెదిరిస్తూ దొంగలు తమ నెల 17 వ తేదీ అర్ధరాత్రి రోగులకు ఉపద్రవములు చేసి వస్తున్న డాక్టర్ గొట్టిముర్కల సూర్యనారాయణరాజును మార్గమధ్యలో అడ్డుకొని బలముగా గాయపరచారు. దానిపై ప్రాంతీయ ప్రజలు ఉద్ధృతులై 18 వ తేదీన పట్టపగలు స్వేచ్ఛగా తిరుగుతున్న దొంగల ముఠాను కొత్తవలస పోలీసు బోర్డులో పట్టుకున్నారు. ముఠాదొంగలు ఇద్దరు అని పోలీసు వర్గాల అభిప్రాయాలను అరికట్టవలసివుంది.

ఏ. ఐ. సి. ఇ. యూనియన్ మాజీ కార్యదర్శి "ఆంధ్ర సర్కిల్ కార్యదర్శిని యింకొక శాఖలోకి మార్చవలసిందిగా కోరిన రోజ్‌లు తపాలా బోర్డు సభ్యుడు పరిశీలనలోకి తీసుకోకపోవడం సిగ్గుచేటు. ఈ సందర్భంలో రాష్ట్రపతి ఉత్తర్వులను కూడా తారుమారు చెయ్యడం కూడా విచారకరం. అందుచేత బోర్డు సూచనను జనరల్‌కి, ఆంధ్ర సర్కిల్ కార్యదర్శిని మరొక శాఖలోకి మార్చడానికి రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం తంతి తపాలా బోర్డు సరియైన అడుగులు యివ్వాలి.

ఆగస్టు 21 న మంత్రితో ఏర్పాటు చెయ్యబడిన యింటర్వ్యూ సందర్భంగా తపాలా బోర్డు సభ్యులు తీసుకున్న వైఖరి దృష్ట్యా, ఆగస్టు 22 సాయంత్రం ఏర్పాటు చెయ్యబడిన అరగంట యింటర్వ్యూకు హాజరు కారాదని, అట్టి యింటర్వ్యూ వ్యర్థమని నిర్ణయించబడింది.

రాయలసీమలో కరువు పరిస్థితుల తీవ్రత

ప్రధానమంత్రి వాగ్దానాల అమలుకు పూనుకోవాలని విజ్ఞప్తి

హైదరాబాదు, ఆగస్టు 24

రాయలసీమలో గత సంవత్సరం ఏర్పడ్డ వర్షాభావం ఫలితంగాను, యీ సంవత్సరంకూడా వర్షాలు లేకపోవుటవల్లను ఆహార పరిస్థితులు నానాటికి తీవ్రరూపం ధరిస్తున్నాయి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, పాలకపక్ష ముఠా తగవుల్లో పడి, ప్రజల పరిస్థితులను పట్టించుకోకపోవడమే లేదు. ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా చేసిన వాగ్దానాల అమలుకు పూనుకోకపోతే సంభవించగల పరిస్థితులకు ప్రధాని బాధ్యత వహించాల్సి వుంటుందని పార్లమెంటులో కమ్యూనిస్టు పక్ష నేత శ్రీ ఈశ్వరరెడ్డి ఆమెకు వ్రాసిన లేఖలో హెచ్చరించారు.

ఆ లేఖలో యిలా వుంది:

"రాయలసీమలో గత సంవత్సరం కరువు ఏర్పడటంవల్ల లోటులు గడిచినకొద్దీ పరిస్థితులు మరింతగా విషమరూపం దాల్చుతున్నాయనీ, గత రెండు మాసాలుగా రాష్ట్ర పాలక పార్టీలో ముఠా తగవులు రచ్చకెక్కడంతో, కరువు బాధితులను కేవలం గాలికి వదలివేయడం, రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు కూడా కరువు బాధితులకు సహాయపడడం తమపనేకాదన్నట్లు, వ్యవహరిస్తున్నారనీ తెలియజేశారు.

అనంతపురంజిల్లాలో కదిరి, పెనుగొండ, కడపజిల్లాలో పులివెందుల, రాయచోటి, రాజంపేట, బద్వేలు, కర్నూలు జిల్లాలో గిద్దలూరు, మార్కాపురం, చిత్తూరు జిల్లాలో పాకాల, మదనపల్లె ప్రాంతాల్లో పరిస్థితులు అత్యంత ఆందోళన కరంగా వున్నాయి.

ఒరిస్సా, మధ్యప్రదేశ్‌లలో వర్షాభావ ప్రాంతాలను సందర్శించి అక్కడి ప్రజలకు మీరు వెంటనే సహాయం చెయ్యడానికి వాగ్దానం చేశారు. కాని మీ రాయలసీమ పర్యటనలో అన్ని వర్గాలవారు, పార్టీలవారు సహాయం చెయ్యమని కోరినప్పటికీ, మీరు అందుకు నిరాకరించారు. రాయలసీమ ప్రజల బాధలపట్ల మీరు సానుభూతిని మాత్రమే వ్యక్తం చేశారు. సహాయం చేస్తామని చేసిన వాగ్దానాలు యింతవరకు అమలుజరగనేలేదు. రాష్ట్ర ప్రభుత్వం కోరిన రు. 2½ కోట్ల సహాయం అంగీకరించనే లేదు. ఫలితంగా అంతరత మాత్రంగా చేబట్టిన చిన్న చిన్న కరువు నివారణ పనులు కూడా పూర్తిగా నిలిచిపోయాయి. దీనికితోడు ఈ సంవత్సరంకూడా కొన్ని ప్రాంతాలలో యింకనవరకు వర్షాలు కురవకపోడంతో ప్రజల పరిస్థితి మరింత దిగజారిపోయింది. ప్రజలలో నిరుత్సాహం, భయాందోళనలు ఖ్యాపిస్తున్నాయి. కదిరిలో వేలాది ప్రజలు ఆకలి బాధవల్ల జాళీలేకవలసలు పోతున్నారు.

కదిరి నియోజకవర్గ పరిస్థితులపట్ల ప్రభుత్వం ప్రదర్శిస్తున్న నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా ధోరణికి నిరసనగా అనంతపురంజిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ దేవాయిలీ ఆగస్టు 17 వతేదీ నుండి నిరవధికనిరాహారదీక్ష ప్రారంభించారు. (ఇటీవల అనంత దీక్షకు విరమించారు—సం.) అతి త్వరలో దీని ప్రభావం యావత్తు రాయలసీమలో వ్యాపించి తీరుతుంది. అందుకు పూర్తి బాధ్యతను మీరు ఒక్కరే భరించవలసి వస్తుంది.

అందుచేత మీరు చేసిన వాగ్దానాలను రాష్ట్రప్రభుత్వం అమలుజరపడానికి, కరువు నివారణ పనులు ప్రారంభించడానికి, భారీ నష్టం రిపోలు, గంజి కేంద్రాలు తెరవడానికి, ప్రజలకు అప్పులు యివ్వడానికి వీలుగా మీరు సహాయం చెయ్యాలి."

పోలకొల్లులో మైనారిటీ - జర్మన్ మిత్ర మండలి

కార్యవర్గ ఎన్నిక

పాలకొల్లు, ఆగస్టు 23

సుమారు 6 నెలల క్రిందట యిక్కడ నెలకొల్పబడిన భారత జర్మనీ మిత్ర మండలికి యీ నెల 15 వ తేదీన జర్మన్ ప్రజాస్వామిక రిపబ్లిక్‌కు చెందిన జర్మన్ ఆస్ట్రేయానియా సొసైటీ సహకారంతో ఎన్నికలు జరుపబడ్డాయి.

శ్రీ కె. వి. యస్. శర్మ ప్రొఫెసర్ అధ్యక్షులుగా, సి. హెచ్. చినవెంకట్రాయుడు ఉపాధ్యక్షులుగా, టి. సర్వేశ్వరరావు అసిస్టెంటు కార్యదర్శిగా, కె. కృష్ణమూర్తి కరెస్పాండింగు కార్యదర్శిగా, ఎం. శ్రీరామచంద్రమూర్తి కోశాధికారిగా ఎన్నుకోబడ్డారు.

మరో నలుగురు కార్యవర్గానికి ఎన్నుకోబడ్డారు.

ఈ సంస్థకు చెందిన సంచార గ్రంథాలయాన్ని విశాఖపట్టణం, కాకినాడ, ఖమ్మం గండి, నిడదవోలు, నాగార్జున సాగరులకు కూడా విస్తరింపవలని నిర్ణయించబడింది. ఎం. నరసింహారావు లైబ్రేరియన్‌గా నియమింపబడ్డారు.

అక్టోబరు 2 న గాంధీ - శాస్త్రి జయంతి సందర్భంగా నిర్వహింపబడనున్న పాఠశాలకు శ్రీ అత్యం జగన్మోహన్ సస్త్రి, ఎం. ఎ. (జర్మనీ) ఉపాధ్యాయులుగా, శ్రీ వి. వెంకటేశ్వర్లు సంస్కృతోపాధ్యాయులుగా పని చేస్తారు.

అదేరోజున ప్రారంభింపబడనున్న భారత-జర్మన్ మైత్రిపత్రికకు శ్రీ ఎస్. కె. ఆచార్య సంపాదకులుగా, ప్రచురణకర్తగాపుంటారు.

ఈ సంస్థను అనుబంధంగా నిర్వహించబడే తలం స్నేహితుల సంఘాన్ని కాకినాడ మెడికల్ కాలేజీకి చెందిన శ్రీ ఎస్. గిరీశ్ బాబు నిర్వహిస్తారు.

అదిలాబాద్ కలెక్టరుకు నిరాహారదీక్షనోటీసు

దిల్లీపట్టి, ఆగస్టు 25

సింగరేణి బొగ్గుగని ప్రాంతాల్లోని మందమర్రి, రామకృష్ణాపూరాలలో జనాభా సుమారు 26 వేలకు పెరిగిపోయిందనీ, ప్రస్తుతం సప్లయిచేస్తున్న నీళ్ళం కోటా అక్కడి ప్రజలకు చాలడంలేదనీ, ఈ సందర్భంగా ఆదిలాబాదు జిల్లాకలెక్టరువద్దకు, బొగ్గుగనిని యజమానులవద్దకు ఎన్నోసార్లు రాయబారాలు వెళ్లి అడగడం నీళ్ళకోటాలు పెంచమని చెయ్యవలసిందిగా కోరినప్పటికీ సమాధానము యివ్వలేదని సింగరేణి బొగ్గుగని కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ కుమార స్వామి తెలియజేశారు.

అనేక మంది షాపులపట్ల క్యూలలో నిలబడి, చివరికి నీళ్ళం దొరక్క ఉట్టిచేతులతో యింటికు తిరిగిపోవలసి వస్తూంది. ఈ సమస్య పరిష్కారానికి ప్రతి ఇంటుందానికి రేవను కాస్తుల పద్ధతిని కోరుతున్నారు.

సరియైన చొక డిపోలేక పోవుటవల్ల ప్రస్తుతం యిచ్చే నీళ్ళం కోటా లో 3 వ వంతు దొంగ మార్కెట్టులోకి పోతోంది. ప్రభుత్వం నిర్ణయించే ధరలతో నిమిత్తం లేకుండానే వర్తకులందరూ నీళ్ళం రేట్లను హెచ్చించి వేశారు.

ప్రభుత్వం రేవను కాస్తు పద్ధతిని ప్రవేశపెట్టకపోతే సెప్టెంబరు 10 నుండి మంత్రి దివిజన్‌లోని కల్యాణ ఖనిలో శ్రీ జె. కుమారస్వామి, శ్రీ యస్. వి. నరసింహారావు, రామకృష్ణాపురంలో శ్రీ జె. అచ్యుతన్, ఆడివిజన్ ఏజెంట్ కార్యాలయాల ఎదుట నిరాహారదీక్ష ప్రారంభిస్తామని హెచ్చరించారు.

అందులో సింగరేణి కార్మికులు తెలియజేశారు: జెన్రల్‌బాడీలో మాదిరిగానే మార్కెట్టు, రామకృష్ణాపురం డివిజన్లలో రేవన్‌కాస్తు పద్ధతిని ప్రవేశపెట్టాలి.

ప్రస్తుతం వస్తున్న నీళ్ళం కోటాలో సుమారు 3 వేల క్యూబిక్ అడుగుల నీళ్ళం కరువవుతుంది. కాస్తులు పంపకం చేసిన తర్వాత హెచ్చునీళ్ళం కోటా అడుగుతాం.

నిర్ణయించిన ధరలకు వర్తకులు నీళ్ళం అమ్మేస్తున్నారనీ, దీనికి సరిగా చేయిస్తూండాలి.

గుంటూరులో సంగీత పోటీలు

గుంటూరు, ఆగస్టు 23

గుంటూరు ఫిలింహౌస్సు అసోసియేషన్ ఆధ్వర్యాన లలిత సంగీతం, పాటల పోటీలు గుంటూరు మెడికల్ కాలేజీ ఆవరణలో ఈ నెల 16 న నిర్వహించబడినవి.

పాటల పోటీలను శ్రీ మృత్యుంజయరావు ప్రారంభించారు.

జిల్లా పోలీసు అధికారి శ్రీ వి. శ్రీనివాసరావు సభకు అధ్యక్షత వహించారు. "సంగీతాన్ని విని పాము సహితం ఆనందిస్తుంది, కాని జాతీయ సంగీతానికి ఆంధ్రదేశంలో లభిస్తున్న ఆదరణ లేకపోవటం విచారకరం" అని ఆయన అన్నారు. ప్రస్తుత చిత్రాలను గూర్చి మాట్లాడుతూ, కథలన నెన్నారు నిబంధనలను కట్టుబిట్టం చెయ్యాలనీ అనిపించింది. ఉత్కృష్టతలకూ ప్రాధాన్యతగల చిత్రాలను ద్వంద్వార్థములతో దూషిస్తే సాహిత్యాన్ని ప్రోత్సహించలేరని చెప్పారు. ఫిలింహౌస్సు అసోసియేషన్‌వారు నాట్యంలోను, కథారచన లోను, ఫొటోగ్రఫీ తదితరములలో సైతం పోటీలను నిర్వహించాలని సలహా యిచ్చారు.

మేజరు వి. సత్యనారాయణ, శ్రీ లక్ష్మీరాజు సూర్యనారాయణ శర్మలు మాట్లాడుతూ సంస్థ నిర్వహించుతున్న సినీకెమెరా, కాస్టు శిక్షణాలను ప్రోత్సహించ గోరారు.

ఫిలింహౌస్సు కార్యదర్శి శ్రీ యల్. యల్. కొంతారావు వందన సమర్పణ కావించారు.

పోటీలలో 25 మంది పాల్గొన్నారు.

పోటీలను శ్రీ వి. యల్. జానకిరామ (తిరుపతి సంగీత కళాశాల), శ్రీమతి జి. రామతిలకం (ఎలమంచిలి), శ్రీ వి. రామా శాస్త్రి (బాపట్ల) న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.

విజేతలుగాతగ్రిందివారు ఎన్నికయ్యారు. ప్రథమ బహుమతి షేక్ మహమ్మద్ అక్బర్. ద్వితీయ బహుమతి. కె. వి. సంజీవరావు. తృతీయ బహుమతి: యమ్. మేరి, వీరు రాష్ట్ర పోటీలలో పాల్గొంటారు.

కార్యదర్శి శ్రీ యల్. యల్. కొంతారావు వందన సమర్పణ చేశారు. (వి. వి)

వర్షాభావంవల్ల ఆదోని తాలూకాలో దెబ్బతిన్న పంటలు

చేనేత గ్రామాలలో వర్షించవలసివిగాని దుర్భర పరిస్థితులు

ఆదోని, ఆగస్టు 24

కర్నూలు జిల్లా ఆదోని తాలూకా ప్రజలు దుర్భరమైన జీవనానికి గురి అవుతున్నారు. విత్తనం మొలచింది లగాయతు నేటిదాకా వర్షంలేదు వేసిన పైర్లు ఎండుముఖం పట్టాయి పశువులు మేతలేక చనిపోవడమో - రోగాలకు గురికావడమో జరుగుచున్నది. ఇప్పటిలో వర్షమువచ్చినా మెట్ట భూములలోని ముంగారి పంటకు ఫలితం లేదు పావలావంతు అన్నా తిరిగి చేతికి రాదు.

గ్రామాల్లో ఆహారధాన్యాలు లేక మధ్యతరగతి ప్రజలు, వ్యవసాయకూలీలు అకలితో అలమటించడం జరుగుచున్నది. ఇంతవరకు ప్రభుత్వం గ్రామాలలో ఒక్క చౌకడిపో పెట్టిన పాపాన పోలేదు. పశువులకు కనీసం వేరే ప్రాంతంనుండయినా మేత సప్లయి చేయించలేక పోవడం శోచనీయం" "ఇక మా పశువులకు మేతలేక చనిపోతే "వ్యవసాయం ఎట్లాగా" అని రైతులు అడుగుతున్నారు.

పరిస్థితులింత దారుణంగా వున్నా. యీ ప్రాంతపు ప్రజలు ఇతర రాష్ట్రాలకు వలసలు పోతున్నారు. నేటి దాకా ప్రభుత్వం పట్టించుకోలేదు. గత రెండు నెల్లనాడే యీ విషయ పరిస్థితులను ప్రభుత్వపు దృష్టికి తీసుకొచ్చినా గమనించలేదు. పరిస్థితులు ఇంకా విషమిస్తే ముందు ముందు ఏలాంటి పరిణామాలు సంభవించగలవో అన్నది హడల్లో చెప్పడం కష్టం! దానికి పూర్తి బాధ్యత ప్రభుత్వం వహించాల్సి వుంటుంది."

చేనేత కేంద్రాలయిన ఎమ్మిగనూర్, నందవరం. నాగలదిన్నె, విద్దుపురవరి, కొనిగి, కౌతాళం వగైరా గ్రామాల్లో చేనేత కార్మికులు తీరావస్థ చెప్పవలని కానంతగా వుంది. వారు అనునిత్యం వస్త్రులుంటున్నారు. పనిగానీ, పస్తులు తప్పక పనిలేదు. దుక్కుతోపని పరిస్థితులలో వారు దిగాలుపడి వుంటున్నారు. అతి నిర్వస్త్రంగా తయారయిన రకవిషయ పరిస్థితుల్లో ప్రభుత్వ రుణాలని, తక్కావి రుణాలని, బకాయి శిస్తులని గట్టి వర్తకుల ద్వారా వసూలుచేయాలని ప్రభుత్వంనుండి ఆదేశాలు ఉత్తర్వు వచ్చినదని తెలుస్తున్నది. ఇదివరింతదారుణాకరంగావుంది రైతులకు.

ప్రజల జీవనానికి హామీకోరాలనే కోర్కె ప్రభుత్వానికి వున్నట్లయితే యీ క్రింది కనీస కార్యక్రమాన్ని ప్రభుత్వ వెంటనే చేపట్టాలి.

1. గ్రామ గ్రామానికి మేరగా చౌకడిపోలు పెట్టి ఆహారధాన్యాలు అందించాలి; గంజి కేంద్రాలు ఏర్పాటుచేయాలి. 2 ప్రజలకు పని కల్పించడానికి గాను తగిన పనులు తల్పించాలి. 3. తక్కావీపరుకాలు - బకాయి శిస్తులు వాయిదా వేయడమేగాక, యీ సంవత్సరపు పంటలకు శిస్తు రెమిషన్ ప్రకటించాలి. 4. తాలూకా మొత్తానికి అందరికీ రేషన్ నిమిత్తం కార్డులిచ్చి ఇన్‌పెక్టర్ రేషన్‌ను ప్రవేశపెట్టాలి. 5. తాలూకాను వెంటనే కరువు ప్రాంతంగా ప్రకటించి ఎక్కడికక్కడ కరువు పనులు చేయించాలి.

నాగార్జునసాగర్ పనివారి తొలగింపు

ఉత్తర విజయపురి, ఆగస్టు 23

నాగార్జునసాగర్ ప్రాజెక్టు కార్మికులను పెద్దఎత్తున తొలగించడానికి ప్రభుత్వం తల పెట్టింది. ఇంతవరదాకా ఇక్కడ పనిహుత్తి అంగనమేరకు వర్కర్స్‌ను యితర ప్రాజెక్టులకు అంతర్గతంగా బదిలీ చేస్తామని ప్రభుత్వం ఎన్నో వాగ్దానాలు చేసింది. కాని యిప్పుడా వాగ్దానాలన్నియనీ ఉపసంహరించేస్తూ వస్తున్నారు. పని యిప్పుడు మొదలైన చోటనుండి యిక పనిలేదని తొలగింపుకు పూనుకున్నది. ఉద్యోగవసతి కలిగించే బాధ్యత తమదేనని లేదని చెబుతోంది.

తమ జీవితాలను ప్రాజెక్టు నిర్మాణాలలో గడపిన కార్మికుల జీవితం పట్ల ప్రభుత్వం ఎంతటి కిరాతక వైఖరిని అవలంబించనున్నదో దీని బట్టి బోధపడుతూనేవుంది. పొరుగున పనిన్నారంటే ఉద్యోగహామీ యిచ్చే ప్రాథమిక బాధ్యతకు ప్రభుత్వం తిలోదకాలిచ్చింది.

ఈ విధానానికి ప్రత్యామ్నాయంగా, ఈ సమస్యా పరిష్కారానికై ప్రభుత్వానికి నాగార్జునసాగర్ ఎంప్లాయీస్, అండ్ వర్కర్స్ యూనియన్, నాగార్జునసాగర్ సెంట్రల్ వర్క్‌షాప్ వర్కర్స్ యూనియన్‌లు నిర్మాణాయుతమైన సూచనలు చేశారు. ఆ సూచనలను అమలుపరిస్తే యీ తొలగింపు అవసరమే లేకుండా పోతుంది. మరింత మందికి ఉపనంగా పనియవుతుంది. (వి. వి)

కౌతాస్టీల్ కార్మిక సమ్మెను బలపరచండి

శ్రీ మైనేని లక్ష్మణాస్వామి ప్రకటన

రామవరప్పాడు, ఆగస్టు 24

కౌతాస్టీల్ ప్రోడక్ట్సు కార్మికుల సమ్మెను సమర్థిస్తూ శాసనసభ్యులు శ్రీ మైనేని లక్ష్మణస్వామి క్రింది ప్రకటన చేశారు:

కృష్ణాజిల్లా రామవరప్పాడులో కౌతాస్టీల్ ప్రోడక్ట్సు అనే పరిశ్రమను చిన్నది అయినా, అది దాటిలేనైనది కావడంవల్ల దానికి చాల ప్రాముఖ్యత ఉన్నది. ఉక్కు పోత పనులు, స్ట్రక్చరల్ పనులు, వివిధ రకాల మెషీన్‌సామాన్లు తయారు చేయుటదీనిపనులు, ఉక్కుపోత పనులు చేసే పరిశ్రమ యిది తప్ప ఆంధ్రదేశంలో మరొకటి లేదు.

ఈ పరిశ్రమకు చేరంతో అన్ని రాష్ట్రాల నుండి అనేక పనులకు ఆర్డర్లు ఉంటవి. రైల్వేలకు సంబంధించిన పనులు, ప్రాజెక్టులకు సంబంధించిన పనులకు అనేక ఆర్డర్లు వస్తూ ఉంటాయి.

అందువల్ల యీ పరిశ్రమకి పనిలేక పోవడం అనే ప్రశ్నే లేదు. కాని యీ పరిశ్రమ యజమానులు కార్మికులకు జీతాలు సరిగా యివ్వకపోవడం, సంవత్సరాలు లోను, యితర ప్రభుత్వ సెలవు దినాలలోను పనులు చేయమని పత్తికి చేయడం జరుగుతోంది.

ఈ అన్యాయాన్ని అరికట్టడానికి యీ పరిశ్రమలో పనిచేస్తున్న 70 మంది కార్మికులు పోరాడుతున్నారు. ఈ కార్మికులు రోగాడ రెండు యూనియన్‌లలో ఉండేవారు. అనగా కౌతాస్టీల్ ప్రోడక్ట్సు షెడ్యూల్ సంఘం, కౌతాస్టీల్ ప్రోడక్ట్సు ఎంప్లాయీస్ యూనియన్ అను పేర రెండు సంఘాలుగా ఉండేవి వచ్చాయి. అయితే రెండుసంఘాలలో ఉండుట వల్ల యజమానులు తమ హక్కులు హరిస్తున్నారని గ్రహించి ఎంప్లాయీస్ సంఘంలో ఉన్న కార్మికులందరు సమావేశమై అయూనియన్‌ని రద్దు చెయ్యాలని 4.4.1965 తేదీన తీర్మానం చేసినారు. ఎంప్లాయీస్ యూనియన్‌లోని వారందరు కౌతాస్టీల్ ప్రోడక్ట్సు షెడ్యూల్ సంఘంలో సభ్యులుగా చేరి నూతనంగా కార్యవర్గాన్ని, అధ్యక్ష కార్యదర్శులను ఎన్నుకొన్నారు.

1965 ఏప్రిల్‌నుండి మాకందరికి షెడ్యూల్ సంఘం ప్రతినిధి అని, దానితోనే మీరు కార్మికుల విషయం మాట్లాడాలని షెడ్యూల్‌సంఘం కోరుతోంది.

ఎంప్లాయీస్ యూనియన్‌ని కార్మికులు గుర్తించక పోయినా యజమానులు మేము గుర్తిస్తున్నామని, సంఘాన్ని గుర్తించమని వితండంగా వాదిస్తున్నారు.

కార్మికులకు లే అప్ ప్రకటి వచనం, వారికో రెండు లను అంగీకరించడానికి విరాకరించడం చేస్తున్నారు. 18.11.1965 తేదీ లేబర్ కమిషనర్‌చే రిజిస్ట్రార్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ హోదాలో ఎంప్లాయీస్ యూనియన్ రద్దును గుర్తించారు. కాని కౌతాస్టీల్ ప్రోడక్ట్సు మేనేజ్‌మెంటు అక్రమ్రమ శాసనాధారంగా నడుస్తున్నారు. షెడ్యూల్ సంఘాన్ని గుర్తించమని తరచుగా ప్రాధేయపడి చేస్తోంది.

గత 16 నుండి లేబర్ డిపార్టుమెంటు కార్మికులకు న్యాయం చేయడానికి ముందుకు రాకపోవడం, ఆఫీసర్లు యజమానులతో విందులు తీసుకొని వారి తరపు లాయర్లుగా వ్యవహరించడం జరుగుతోంది. ఆంధ్ర ప్రభుత్వం కూడా వారికి వంతపాడుతోంది.

ఈ పరిస్థితులలో 18.8.1966 తేదీన కార్మికులు వారి కోర్కెలను తెలియజేస్తూ యజమానులకు నోటీసు యిచ్చారు. దానికి ప్రతిస్పందనగా యజమానులు మొత్తం 70 మంది వర్కర్లలో 21 మందికి ముందు నోటీస్ లేకుండానే ఆకస్మికంగా లే అప్ ప్రకటించారు. యజమానుల దాడిని త్రిప్పికొట్టడానికి కార్మికులకు సమ్మె తప్ప మరొక గత్యంతరం లేదు. కాబట్టి 20.8.1966 తేదీ నుండి కౌతాస్టీల్ ప్రొడక్ట్సు కార్మికులు జరుపుతున్న న్యాయ యిరమైన సమ్మెను ప్రజలంతా బలపర్చాలని కోరుతున్నాను."

వర్ణాంతర వివాహాలపై ప్రసంగం

విజయవాడ, ఆగస్టు 24

"కేరళలోను, పంజాబులోను దేశం మొత్తం మీద వర్ణాంతర వివాహాలు ఎక్కువగా జరిగాయి. దీనికి కారణం అన్నటి యువకులు ఈ విషయమై శ్రద్ధవహించి ఆదర్శంగా ముందుకు సాగడమే. అలాగనే ఆంధ్ర దేశం కూడా ముందుకు పురోగమించాలి." తన అనుభవంలో ఆంధ్రదేశంలోని యువకులు వర్ణాంతర వివాహం అంటే తమకు కంటే ఎక్కువ కులానికి చెందిన వధువులు కావాలని కోరుతున్నారు. అందుచేత ఈ రకమైన దృష్టి మరియు నిర్మూలనకు తోడ్పడేదేనాలేదు. దీనిని మార్చవాలి" అని తనెల 21 న నాస్తిక కేంద్రంలో జరిగిన సహపంక్తి సమావేశంలో మాట్లాడుతూ శ్రీ లవణం అన్నారు.

"గత ఆయుహసములలోను సహపంక్తి సమావేశం జరిగిన కృషిని నిచేదికను సమర్పిస్తూ అన్నకులాలవారు, పంక్తాలవారు కలిసి మెలిసి భోజనంచేసి సాంఘిక సమానత్వాన్ని సాధించాలంటే బహిరంగ గుర్తింపుతో ఈ పని జరగా లన్నారు. అందుకే సహపంక్తి సమావేశంలో కలిసి భోజనం చేసినటు రిజిష్టరులో సంతకాలు తీసుకోవడం జరుగుతున్నదన్నారు.

కాంతారావుల సంస్థ ఆహ్వానంపై శ్రీ లవణంఅమెరికా వెళ్లనున్నందర్భంగాఆయనకు వీడ్కోలు ఇచ్చుటకుగాను సెప్టెంబరు 4 న సహపంక్తి సమావేశం జరపాలని నిర్ణయించారు.

నిర్ణీతశక్తిని మించిన ఉత్పత్తిపై సిమెంట్ కార్మికులకు బోనస్

ఆంధ్రసిమెంట్ కంపెనీ ఎంప్లాయీస్ యూనియన్ 25 వ వార్షికసభ తీర్మానం

విజయవాడ, ఆగస్టు 24

నిర్ణీతమైన ఉత్పత్తినిమించి ఉత్పత్తి జరిగిన సందర్భాలలో టన్నుకు ఐదు రూపాయల ఉత్పత్తి బోనసును యివ్వాలని మేనేజిమెంటును కోరుతూ ఆంధ్రసిమెంటు కంపెనీ ఎంప్లాయీస్ యూనియన్ 25 వ వార్షిక సమావేశం తీర్మానించింది.

ఆంధ్ర సిమెంటు కంపెనీ ఎంప్లాయీస్ యూనియన్ 25 వ వార్షిక సర్వసభ్య సమావేశం ఆగస్టు 10 న శ్రీ ఎస్.వి. సుబ్బరాజు అధ్యక్షతను పనివారల విశ్రాంతి భవనంలో జరిగింది.

ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. ఎస్. ఆర్. కృష్ణారావు 1965-66 సంవత్సరముల కార్యకలాపములపైన జమాఖర్చులపైన నివేదికను సమర్పించారు. చర్చల అనంతరం ఇది ఏకగ్రీవముగా ఆమోదింపబడ్డాయి

నూ

రేడియో

శనివారం — ఆగస్టు 27
శక 1888 ★ భాద్రపద 5

విజయవాడ

357.1 మీ. (840 కిలోసై.)

ఉదయం: 6.00 వందేమాతరం, సుప్రభాతం,ప్రసారవిశేషాలు; 6.10 భక్తిరంజని; హైదరాబాదు రిలే;6.40 అం.వా; 6.45 సూక్తిముక్తావళి; 6.50 భాష్యగోష్ఠి; 7.00 తె.వా;7.15 సంగీతకణ (సీనియర్లకు); 7.30 పాలెపల్లి; 8.00 అం.వా; 8.15 హిం.వా; 8.30 వాద్య బృందము; 9.00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 హైదరాబాదు రిలే; 1.00 హైదరాబాదు రిలే; 1.30 అం.వా; 1.40 హిం.వా; 1.50 తె. వా, 2.00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు; 5.36 లలిత సంగీతం. పద్యచతనం; 6.00 అం. వా; 6.05 వాద్య బృందం; 6.15 గ్రామ. వా; 6.25 ముఖ్యప్రకటనలు; 6.30 వంటకములు; 7.00 తె. వా; 7.15 దీక్ష; 7.30 పుస్తక సమీక్ష; 7.45 భయం-నాటిక; 8.00 కల్పలత - శ్రోతలు కోరిన పాటలు; 8.30 రేడియో న్యూస్‌రీల్; 8.40 లలిత సంగీతం; 9.00 అం. వా; 9.15 వార్తలు; 9.30 విరామసంగీతము; 9.30 అఖిల భారత సంగీత కార్యక్రమం; 11.00 అం. వా; 11.05 జన గణ మన -ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - (ఎ)

405.4 మీ. (740కిలోసై.)

ఉదయం: 6.00 వందేమాతరం, కార్యక్రమ వివరణ; 6.10 భక్తిరంజని; 6.40 అం. వా; 6.45 సూక్తిముక్తావళి; 6.50 భాష్యగోష్ఠి; 7.00 తె. వా; 7.15 వి. రిలే; 7.30 వేణువు; 7.45 సుగం సంగీత్; 8.00 అం. వా; 8.15 హిం. వా; 8.30 వి. రిలే; 8.00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11.45 మాధ్యమిక పాఠశాలకు-ఉర్దూ; 12.05 ప్రసార సమాప్తి.

12.30 కార్మికులకు: 1.00 వి. వలె; 1.30 అం. వా; 1.40 చిత్రపటే; 1.50 తె. వా; 2.00 వాతావరణ సూచన; 2.10 ఉ. వా; 2.20 ఉర్దూలో కార్యక్రమం; 3.30 పిల్లల శ్రోతలకు; 3.15 మరాటీ శ్రోతలకు; 3.30 బాలానందం; 4.00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు; 5.35 వి. వలె; 6.00 అం. వా; 6.05 గ్రామ. వా - ఉర్దూ; హైదరాబాద్, కడపలు (మాత్రమే) 6.15 ప్రాం. వా; 6.25 ముఖ్య ప్రకటనలు; 6.30 వ్యవసాయిక విషయాలు; 7.00 తె. వా; 7.15 దీక్ష; 7.30 వి. రిలే; 7.45 వి. వలె; 8.00 హిందీ ప్రసంగం; 8.10 లలితయవత్రం; 8.20 ఉర్దూప్రసంగం; 8.30 రేడియో న్యూస్‌రీల్; 8.40 చిత్రసీమ; 9.00 అం. వా; 9.15 ఉ. వా; 9.30 అఖిల భారత సంగీత కార్యక్రమం; 11.00 అం. వా; 11.05 హిం. వా; 11.10 వాతావరణ సూచన - జన గణ మన - ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - (బి)

211.3 మీ. (1420 కిలో సై)

ఉదయం: 6.00 వందేమాతరం, మంగళ గానం; 7.00 తె. వా; (193.5 మీటర్లపై గూడా); 7.15 సంగీతమంజరి; 7.30 సంగీతామృతం; 8.00 అం. వా; 8.15 సమాప్తి.

మధ్యాహ్నము: 11.55 ప్రాంతీయ తెయిదిగళ్; 1.00 పాశ్చాత్యసంగీతం; 1.30 అం. వా; 1.40 హిం. వా; 1.50 తె. వా; 2.00 ప్రసార సమాప్తి.

(5.30నుండి6.40వరకు 60.98 మీ.పైగూడ)

సాయంత్రం: 5.30 పాశ్చాత్య సంగీతం. 6.00 అం.వా; 6.05 ప్రాంతీయ తెయిదిగళ్; (193.5 మీటర్లపైగూడా) 6.20 వాతావరణ సూచన, స్థానికప్రకటనలు; వాణిజ్యవార్తలు; కార్యక్రమ వివరణ; 6.40 టి. ఇ. విజయ లక్ష్మి; 7.00 తె. వా; (193.5 మీటర్లపై గూడా) 7.15 చిత్రగానం; 7.30 గీతమాలిక; 8.00 అటల సమీక్ష; 8.15 మెల్లిత్రెమెట్టుగళ్ 8.30 రేడియోన్యూస్‌రీల్; 8.40 వాద్యగోష్ఠి; 9.00 అం. వా; 9.15 వార్తలు; 9.20 విరామ సంగీతం; 9.30 హైదరాబాదు ఎ. వలె; 11.10 వాతావరణసూచన - జన గణ మన - ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సై)

ఉదయం: 6.00 వందేమాతరం, మంగళ గానం; 7.00 తె. వా; (193.5 మీటర్లపై గూడా); 7.15 సంగీతమంజరి; 7.30 సంగీతామృతం; 8.00 అం. వా; 8.15 సమాప్తి.

మధ్యాహ్నము: 11.55 ప్రాంతీయ తెయిదిగళ్; 1.00 పాశ్చాత్యసంగీతం; 1.30 అం. వా; 1.40 హిం. వా; 1.50 తె. వా; 2.00 ప్రసార సమాప్తి.

(5.30నుండి6.40వరకు 60.98 మీ.పైగూడ)

సాయంత్రం: 5.30 పాశ్చాత్య సంగీతం. 6.00 అం.వా; 6.05 ప్రాంతీయ తెయిదిగళ్; (193.5 మీటర్లపైగూడా) 6.20 వాతావరణ సూచన, స్థానికప్రకటనలు; వాణిజ్యవార్తలు; కార్యక్రమ వివరణ; 6.40 టి. ఇ. విజయ లక్ష్మి; 7.00 తె. వా; (193.5 మీటర్లపై గూడా) 7.15 చిత్రగానం; 7.30 గీతమాలిక; 8.00 అటల సమీక్ష; 8.15 మెల్లిత్రెమెట్టుగళ్ 8.30 రేడియోన్యూస్‌రీల్; 8.40 వాద్యగోష్ఠి; 9.00 అం. వా; 9.15 వార్తలు; 9.20 విరామ సంగీతం; 9.30 హైదరాబాదు ఎ. వలె; 11.10 వాతావరణసూచన - జన గణ మన - ప్రసార సమాప్తి.

కడప

333.3 మీ. (900 కిలో సై.)

సాయంత్రం 5.30 నుండి రాత్రి 11.05 వరకు

విశాఖపట్నం

322.3 మీ. (930 కిలో సై.)

సాయ 5.30 నుండి రాత్రి 10.35 వరకు

39.42 మీ. (7355 కిలో సై.)

[హైదరాబాద్ మాత్రమే]

ఉదయం: 6.00 హైదరాబాదు ఎ.వలె; 7.45 సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8.00 హైదరాబాదు ఎ. వలె 9.00 సమాప్తి.

42.02 మీ. (7140 కిలో సై.)

[హైదరాబాద్ మాత్రమే]

మధ్యాహ్నం: 11.45 వేణువు; 12.05 ప్రసార సమాప్తి.

12.30 హైదరాబాదు ఎ. వలె; 2.10 వేణువు; 2.20 లలిత సంగీతం; 2.30 పారిజాతాపహరణము - సంగీత నాటిక; 3.30 హైదరాబాదు ఎ. వలె; 4.00 ప్రసార సమాప్తి.

60.12 మీ. (4990 కిలో సై.)

సాయంత్రం: 5.30 హైదరాబాదు ఎ. వలె; 7.00 తె.వా; 7.15 హైదరాబాదు ఎ.వలె; 8.20 స్వరవల్లరి; 8.30 హైదరాబాదు ఎ. వలె; 9.15 వార్తలు; 9.20 విరామ సంగీతం; 9.30 హైదరాబాదు ఎ. వలె; 11.10 వాతావరణసూచన - జన గణ మన - ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సై)

ఉదయం: 6.00 వందేమాతరం, మంగళ గానం; 7.00 తె. వా; (193.5 మీటర్లపై గూడా); 7.15 సంగీతమంజరి; 7.30 సంగీతామృతం; 8.00 అం. వా; 8.15 సమాప్తి.

మధ్యాహ్నము: 11.55 ప్రాంతీయ తెయిదిగళ్; 1.00 పాశ్చాత్యసంగీతం; 1.30 అం. వా; 1.40 హిం. వా; 1.50 తె. వా; 2.00 ప్రసార సమాప్తి.

(5.30నుండి6.40వరకు 60.98 మీ.పైగూడ)

సాయంత్రం: 5.30 పాశ్చాత్య సంగీతం. 6.00 అం.వా; 6.05 ప్రాంతీయ తెయిదిగళ్; (193.5 మీటర్లపైగూడా) 6.20 వాతావరణ సూచన, స్థానికప్రకటనలు; వాణిజ్యవార్తలు; కార్యక్రమ వివరణ; 6.40 టి. ఇ. విజయ లక్ష్మి; 7.00 తె. వా; (193.5 మీటర్లపై గూడా) 7.15 చిత్రగానం; 7.30 గీతమాలిక; 8.00 అటల సమీక్ష; 8.15 మెల్లిత్రెమెట్టుగళ్ 8.30 రేడియోన్యూస్‌రీల్; 8.40 వాద్యగోష్ఠి; 9.00 అం. వా; 9.15 వార్తలు; 9.20 విరామ సంగీతం; 9.30 హైదరాబాదు ఎ. వలె; 11.10 వాతావరణసూచన - జన గణ మన - ప్రసార సమాప్తి.

సిరిసిల్ల తాలూకాలో కమ్యూనిస్టు సభలు

సిరిసిల్ల, ఆగస్టు 22

కరీంనగరంజిల్లా సిరిసిల్ల తాలూకాలో కమ్యూనిస్టుపార్టీ నిర్మాణ కార్యక్రమంపై జయలు వేసిన దళం శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు, శ్రీ బి. నారాయణ నాయకత్వములో 14 వతేదీన మర్రిపల్లి గ్రామము చేరుకున్నది. మర్రిపల్లి గ్రామ పంచాయతి అధ్యక్షులు శ్రీ కనకం విఠల్ వారి సహచరులు చురుకుగా బహిరంగసభను ఏర్పాటుచేశారు. చుట్టు నాల్గు గ్రామాల నుండి ప్రజలు సభలో పాల్గొన్నారు. రాత్రి 11 గంటల వరకు సభ జయప్రదంగా జరిగింది. సభకు శ్రీ రాజ అధ్యక్షత వహించారు. శ్రీ బి. నారాయణ మాట్లాడుతూ దేశము యొక్క ఆర్థిక పరిస్థితి ప్రభుత్వ ఋణ విధానము దినదినం అమెరికన్ సామ్రాజ్యవాదులపై ఆధారపడే విధంగా పరిణమించుచున్నదని, నిజమయిన స్వదేశీ విధానము ఆర్థిక స్వాతంత్ర్యాన్ని దృఢపరిచే విధానాన్ని అనుసరించాలని వివరించారు. ఆ తర్వాత శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు మాట్లాడుతూ భారత ప్రభుత్వము అనుసరించుచున్న ఆర్థిక రాజకీయ విధానాలు దినదినం మరింత పెంచే విధంగా మారినాయన్నారు. రూపాయి విలువ తగ్గించిన ప్రభుత్వము, దేశ ఆర్థిక బలాన్ని కృంగిదీయడమేకాక దానిరాజకీయ జీవనత్వానికి దారితీస్తున్నదని ఖండించారు. వియత్నాం ప్రజలపై అమెరికన్ సామ్రాజ్యవాదులు సాగించుచున్న దుర్మార్గాలను నిర్వంద్వంగా ఖండించవలాని భారత ప్రభుత్వం ప్రపంచ ప్రజాస్వామ్య శక్తుల విజ్ఞాప్తిని చూరగొనాలని వివరించారు. 15 వ తెండా వందన కార్యక్రమంలో పాల్గొన్నారు. మధ్యాహ్నము గ్రామ పార్టీ సభ్యుల సర్వసభ్య సమావేశం జరిగింది. సభ్యుల పానగోష్ఠి పరులు దాదాపు వందమంది పాల్గొనిన ఈ సమావేశములో గ్రామ ప్రజల సమస్యలు చర్చింపబడినవి. మర్రిపల్లి, ఊరచెరువు, కాలువకు రూటు మరమ్మత్తు చేయకపోవడం వలన చెరువులోకి నీరు రాకపోవడం విషయాన్ని నాయకుల దృష్టికి తెచ్చారు. ఎన్నిసార్లు ప్రభుత్వాధికారుల దృష్టికి తెచ్చినా దాన్ని పాటించేతగా శ్రోపి చెప్తున్నారన్నారు. ఈ విషయంలో బలితంగా పూనికతో కదిలి ఈ మరమ్మతు చేయించాలని నిర్ణయించారు. ఈ గ్రామములో బంచరాయి భూములు అనేక సంవత్సరాల నుండి సేద్యము చేయుచున్నప్పటికి వాటిపై పట్టాలు ఇంకా మంజూరి చేయక పోవడాన్ని చర్చించారు. శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు, ఇటువంటి 125 కుటుంబాలను సంబంధించిన కేసులను పరిశీలించారు, తహశీల్దారు దృష్టికి తెచ్చి ఈ పట్టా కార్యక్రమాలను తొందరగా పూర్తి చేయించి గ్రామ పేద ప్రజల చిరకాల సమస్యను త్వరగా పరిష్కరించాలని తీర్మానించారు. పార్టీ సభ్యత్వ పరికీలన తర్వాత పాత సభ్యులతో పాటు కొందరు క్రొత్తగా పార్టీ సభ్యత్వాన్ని స్వీకరించి 32 మంది సభ్యులు తమ సభ్యత్వ క్రమం చెల్లించి పునరుద్ధరణ చేసి తున్నారు. ఈ శాఖకు సీపీగురితో కూడిన కమిటీని శ్రీ రాజలింగం కార్యదర్శిగా ఎన్నుకున్నారు.

అక్కడినుండి దళం తిమ్మాపురం జయలు దేరి రాగా మార్గ మధ్యలో వెంకటంపల్లి రైతులు ఈ దళాన్ని ఆపి, తమ గ్రామ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తేవాలని తీవ్రంగా ఆందోళనను వ్యక్తపరిచారు. ఈ ప్రాంతపు గ్రామాలు అడవికి దగ్గరగా ఉంటాయి. ఇక్కడి ప్రజలు ఈ సంవత్సరం పశువులకు మేత ఏ మాత్రము లేనందున అడవికి వెళ్ళి చేసుదామని కోసుకుంటూ తమ పశువులను బహిరంగంగా సంరక్షిస్తుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం గూడా ఈ సంవత్సరమే కరువుగా రాబోయే సంవత్సరం వరకు కూడా పశువుల మేతపై వలాలి శోకవన్ను కాని సుంకం కాని వసూలు చేయవద్దని నిర్ణయించింది. అయినా స్థానిక చౌకీదారు ప్రభుత్వ ఆజ్ఞలను ధిక్కరించుచూ వెంకటంపల్లి, నర్సింగాపురం, మూడపల్లి, బాలరాజపల్లి, అప్పన్నపల్లి, పోచిచెట్టిపల్లి, మర్రిపల్లి, గూడెలమర్రి, నమిలకొండపల్లి, చెక్కపల్లి గ్రామ రైతుల నుండి బలవంతంగా ప్రతిమోపు చొప్పున పెరెందు -పాయల చొప్పున మేత రూపాయలు వసూలు చేశారు. ఇంకా చేస్తున్నారు. కూడా ఇదేకాక తోక వస్తు ఇవ్వాలని నిర్బంధించుచున్నారు. అంతేకాక రైతులపై అనేక కేసులు బనాయించి ఇబ్బందులకు గురిచేయ ప్రయత్నించుచున్నట్లు గూడా తెలుపుచున్నారు. జిల్లా కలెక్టరుగారికి ఆటవీశాఖ అధికారుల దృష్టికి ఈ విషయాలు తెచ్చి లంగోండి చౌకీదారుపై విచారణ చేయించేటట్లుకానాలని ఈగ్రామాల రైతులు ఈ దళాన్ని కోరారు. వారు కోరినట్లుగా తప్పకుండా కలెక్టరు దృష్టికి తెచ్చి తగు చర్యలు తీసికొనేటట్లు కోరుతామని శ్రీ రాజేశ్వరరావు వాగ్దానం చేశారు. ఈ ప్రాంతములోగల చెరువులు కుంటల్లో ఈ తేదివరకు ఒక అణాపంతు కూడా నీరు రాలేదు. ఇటు ప్రాంతములో చెరువులు సగంవరకు నీరు ఉన్నదనే ప్రభుత్వాధికారి రిపోర్టులు సత్యదూరమని, అతిశయోక్తులతో కూడుకొని యున్నవనే విషయాన్ని ఈనాయకులు తమ ప్రత్యక్ష పరిశీలన ద్వారా గమనించారు. పూనపైల్లు పూర్తిగా నష్టపడిపోగా ఆ చివరి నాటు ఇంకా వర్షాభావము వలన జరగడం లేదు. జరిగినకొద్ది పాచిపోలాలకుఇంకానీరులేదు.బావులలోకూడానీరులేదు

మెలిగ్రాఫ్ ఇంజనీరింగు (3 వ తరగతి) ఉద్యోగుల పెనుగొండ బ్రాంచిసభ

పెనుగొండ, ఆగస్టు 24

అఖిలభారత మెలిగ్రాఫ్ యింజనీరింగు మూడవతరగతి ఎంప్లాయీస్ యూనియన్ పెనుగొండ బ్రాంచి ప్రథమ వార్షిక మహాసభ ఆగస్టు 27 న యిక్కడ జరుగుతుంది.

శ్రీ శ్రీపాద లక్ష్మీనరసింహం, అడ్వకేట్ అధ్యక్షత వహిస్తారు.

డివిజనల్ ఇంజనీరు శ్రీ టి, సుబ్రహ్మణ్యం సభను ప్రారంభిస్తారు.

శ్రీ జ్వాదీ లక్ష్మయ్యనాయుడు, సర్కిల్ కార్యదర్శులు శ్రీ సి. సూర్యనారాయణ, శ్రీ బి. సుబ్బారావు, శ్రీ పి. పితలమూర్తి, శ్రీ ఎ. శ్రీ. కోమణి ప్రభృతులు ప్రసంగిస్తారు.

మెటుపల్లియూనిట్ సర్వేయర్ల సభ

మెటుపల్లి, ఆగస్టు 23

కరీంనగరం జిల్లా మెటుపల్లి తాలూకా యూనిట్‌లో పనిచేసే సర్వేయర్ల సభ తమ నెల 7 వ తేదీన మెటుపల్లిలో జరిగింది. సభకు 25 గురు సర్వేయర్లు హాజరైనారు. శ్రీ యం. జలీల్ అధ్యక్షత వహించారు. ఆంధ్రప్రదేశ్ ఎన్. జి. ఓ.ల అసోసియేషన్ సర్వేయర్ల బ్రాంచి సహాయ కార్యదర్శి యూనిట్ ప్రధానకార్యదర్శి శ్రీ సి. తె. నంబియార్ గత కార్యకలాపాలను వివరిస్తూ ఉపన్యసించారు. తరువాత సర్వేయర్ల కష్టాలను వివరిస్తూ, వాటి నివారణకు త్వరిత గతిని చర్యలను అర్థిస్తూ అసిస్టెంట్ డైరెక్టర్ 3 వ సర్వేపార్టీ (హైద్రాబాద్‌కి) మైత్తము యూనిట్‌లోని సర్వేయర్లంతా వ్యక్తిగత విజ్ఞప్తి పత్రాలను ఆగస్టు 15 లోగా పంపవలసినని నిర్ణయించారు.

తరువాత శ్రీ గణేశ్ అధ్యక్షులుగా, శ్రీ మహబూబ్ హుసేన్ ఉపాధ్యక్షులుగా, శ్రీ సి. తె. కృష్ణ నంబియార్ ప్రధాన కార్యదర్శిగా,శ్రీ పి, శివయ్య సహాయకార్యదర్శిగా శ్రీ ఆర్, రాజయ్య కోశాధికారిగాను, నలుగురు సలహా సభ్యులుగా నూతనకార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సంవత్సరానికి శ్రీ వై. వెంకటరత్నం, శ్రీ పి. రాజారెడ్డి ఆడిటర్లుగా ఎన్నికైనారు.

బోగోలులో ఉర్దూ పాఠశాలను విజ్ఞప్తి

బోగోలు, ఆగస్టు 22

నెల్లూరుజిల్లా, కావలి తాలూకా, బోగోలు గ్రామంలో పంచాయతీ సమితి ఎలిమెంటరీ పాఠశాల లోకలుపంపు సర్వంలో నున్న ఉర్దూ సెక్షను పాఠశాల తనికీకి ఉర్దూ డిప్యూటీ యిన్స్పెక్టరు వచ్చిన సందర్భములో, 10 వ తేదీన బోగోలు గ్రామ ముస్లిం ముఖ్యులు వారిని కలుసుకొని ఒక మహాజరును సమర్పించారు. వారికి యిచ్చిన మహాజరులాగానే నెల్లూరుజిల్లా విద్యాశాఖాధికారికి, కావలి సమితి బి. డి. ఓ. కునుపంపుకొన్నారు.

బోగోలు గ్రామంలో సుమారు 600 కుటుంబాలు వారు నివసిస్తున్నారని సుమారు 22 సంవత్సరములనుండి పంచాయతీ సమితి ఎలిమెంటరీ పాఠశాలకు సంబంధించి లోకల్ పంపు సర్వంలో ఉర్దూ సెక్షను ఒకటి పెట్టబడియున్నదనీ, ఈ కాలంలో ముస్లిముల బాలబాలికల సంఖ్య పెరిగినదని ముగ్గురు ఉపాధ్యాయులకు సరిపోయే పిల్లలున్నారనీ, కాబట్టి ఉర్దూ స్కూలును విడిగా పెట్టవల్సియిత్తే ముహమ్మదీయ బాలబాలికలకు ఉర్దూ, తెలుగు భాష అభివృద్ధి కాగలదని కోరారు.

న్యూ బుస్తానం కావాలసియున్న పెద్దలు తెలిపారు. తన శక్తికొలది సహాయం చేస్తానని, జిల్లా విద్యాశాఖాధికారి దృష్టికి తెచ్చి, కోర్చుతానని మీరు మీ సమితి బి.డి.వోకు చెప్పి చేయించుకోమని కోరారు.

అప్పటి తప్పుడే రాయబార వర్గం వారు బహుసంవత్సరములవరకు పాఠశాలకు ఉచితంగా అద్దె లేకుండా యిస్తామన్నారు. ఇన్‌స్పెక్టర్ ఆ తరువాత చూచారు కూడా.

(వి.వి)

హైలాం కార్మిక సంఘ వార్షికోత్సవం

హైద్రాబాదు, ఆగస్టు 24

స్థానిక హైలాం ఫ్యాక్టరీ కార్మికులసంఘ వార్షికసభఆగస్టు 16వతేదీన సికింద్రాబాదులో జరిగింది. సంఘ ప్రధానకార్యదర్శి శ్రీ జానీ భాన్ సభికులకు స్వాగతం చెప్పారు.

ఫ్యాక్టరీ మేనేజరు శ్రీగద్దుమాస్టరు సభను ప్రారంభించారు మేనేజిమెంటుకు,కార్మికులకు మధ్య ఏర్పడిన సత్సంబంధాలను ప్రశంసించి ఉత్పత్తి అధికం చెయ్యాలనీ, క్రమశిక్షణను పెంపొందించుకోవాలనీ చెప్పాడు. కాంటీన్, కార్మికులకు సహకార స్టోర్సు పెట్టాలనీ, కిరోసిన్ నూనె, కాస్త తిలాలని మిత్రం ఫ్యాక్టరీ మేనేజిమెంటు ఆదనంగా రు. 20,000 అప్పు యిచ్చిందనీ తెలియజేశారు. సంఘాధ్యక్షులు శ్రీ సత్యనారాయణరెడ్డి చేస్తున్న సేవని ప్రశంసించారు.

సుప్రీంకోర్టు బోనస్ తీర్పునుండి మూడు క్లాజులను ఎత్తివేయడంద్వారా, బోనసు విషయంలో తీవ్ర పరిస్థితిని సృష్టించిందని సంఘాధ్యక్షుడు శ్రీ సత్యనారాయణరెడ్డి చెప్పాడు. కార్మికుల హక్కుల రక్షణకు ప్రభుత్వం బోనసు చట్టంలో అవసరమైన సవరణలను వెంటనే చేర్చాలని విజ్ఞప్తి చేశారు.

ధరలు విపరీతంగా పెరిగిపోతున్నదృష్ట్యా కార్మికుల వేతనాలను పునర్నిర్ణయించవలసిందిగా మేనేజిమెంటును యూనియన్ అడగవలసిన సమయంవచ్చిందనీ, మేనేజిమెంటు యీ విషయంలో యూనియన్‌తో ఒప్పందం చేసుకుంటుందనే ఆశాభావం వ్యక్తంచేశారు.

సహకారస్టోర్సుకు అప్పు యిచ్చినందుకు మేనేజిమెంటును అభినందించారు.

యూనియన్ నిర్వహించిన, నిర్వహించవలసి వున్న కార్యకలాపాల నివేదికను ఉపప్రధాన కార్యదర్శి శ్రీ కె. వి. నాయర్ ప్రవేశపెట్టారు.

అధ్యక్షత వహిస్తారు.

డివిజనల్ ఇంజనీరు శ్రీ టి, సుబ్రహ్మణ్యం సభను ప్రారంభిస్తారు.

శ్రీ జ్వాదీ లక్ష్మయ్యనాయుడు, సర్కిల్ కార్యదర్శులు శ్రీ సి. సూర్యనారాయణ, శ్రీ బి. సుబ్బారావు, శ్రీ పి. పితలమూర్తి, శ్రీ ఎ. శ్రీ. కోమణి ప్రభృతులు ప్రసంగిస్తారు.

పేద కళాకారుల సహాయానికై రు. 5 లక్షలతో ట్రస్ట్

ఏలూరు, ఆగస్టు 23

ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమి అధ్యక్షులు శ్రీ వనల సూర్యనారాయణరావు కానమండలి సభ్యులుగా నియమితులయిన సందర్భమున ఏలూరు త్యాగరాజగానసభ నృత్యధారతి, కళాక్షేత్రం, ప్రదర్శకియేటర్ల ఆధ్వర్యమున జరుపబడిన సన్మానమునకు శ్రీ వల్లూరి జగన్నాథరావుగారు అధ్యక్షత వహించారు, సహధర్మచారిణి శ్రీ కోలా నరసింహారావు మాట్లాడుతూ సంగీత నాటక అకాడమి శ్రీ వనలవారి కృషివల్ల పేద కళాకారులకు జీవన భృతికల్పించుటకు 5 లక్షల రూపాయలతో ఒక ప్రత్యేకమైన ట్రస్టును నిర్మించబడునటం హర్షణీయమన్నారు. ఇందుకు తగు ధన సేకరణకు ఆంధ్ర కళాకారులెల్లరు తమ తమ నైపుణ్యమును ప్రదర్శించి ట్రస్టు ఏర్పాటుకు తోడ్పడగలరన్నారు.

తర్వాత శ్రీ బందా కనకలింగేశ్వరరావు, శ్రీ కె. వి. సుబ్బారావు మాట్లాడారు. నృత్యధారతివారి నృత్యప్రదర్శనలుజరిగాయి.

లాంచీలలో దొంగ రవాణా అయ్యే బియ్యం పట్టివేత

పోలవరం, ఆగస్టు 23

రాజమండ్రి నుండి భద్రాచలం, పెద్దేశ్వరలకు లిల్లు లేకుండా ఆసామీ లేకుండా 3 బస్తాలు గరికల బియ్యం రహస్యంగా అగుచుండగా అధికారులు పట్టుకొన్నారు. దర్యాప్తు చేస్తున్నారు.

బాలకృష్ణా లాంచీని, పోలవరం టు దేవీపట్నం లాంచీని సోదా చేయగా 1 బస్తా బియ్యము దొరికినవి.

పోలవరం, కొండ మొదలు లాంచీని హఠాత్తుగా సోదాచేయగా అందులో 7బస్తాలు బియ్యం దొరికినవి. 7 బస్తాలకు బిల్లులు కలవు. అయితే వాటి నిజానిజాలను పరిశీలిస్తున్నారు. (వి. వి)

గుంతకల్ మిల్లు నూలు, మార్కెట్ ధరకే సప్లయి కావాలి

సర్వరావుపేట సర్కిల్ చేనేత సొసైటీల ప్రతినిధుల సభ డిమాండ్

నరసరావుపేట ఆగస్టు 24

"గుంతకల్లు కో ఆపరేటివ్ నూలు మిల్లులో నెం. 20, 26 నూలు ప్రాథమిక సంఘములు రాష్ట్ర చేనేత సహకార సంఘముద్వారానే కొనవలయునన్న, సహకార శాఖ నిర్బంధం వలననూ, ఆ మిల్లువారు ప్రయివేటు వర్తకులకు యిచ్చే ధరకన్నా రాష్ట్ర సహకార సంఘముద్వారానే హెచ్చుధర గిట్టుబాటు అయ్యేలాగు ఇచ్చుచున్నందువలనూ,చాలా యెక్కువధరకు కొనవలసి వస్తున్నది. ఈ మాంద్యం తరుణంలో ముతక రకముల బట్ట విరుగుడల చాలా కష్టమయినది. అందువల్ల నూలును మార్కెటు ధరలకే సప్లయి చేయాలి, లేదా రాష్ట్ర సంఘముద్వారానే కొనాలన్న నిబంధనను తొలగించాలి ఏదో ఒకటి తక్షణం చేయాలని చేనేత సహకార సంఘముల డైరెక్టరును కోరుతూగుంటూరు జిల్లా నరసరావుపేట చేనేత సొసైటీ ప్రతినిధుల సభలో తీర్మానించారు.

గుంటూరుజిల్లా నరసరావుపేట సర్కిల్ చేనేత సహకార సంఘ ప్రతినిధుల సమావేశం, నరసరావుపేటలో శ్రీ దివ్వెల కాశీరత్నం భవనములో ఇటీవల జరిగింది. సమావేశమునకు శ్రీ వంగర బ్రహ్మయ్య(పేటేరు) అధ్యక్షత వహించారు. శ్రీ గంజి ముసలయ్య (అప్పంపేట) శ్రీ శ్రీకాకొలను మల్లికార్జునరావు (సత్తెనపల్లి) చేనేత సమస్యలమీద ప్రసంగించారు.

తమరికి యీ దిగువ తీర్మానములు చేయటం జరిగినవి:

"రిజర్వు బ్యాంకు అప్పులు చేనేత సహకార సంఘములకు యిచ్చుటకు యిస్తున్నది. వ్యాపారమునకు యేమాత్రంపాలక మగ్గములకు తగినంత పని చూపలేకపోయినవి. కనుక మగ్గానికి రు. 500 చొప్పున రిజర్వు బ్యాంకు నుండి అప్పులు మంజూరుచేయాలని ప్రభుత్వమును కోరుతూ తీర్మానం చేయవలయినది."

"ప్రాథమిక చేనేత సహకార సంఘములలో తయారయ్యే బట్టలకు విడిగా 0% లాభం వేయాలనే నిబంధన బట్ట మిషవలంబించాలా అటుంకమగా తయారయినవి గనుక, ఆ నిబంధన తొలగించి, నీజమబట్ట యెంత లాభం వేయాలనే విషయం ఆయా సంఘ డైరెక్టర్ల బోర్డుకే వదలివేయాలని చేనేత సహకార సంఘముల డైరెక్టరును కోరుతూ తీర్మానం చేయబడినది."

తరువాత నరసరావుపేట సర్కిల్ చేనేత సహకారసంఘాల అధ్యక్షుల యూనియన్ యాక్టివ్‌గా పనిచేయాలని నిర్ణయించుకొని. యూనియన్ కార్యకలాపాలు జరుపుటకు నూతన కార్యవర్గమును, అధ్యక్ష కార్యదర్శులతో సహా 9 మందిని ఎన్నుకొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద ఫార్మసీల సంఘం సర్వసభ్య సమావేశములో కేంద్ర ప్రభుత్వమువారు ఏర్పాటు చేయవలసిన సెంట్రల్ ఎక్సైజ్ ప్రాంతీయ సలహా సంఘమునకు ప్రతినిధిగా డాక్టర్ కంభంపెట్టు విష్ణువర్ధనరావును ఎన్నుకొనవలసినది.

పల్నాడు తాలూకా మార్క్సిస్టు కమ్యూనిస్టుకమిటీ కార్యదర్శి

శ్రీ కోలాసుబ్బారెడ్డికి బహిరంగలేఖ

పల్నాడుతాలూకా యువజనసంఘ కార్యదర్శి శ్రీ కోలా సత్యనారాయణరెడ్డిచే

అన్నా!

నడికూడె గ్రామ సంఘటనలపై ది. 23-7-66 వ తేదీ జనశక్తిలో ప్రకటించిన నీ లేఖను, ది. 26-7-66 జనశక్తిలో వచ్చిన మీజిల్లా కమిటీ తీరానమును చూచి నీ రాజకీయాలు ఎంత దిగజారాయో అని చింతిస్తున్నాను. రాజకీయ సిద్ధాంత విభేదాల వల్ల కమ్యూనిస్టు పార్టీలో చీలికలు వచ్చాయని ఆ దృష్టితోనే నీవు మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీలోనికి వెళ్ళిపోవటాన్ని నేను యిదివరలో అనుకుంటూ వుండేవాణ్ణి. కాని నేటికైనా స్పష్టంగా నీ నిజరంగు బైట పడుతున్నందుకు సంతోషిస్తున్నాను. నిజంగా లాభయంగా విభేదించితే మీ సిద్ధాంతాలు, కార్యక్రమమే వంచితమనుకుంటే వాటిని గురించి ప్రచారం చేయవచ్చు. ప్రజలను నీ వైపు మళ్ళించుకోవచ్చు. కాని నీకు కావలసింది రాజకీయాలు సిద్ధాంతాలు కానేకావు. నీకు కమ్యూనిస్టు పార్టీమీద, ఆ పార్టీ అగ్రనాయకులు మొదలు క్రిందినాయకుల వరకు ప్రచండంగా శ్రీ సుందరపాటి నాగిరెడ్డి మీద గల్గిన వ్యక్తిగత ద్వేషం, అసూయ, ఈర్ష్యలు తప్ప మరొకటికాదు. అందువల్లనే రాజకీయాలు, సిద్ధాంతాలు వదలివేసి వ్యక్తిగత దూషణలు, తిట్లకు, అబద్ధపు ప్రచారాలకు, ప్రకటనలకు దిగుచున్నావు. ప్రస్తుత నీ కార్యక్రమం కమ్యూనిస్టుపార్టి వ్యతిరేకులు ఎవరూ శ్రీ నాగిరెడ్డికి వ్యతిరేకులు ఎవరూ అని వెతుక్కోవడం, వారు కాంగ్రెసు వాడు కానీండి, రౌడీలు కానీండి, క్రాంగుడోతులు కానీండి వారందరినీ దీవద్దకు చేర్చుకొని వారందరికీ మీ పార్టీ ముద్రవేసేయటమే లేక సానుభూతిపరులని చెప్పుకొనే వారి అక్రమాలన్నింటినీ బలపర్చుకుంటూ నీ వెంట వుంచుకొనడమే ధ్యేయంగా పెట్టుకున్నావు. ఆ దర్యలను కప్పిపుచ్చుకోడానికే యితరుల మీద రౌడీలని క్రాంగుడోతులని వగైరా వగైరా బిరుదు మోపుచున్నావు. వాటి పర్యవసానమే జనశక్తి ప్రకటనబురూపా.

నాగిరెడ్డిపై అభాంగాలు

నీ లేఖలో శ్రీ నాగిరెడ్డిగార్కి ఒక రౌడీ ముఠా వున్నట్లు వారు బాగా ఆభాయిత్యాలు చేస్తున్నట్లు వారిని "బాలాబందిపోటీలవైన" గురజాల సర్కిల్ యిన్‌స్పెక్టర్, దాచేపల్లి సబ్ యిన్‌స్పెక్టరుగార్లు అరికడుతూవుండే వారిపై శ్రీ నాగిరెడ్డిగారు తప్పుడు ప్రకటనలు చేస్తున్నట్లు కొన్ని సమస్యలు వేస్తూ వ్రాశారు. అది ఎంతవరకు వాస్తవమో ఈ దిగువ నివయ

ధర్మతేజను అరెస్టుచేయాలని లోక్‌సభలో ప్రతిపక్ష సభ్యుల డిమాండ్

న్యూఢిల్లీ, ఆగస్టు 24

జయంతి షిప్పింగ్ కంపెనీ అధిపతి డా॥ ధర్మ తేజను అరెస్టు చేసేందుకుగాని, విచారించి శిక్షించేందుకు గాని, ప్రభుత్వం వ్యతిరేకం కాదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు లోక్‌సభలో అన్నారు.

'జయంతి షిప్పింగ్ కంపెనీ వ్యవహారాలను తక్కదిద్దటంలో ఎవరూ హద్దుమీద వత్తిడి తీసికొని రాజాలరు. న్యాయం జరగకుండా అడ్డుకొనలేరు' అని ఆమె అన్నారు.

జయంతి షిప్పింగ్ కంపెనీని ప్రభుత్వం స్వాధీనం చేసుకునేందుకు అవకాశం కల్పిస్తూ ప్రవేశపెట్టిన బిల్లుపై చర్చ జరుగుతున్న సందర్భంగా ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ లోక్యం కల్పించుకొని పై విధంగా చెప్పారు.

అంతకుముందు యస్.యస్. పి సభ్యులు డా. రామమనోహర్‌లోహియా మాట్లాడుతూ, ప్రభుత్వం డా. ధర్మతేజను అరెస్టుచేసి, కేసు పెట్టాలని డిమాండ్ చేశారు.

జపాన్ కంపెనీ వద్దనుండి తీసుకొన్న రుణాన్ని జయంతి షిప్పింగ్ కంపెనీ చెల్లింపనందుకు, పోర్టరీలు చేసినందుకు, జయంతి షిప్పింగ్ కార్పొరేషన్ నౌకలను కొనుగోలు చేసినప్పుడు 20 నుండి 30 లక్షల వరకు కమీషన్ తీసికొన్నందుకు ఇంకా అనేక కారణాలపై శ్రీధర్మతేజను అరెస్టు చేసేందుకు అవకాశమున్నదని శ్రీ లోహియా పేర్కొనారు.

శ్రీ ధర్మతేజ చేసిన ఈ నేరాలను, యింకా మిగిలిన తప్పులను ఆధారంచేసుకొని కేసులు పెట్టినట్లయితే, శ్రీ ధర్మతేజకు 200 సంవత్సరాలకైనా శిక్షపడవచ్చునని అన్నారు.

ఆ కంపెనీ డైరెక్టర్లు శ్రీ గౌతమ్ థెగార్, లాల్‌జీ మల్హోత్రా ప్రధానికి బంధువులైనందున, జయంతి షిప్పింగ్ వ్యవహారాలలో ప్రధాని అతి జాగరూకతతో వ్యవహరించాలని డా. లోహియా అన్నారు.

శ్రీ ధర్మతేజను అరెస్టు చేయిస్తారా లేదా అనే విషయంపై ప్రధాని నిజాయితీని ప్రజలు న్యాయ నిర్ణయం చేస్తారని ఆయన అన్నారు.

కేంద్ర రైల్వే మంత్రి శ్రీ యస్. కె. పాటిల్ పాయింట్ ఆఫ్ ఆర్డర్‌ను లేవదీస్తూ శ్రీ ధర్మతేజను అరెస్టుచేయక పోవటం జరిగితే, అతను ప్రధానికి బంధువైన కారణంగానేఅనే అనుమానాన్ని కల్గించే నుత్సర్ ఖుద్దితో శ్రీ లోహియా మాట్లాడుతున్నారన్నారు. శ్రీ లోహియా మాటలను రికార్డు నుండి తొలగించాలని చెప్పారు.

శ్రీ పాటిల్‌తో పాటు పెక్కు మంది కాంగ్రెస్ సభ్యులు ఆగ్రహావేశాలతో శ్రీ లోహియా మాటలను రికార్డు నుండి తొలగించాలని కేకలు వేశారు.

డిప్యూటీ స్పీకర్ శ్రీ కృష్ణమూర్తిరావు, డా. లోహియా శ్రీ ధర్మతేజపైద చర్యలు గైకొనవలసిందిగా చెప్పారు." అని అన్నారు

కాంగ్రెస్ సభ్యులు లేదు లేదు అని కేకలు వేశారు.

డిప్యూటీ స్పీకర్. రికార్డులను తెప్పించి పరిశీలిస్తాను. అభ్యంతరకరమైన మాట లేవైనా వుంటే, వాటిని తొలగించేటట్లు చూస్తాను.

శ్రీ లోహియా తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ, శ్రీ ధర్మతేజ వద్దనున్న సిపులన్నీ అటు ప్రభుత్వం ఇచ్చిన అప్పుతో లేక నౌకలను కార్పొరేషన్‌కు కొనినప్పుడు తీసుకొన్న కమీషన్‌లు, తప్ప నేరుగాదు అని అన్నారు.

తాష్కెంట్ చర్చల సందర్భంగా లాల్ బహదూర్‌శాస్త్రి తాష్కెంట్‌లో ఉన్నప్పుడు శ్రీ ధర్మతేజకూడా అక్కడే వున్నాడని, శ్రీ ధర్మతేజ కార్యకలాపాలపై పూర్తి దర్యాప్తు జరపాలని శ్రీ లోహియా డిమాండ్ చేశారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి జోక్యం కల్పించుకొని డా. లోహియా చాల అనవసరమైన విషయాలు మాట్లాడారని అన్నారు. జయంతి షిప్పింగ్ కంపెనీ డైరెక్టర్లలో ఇద్దరు తన బంధువులుగా డా. లోహియా పేర్కొన్నారు. నిజానికి వారిలో ఒకరే తన బంధువని. ఆ ఒకరితో కూడా ఆ తరువాత ఇప్పుడు బంధుత్వం ఏమీ లేదని అన్నారు.

శ్రీ ధర్మతేజను అరెస్టుచేసే విషయం కేసులుపెట్టే విషయం రవాణా మంత్రిత్వశాఖ ఆలోచించగలదని ఆమె అన్నారు. ఇప్పటికే శ్రీ ధర్మతేజ మీద కొన్ని సివిల్, క్రిమినల్ దర్యాప్తు గైకొనేందుకు ప్రయత్నాలు జరుపుతున్నాయని ఆమె చెప్పారు.

జనసంఘ్‌సభ్యులు శ్రీ యు. యం. త్రివేది మాట్లాడుతూ ప్రజా ధనాన్ని జయంతి షిప్పింగ్ కంపెనీకి కట్టబెట్టేందుకు ప్రభుత్వం తొందరపాటుగా, అసాధారణ పద్ధతులను అవలంబించిందని అన్నారు.

నేడు లోక్‌సభలో ప్రవేశపెట్టిన బిల్లు వల్ల జయంతి షిప్పింగ్ కంపెనీ మేనేజిమెంటును పరిమితకాలానికి మాత్రమే ప్రభుత్వస్వాధీనం అవుతోంది.

శ్రీ కృష్ణ మీనన్‌కు అడ్డు తగులుతానని శ్రీ శాంతిలాల్ షా

బొంబాయి, ఆగస్టు 24

ఉత్తర బొంబాయిలోని యే నియోజకవర్గం నుంచీ మాజీ రక్షణ మంత్రి శ్రీ కృష్ణమేనన్ ఎన్నిక కావటానికి వీలులేకుండా తాను ప్రత్యక్షంగా అడ్డుతగులగలనని మహారాష్ట్ర ప్రకాశోద్యమశాఖ మంత్రి శ్రీ శాంతిలాల్ షా నేడిక్కడ ప్రకటించారు.

తాను శాసన సభా నియోజక వర్గానికి పోటీ చేయాలా లేక పార్లమెంటరీ నియోజకవర్గానికి పోటీ చేయాలా అన్న విషయాన్ని వచ్చే నవంబరులో నిర్ణయించుకొనగలనని శ్రీ శాంతిలాల్ షా పత్రికా విలేకరులకు తెలిపారు.

నదీజలాల వివాదంపై రాజ్యసభలో చర్చ

సభ్యుల ఆందోళన

న్యూఢిల్లీ, ఆగస్టు 24

రాష్ట్రాలమధ్య నదీజలాలవివాదాన్ని పొడిగిస్తున్నందుకు నేడు రాజ్యసభలో పలువురు సభ్యులు తీవ్ర ఆందోళనను వ్యక్త పరిచారు.

నదీ జలాల వివాద పరిష్కారానికి కాలపరిమితిని ఎందుకు నిర్ణయించరూపని ప్రశ్నించారు.

నదీజలాల వివాదాన్ని రాజకీయదృష్టితో కాక రాజ్యాంగంలో నిర్దేశించినట్లుగా వివాదాన్ని మధ్యవర్తి తీర్పుకు పంపే అవకాశమేమైనా వున్నదా అని నామినేటెడ్ సభ్యులు శ్రీ గాడ్గిల్ ప్రశ్నించారు.

మధ్యవర్తితీర్పుకు పంపేదానికన్న ఉభయులకు ఆమోదయోగ్యమయిన పరిష్కారానికి కృషిచేయటం ప్రభుత్వ విధానమని నీటిపారుదల, విద్యుత్తు శాఖామంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అహ్మద్ తెలిపారు.

నదీజలాల వివాదాన్ని మధ్యవర్తి తీర్పుకు పంపేటట్లయితే, ఆయా ప్రాంతాలలోని అభివృద్ధికార్యక్రమాలు నిలిచిపోతాయని, రాజ్యాంగంలోవున్న మధ్యవర్తి తీర్పు అంశాన్ని, ఆమోద యోగ్యమయిన పరిష్కారంసాధ్యం కనంలోమాత్రమేవినియోగించాలని అన్నారు.

మామూలుపద్ధతిలో ఎన్నిక ఏర్పాటుకు శ్రీకామరాజ్ సమ్మతి

ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల సంఘ వ్యవహారంలో కొత్త పరిణామం

న్యూఢిల్లీ, ఆగస్టు 24

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల సంఘంలోని 11 వ స్థానానికి యథావిధిగాఎన్నిక జరపడానికి కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజ్ నాడార్ అంగీకరించారని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి నేడిక్కడ ప్రకటించారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి నేను రెండవసారి శ్రీ కామరాజ్‌ను కలుసుకొన్న విమ్మట ఈ ప్రకటన చేశారు:

పి. సి. సి. సభ్యుల పట్టికను గురించి శ్రీ సంజీవరెడ్డి వర్గం చేసిన ఫిర్యాదులను ఎ. ఐ. సి. సి. పరిశీలించిన విమ్మట, ఎన్నిక తేదీని నిర్ణయిస్తారని తెలుస్తున్నది.

ఎన్నిక జరగాలా, లేదా నేను సూచించే అభ్యర్థిని అంగీకరించాలి అని ముఖ్యమంత్రి నాపించారని, ఈ రెండు పద్ధతులు శ్రీ సంజీవరెడ్డి, శ్రీ సంజీవయ్యలు అభ్యంతరం తెలిపారని ఉభయ పక్షాలకు ఆమోదకరమైన వ్యక్తిని శ్రీ కామరాజ్ సూచించాలని వారిద్దరు కోరారని తెలుస్తోంది.

రుణ తీర్మానానికి వాయిదా అవసరం

లోక్ సభలో ఆర్థికమంత్రి

న్యూఢిల్లీ, ఆగస్టు 25

అంతర్జాతీయంగా తాను చెల్లించవలసిన రుణాలకు కొంత వ్యవధి దొరకగా భారత దేశానికి అవసరమేకాని, పరపతి నిలుపుకొనేందుకు రుణాలు తీర్చుకుంటూపోవాలనే మాత్రమేకాదు. అని ఆర్థికమంత్రి నేడు లోక్ సభలో చెప్పెను.

ఇటీవల తాను యూరపు వెళ్ళినపుడు రుణ తీర్మానాలకు వ్యవధి యివ్వాలనేది చర్చించినా మన నిశ్చయమంటూ చెప్పి వారి నెత్తికి ఎత్తలేము ఒప్పందాలను భగ్నమూ చేయలేము" అన్నారు.

ఈ ఏడాది జూలై ఆఖరు వరకు భారత దేశం 6507 కోట్ల రూపాయలను మూడు వేరు వేరు పద్దులక్రింద రుణం తీసుకున్నదని ఆర్థికమంత్రి చెప్పెను.

శ్రీ కె. ఎన్. తివారీ ప్రశ్నకు సమాధానం చెప్పే సందర్భంలో ప్రణాళికా మంత్రి శ్రీ అశోక్ మెహతా జోక్యంకల్గించుకొనితాను అమెరికా పర్యటనకు వెళ్ళబోవడం ప్రపంచ బ్యాంకు అంతర్జాతీయద్రవ్యనిధి సంస్థల అధికారులతో సమావేశంజరపడానికి కాదన్నారు. ఈ రెండు సంస్థల వార్షిక సమావేశాలకు హాజరయ్యే నిమిత్తం ఆర్థికమంత్రి చామింగ్‌టన్ యాత్రచేస్తారన్నారు. ఈ సందర్భంలో సహజంగానే ఆయన ఆసంస్థల అధికారులతో చర్చలుజరుపుతారన్నారు.

శ్రీ అశోక్ మెహతా ప్రపంచ బ్యాంకు అధికారులతో చర్చలు జరుపగలరన్న పత్రికా వార్తను తివారీ ప్రణాళికా మంత్రి దృష్టికి తెచ్చారు. ఈ వార్త పూర్తిగా నిరాధారమైనదని శ్రీ మెహతా అన్నారు.

వడ్డీ చెల్లింపు విషయంలో భారత దేశం నేటివరకూ తన బాధ్యతలనుసక్రమంగా నిర్వర్తించిందని ఆర్థిక మంత్రి చెప్పారు. వడ్డీపై మారిటోరియంప్రకటించే సమస్యేలేదన్నారు.

భారత దేశానికి విదేశాల్లో అప్పుల పరపతి బాగా వుందని అన్నారు.

చంద్రుని దిశగా కొత్త ఉపగ్రహ ప్రయోగం

మాస్కో, ఆగస్టు 24

సోవియట్ యూనియన్ నేడు చంద్రమండలం దిశగా కొత్త ఉపగ్రహాన్ని ప్రయోగించింది. దీని పేరు లూనా-11. దీని బరువు 1640 కిలోగ్రాములనిటాస్ ప్రకటించింది.

సైగాన్ ముఠాకు భారత్ ట్రక్కులు

లోక్‌సభలోసభ్యుల ఆక్షేపణ

న్యూఢిల్లీ, ఆగస్టు 24

దక్షిణవియత్నామ్‌లో యుద్ధానికి రక్షణ మంత్రిత్వశాఖ తయారుచేస్తున్న "శక్తిమాన్ ట్రక్కులను" సరఫరా చేస్తున్నదా అని కమ్యూనిస్టు సభ్యులు శ్రీ ఇంద్రజిత్‌గుప్తా అడిగిన ప్రశ్నకు వాణిజ్య మంత్రి మహమ్మదాయిషా 'లేదని సమాధానమిచ్చారు. ఈ సమస్యపై సభలో అరగంటసేపు చర్చ జరిగింది. దక్షిణవియత్నామ్‌కు మామూలువాణిజ్య సరళిలో సాలీనా కొన్ని మెర్సిడెస్-బెంజ్ ట్రక్కులు, ఇనుము, ఉక్కు, విద్యుత్ పరికరాలు సరఫరా అవుతున్నవని శ్రీ మహమ్మదాయిషా అన్నారు.

రుణ తీర్మానానికి వాయిదా అవసరం

లోక్ సభలో ఆర్థికమంత్రి

న్యూఢిల్లీ, ఆగస్టు 25

అంతర్జాతీయంగా తాను చెల్లించవలసిన రుణాలకు కొంత వ్యవధి దొరకగా భారత దేశానికి అవసరమేకాని, పరపతి నిలుపుకొనేందుకు రుణాలు తీర్చుకుంటూపోవాలనే మాత్రమేకాదు. అని ఆర్థికమంత్రి నేడు లోక్ సభలో చెప్పెను.

ఇటీవల తాను యూరపు వెళ్ళినపుడు రుణ తీర్మానాలకు వ్యవధి యివ్వాలనేది చర్చించినా మన నిశ్చయమంటూ చెప్పి వారి నెత్తికి ఎత్తలేము ఒప్పందాలను భగ్నమూ చేయలేము" అన్నారు.

ఈ ఏడాది జూలై ఆఖరు వరకు భారత దేశం 6507 కోట్ల రూపాయలను మూడు వేరు వేరు పద్దులక్రింద రుణం తీసుకున్నదని ఆర్థికమంత్రి చెప్పెను.

శ్రీ కె. ఎన్. తివారీ ప్రశ్నకు సమాధానం చెప్పే సందర్భంలో ప్రణాళికా మంత్రి శ్రీ అశోక్ మెహతా జోక్యంకల్గించుకొనితాను అమెరికా పర్యటనకు వెళ్ళబోవడం ప్రపంచ బ్యాంకు అంతర్జాతీయద్రవ్యనిధి సంస్థల అధికారులతో సమావేశంజరపడానికి కాదన్నారు. ఈ రెండు సంస్థల వార్షిక సమావేశాలకు హాజరయ్యే నిమిత్తం ఆర్థికమంత్రి చామింగ్‌టన్ యాత్రచేస్తారన్నారు. ఈ సందర్భంలో సహజంగానే ఆయన ఆసంస్థల అధికారులతో చర్చలుజరుపుతారన్నారు.

శ్రీ అశోక్ మెహతా ప్రపంచ బ్యాంకు అధికారులతో చర్చలు జరుపగలరన్న పత్రికా వార్తను తివారీ ప్రణాళికా మంత్రి దృష్టికి తెచ్చారు. ఈ వార్త పూర్తిగా నిరాధారమైనదని శ్రీ మెహతా అన్నారు.

వడ్డీ చెల్లింపు విషయంలో భారత దేశం నేటివరకూ తన బాధ్యతలనుసక్రమంగా నిర్వర్తించిందని ఆర్థిక మంత్రి చెప్పారు. వడ్డీపై మారిటోరియంప్రకటించే సమస్యేలేదన్నారు.

భారత దేశానికి విదేశాల్లో అప్పుల పరపతి బాగా వుందని అన్నారు.

అవినీతిపరులకు ప్రభుత్వ రక్షణ

పంజాబ్‌లో పరిస్థితిపై లోక్‌సభలో ప్రతిపక్ష సభ్యుల విమర్శ

న్యూఢిల్లీ, ఆగస్టు 24

పంజాబ్‌లో అవినీతిపరులైన మంత్రులకు, అధికారులకు, దొంగ వ్యాపారులకు ప్రభుత్వం స్వార్థ దృష్టితో రక్షణ కల్పిస్తున్నదని నేడులోక్‌సభలో పలువురు సభ్యులు విమర్శించారు.

కాంగ్రెసుకు ఎన్నికల నిధులు ఎక్కడతగ్గిపోతాయోనన్న భయంతో కేంద్ర ప్రభుత్వం పంజాబులోని సంఘ విద్రోహ శక్తులపై తీవ్ర చర్యలు తీసుకోవడ్డని, గవర్నర్ శ్రీ ధర్మవీరపై వత్తిడి తెచ్చిన మాట అబద్ధమా అని శ్రీ హెచ్. వి. కామత్ అడిగారు.

అలాంటిదేమీ జరగలేదని కేంద్ర హోమ్ మంత్రి శ్రీ నందా జవాబిచ్చారు.

దాస్ కమీషన్ చే దోషులుగా పరిగణింపబడిన మంత్రులకు, అధికారులకు ప్రభుత్వం రక్షణ కల్పించడంలేదా అని పలువురు ప్రతిపక్ష సభ్యులు అడిగిన ప్రశ్నలకు "లేదు"ని హోమ్‌శాఖ సహాయ మంత్రి శ్రీ జైసుఖలాల్ హాథీ సమాధానమిచ్చారు.

దాస్ కమీషన్ విచారణ గురించి అప్పటి పంజాబ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రవాణా శాఖ కార్యదర్శి విషయం ఏమి చేశారన్న ప్రశ్నకు, మంత్రి సమాధానమిస్తూ ప్రధాన కార్యదర్శిని బదిలీ చేశారని, రవాణా శాఖ కార్యదర్శి విషయం ఏమైందో తెలియదని సెలవిచ్చారు.

భారత అమెచ్యూర్ ఎథ్లెటిక్ ఫెడరేషన్ ఆర్డినెన్స్ ఒకటి, రెండవ తేదీల్లో ఢిల్లీలో సమావేశమవుతుంది.

4 అమెరికా విమానాల కూల్చివేత

హాంగ్‌కాంగ్, ఆగస్టు 24

ఉత్తర వియత్నాం సైన్యం నిన్న ఉదయం తమ భూభాగంపైకి వచ్చిన 4 విమానాలను నేలకూల్చింది.

వీటిలో మూడు క్యాంగ్‌నిన్ రాష్ట్రంలోనూ నాలుగోది హాబాక్ రాష్ట్రంలోనూ కూలిపోయాయి.

పాలకొల్లులో దొంగబంగారం పట్టివేత

రాజమండ్రి, ఆగస్టు 23

రాజమండ్రి అసిస్టెంటు కలక్టర్ సెంట్రల్ ఎక్సైజు శ్రీ కె. వెంకటేశ్వరరావు ఆదేశాను సారం డిప్యూటీ సూపరింటెండెంటు శ్రీ సి. ఎస్. చౌదరిఇతర సిబ్బంది మొన్న పాలకొల్లులోని కొన్ని ఇండ్లను, షాపులను సోదా చేసి 29,000 రూపాయల విలువైన 2100 గ్రాముల బంగారాన్ని, బంగారు నగలను పట్టుకున్నారు. రక్షణ నిబంధనల ప్రకారం వారి అకౌంట్లు, రికార్డులు సరిగా లేవని స్వాధీనం చేసుకున్నారు. (ఏ. పి.)

పదవీ విరమణకు ఉథాంట్ నిర్ణయం

బరాస, ఆగస్టు 24,

బరాస కార్యదర్శి ఉథాంట్ తమ పదవీ కాలపరిమితి అనంతరం కార్యదర్శి పదవికి రాజీనామా ఇచ్చివ్యయరానికే నిశ్చయించినట్లు నమ్మకంగా తెలుస్తోంది.

భద్రతా సంఘ సభ్యులు ఆయన వెళ్లిపోవడానికి ఇష్టపడకపోవడం లేదు. కాని, ఆయనను వాడుకుయిదేళ్ళూ పొడగలిగేట్లు చేయగలుగుతారని ఎవ్వరూ అనుకోవడంలేదు.

భద్రతాసంఘ సభ్యులు సహకరించడానికి సంసిద్ధత బాగానంటే సహా అయితే ఆయన మరో మాటకూడా వుండడానికి ఒప్పుకుంటారేమో నన్నారు.

సెప్టెంబరు 1 వ తేదీ రాత్రి తొమ్మిదిన్నరకు (భారత కాలమానం) ఉథాంట్ విషయమై పరిస్థితి ఏమిటో అధికారయుతంగా ప్రకటించబడగలదని బరాస అధికారి ఒకరు చెప్పారు.

వియత్నాం సమస్యమీదనేగాక ఇంకా అనేక సమస్యలు వచ్చినప్పుడు తనపాత్ర లేకుండా ఆటంక పరుస్తున్నట్లు ఆయన బాధ పడుతున్నారని ఆయనకు సన్నిహితులయిన వారు చెప్తున్నారు. ఆ ఘటన లివియట.

గత సంవత్సరం డొమినికన్ రిపబ్లిక్ వ్యవహారాలలో అమెరికా ఏకపక్షంగా కలిగించుకొంది.

యెమెన్‌లో తిరుగుబాటు అనంతరం ఉద్రిక్తతలను తగ్గించేటందుకు తానుచేసిన ప్రయత్నాలలో ఎవ్వరూ రోధ్యతలేదు.

ట్రైసెస్ తగ్గుతూ ఇరుపక్షాలూ చూపిన మొండితనం; వీటి నాయన పేర్కొన్నారట.

మిహిర్‌సేన్ సాధించిన మరో విజయం

జిబ్రాల్టర్ జలసంధి ఈత

జిబ్రాల్టర్, ఆగస్టు 25

భారతదేశ గజ ఈతగాడు శ్రీ మిహిర్ సేన్, జిబ్రాల్టర్ జలసంధిని నేడు 8 గంటల ఒక నిమిషంలో ఈది మరో మన విజయం సాధించాడు. శ్రీ మిహిర్‌సేన్ మొరాకోతీరం నుండి బయలుదేరి జలసంధిలో ఈత ప్రారంభించి, స్పెయిన్ తీరాన్ని చేరుకొన్నాడు.

ఒక స్టీమర్ పోటులో అయన వెంట వున్నారు.

కలకత్తాలో న్యాయవాదిగావున్న శ్రీ మిహిర్‌సేన్ 42టేళలనే పాక్ జలసంధిని ఈది ప్రపంచ ఖ్యాతికెక్కిన విషయం పాఠకులకు విదితమే.

రాష్ట్రపతి అభినందనసందేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 25

జిబ్రాల్టర్ జలసంధిని రెండవ ఘనవిజయాన్ని సాధించిన భారత గజ ఈతగాడు శ్రీ మిహిర్ సేన్‌ను అభినందిస్తూ రాష్ట్రపతి రాధాకృష్ణ ఆయనకు ఒక సందేశాన్ని పంపించారు.

నూజివీడులో బియ్యం కరువు

నూజివీడు, ఆగస్టు 24

కృష్ణాజిల్లా నూజివీడు పట్టణంలో గత మూడు రోజులనుండి ప్రభుత్వ బియ్యం డిపోలలో బియ్యం దొరకక ప్రజలు నానా యిబ్బందులుపడి గోరి అగుచున్నారు. ఈ డిపోలకు సివిల్ సప్లయి అధికారుల బియ్యం సరఫరా నిలుపుదలచేసినందున ఈ కొరత ఏర్పడింది. ఈ కొరత కారణం విచారించగా డిపోల యజమానులు రికార్డులు మెయిన్‌టెయిన్ చేయడంలో ఎక్కువ అమ్మకాలు చూపించి, బియ్యం దొంగతనంగా ఎక్కువ ధరకు అమ్ముకుంటున్నందున, ప్రభుత్వ నియమ ప్రకారం యిచ్చే కోటాలు చాలడం లేదనీ, అందువల్ల డిపోలకు సరఫరా నిలుపుచేసి, రికార్డులు పరిశీలిస్తున్నామని అధికారులు చెప్పారు. రేపటినుండి మరల డిపోలకు సరుకు సరఫరా చేస్తామన్నారు.

నూజివీడు తాలూకా అసలే కొరత ప్రాంతం. గత సంవత్సరం ఈ తాలూకాలో పంటలు పోయినందున పూర్తిగా దెల్టా ప్రాంతంనుండి వచ్చే ధాన్యంపై ఆధారపడియున్నారు. ప్రజలు జీవిస్తున్నారు. ఈ ధాన్యం ప్రభుత్వం నిర్ణయించిన రేట్లకు రైతులు యివ్వనందుకు మేము సరఫరా చేయలేక పోతున్నామని మిల్లర్లు అంటున్నారు. ప్రభుత్వమైనా ధాన్యం నిల్వదారులనుండి నిర్బంధంగా ధాన్యసేకరణ జరపడంలేదు. నూజివీడులో ప్రభుత్వంపద్దనున్న బియ్యం నిల్వలు షుమారు 3 వేల క్వింటాళ్ళకు మించిలేవు. ఈ పరిస్థితి యీ తాలూకా ప్రజలకు 10, 15 రోజులకు మించిపోయింది. ఇది అయిపోయిన తర్వాత మళ్లీ ఎప్పటికో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అధికారులను అడిగితే బియ్యం కూడా గ్యారంటీ యివ్వడంలేదు.

ఈ పరిస్థితియంలోనే జిల్లాలో వున్న బాలీ రాని బియ్యం నిల్వల నుండి యితర రాష్ట్రాలకు బియ్యం ఎగుమతికి ప్రభుత్వం పూనుకొన్నట్లుగా తెలుస్తోంది. ఇది చాలా దారుణమైన విషయం, మిగులు జిల్లాగా పేరుపొందినకృష్ణాజిల్లాలో నూజివీడు, తిరువూరు, నందిగామ లాంటి పెద్ద తాలూకాల ప్రజలకు తిండి గింజలు లేకుండా చేసి, యితర రాష్ట్రాలకు బియ్యం నిల్వలు తరలించడం ప్రభుత్వ ప్రతిష్టకు పెంచకపోగా, యిక్కడి ప్రజల యడల ప్రభుత్వ బాధ్యతా రాహిత్యతను మాత్రం పెల్లడిస్తుంది.

కాబట్టి ప్రభుత్వం తక్షణమే జోక్యం కల్పించుకొని జిల్లా అవసరాలకు సరిపడా ధాన్యం సేకరించి నిల్వచేసి, మిగిలినది మాత్రమే ఎగుమతి చేయటకు అనుమతించవలసివస్తుంది. (ఏ. పి.)

దక్షిణ వియత్నాంకు సరకుల ఎగుమతి

(1వ పేజీ తరువాయి)

రాగి, రంగులు వేయడానికి పనికివచ్చే రాగిపొడి అడుగుతున్నవన్నారు.

శ్రీ మోహన్ ధారియా: మన రక్షణావసరాలకేగాక కొరతగా వున్నప్పుడు రాగిని దక్షిణవియత్నాంకు ఎగుమతిచేస్తున్నదా? రాగినేఎగుమతి చేస్తున్నారో, లేక రాగి పొడినే ఎగుమతిచేస్తున్నారో స్పష్టీకరించవలసిందిగా డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ భూపేష్‌గుప్తా: భారతదేశం దక్షిణ వియత్నాంకు సరుకులు రవాణా చేయడాన్ని, "వియత్నాంలో అమెరికా యుద్ధానికి భారత దేశం వాస్తవంగా తోడ్పడుతున్నదని" విదేశీయులను నమ్మించడానికి ఉపయోగించుకొంటున్న విషయం ప్రభుత్వానికి తెలుసునా?

ఈసందర్భంలో లేదు లేదు అంటూ కాంగ్రెస్ సభ్యులు కేకలు వేశారు. శ్రీ సి.డి. పాండేకు, శ్రీ భూపేష్‌గుప్తాకు మధ్య తీవ్రమైన వాగ్వివాదం జరిగింది.

శ్రీ భూపేష్ తిరిగి తన ప్రశ్నవేస్తూ ఈ సామాగ్రి వియత్నాంలో అమెరికా యుద్ధయంత్రాంగానికి పరోక్షంగానూ, ప్రత్యక్షంగానూ తోడ్పడంలేదా? ఇది జెనీవా ఒప్పందానికి విరుద్ధంకాదా? అని ప్రశ్నించారు.

దీనికి మంత్రి సమాధానం చెబుతూ భారత దేశం ఉభయ వియత్నాంలతో మైత్రి నెరపుతున్నదన్నారు. మనం వియత్నాంలోశాంతి కోరుతున్నాం. హనోయ్‌పై బాంబులదాడి ఆగాలంటున్నాం" అని భారత ప్రధాని పదే పదే ఉద్ఘాటించారన్నారు.

శ్రీ సి. డి. పాండే మాట్లాడుతూ దక్షిణ వియత్నాం ప్రత్యేకించి కమ్యూనిస్టు శక్తితో పోరాడుతున్నదనీ అందువల్ల ఆ దేశంలో వాణిజ్యంపై ఎట్టి ఆంక్షలు పెట్టడాన్ని అన్నారు. దానితో కాంగ్రెస్ సభ్యుడు అర్జున అరోరా శ్రీపాండేపు మర్యాద పడ్డారు.

భారతదేశంలో అమెరికా ప్రచారం

చెస్టర్ బౌల్స్ పంచిన కరపత్రంపై రాజ్యసభలో శ్రీ భూపేష్ గుప్తా నిరసన

న్యూఢిల్లీ, ఆగస్టు 25

కొన్ని అంతర్జాతీయ సమస్యలపై అమెరికా అభిప్రాయాలంటూ న్యూఢిల్లీలోని అమెరికా రాయబారి చెస్టర్ బౌల్స్ పార్లమెంటు సభ్యులకు పంచిన ఒక కరపత్రంపై కమ్యూనిస్టుపక్ష నాయకులు శ్రీ భూపేష్‌గుప్తా నేడు రాజ్యసభలో అభ్యంతరం చెప్పారు. "ఇది నిర్కార్యమైన ప్రచారం. మన అంతర్గత వ్యవహారాల్లో జోక్యం" అని ఆయన అన్నారు.

ఈ విషయంపై సభలో ఒక సావధాన తీర్మానం ప్రవేశపెడుతూ శ్రీ గుప్తా "ఏదేశాల్లో మన రాయబారి ఎవరైనా యిలాంటివని చేస్తే, అదేశాలు దానిని తమ అంతరంగిక వ్యవహారాల్లో జోక్యంగా పరిగణిలవనవా? వియత్నాంలాంటి సమస్యలపై మన దేశంలో ఇలాంటి ప్రచారాన్ని అనుమతింపవచ్చునా" అని ఆయన ప్రశ్నించారు.

యస్. యస్. పి. పక్షనాయకుడు శ్రీ రాజనారాయణ్ మరోసావధాన తీర్మానం తెచ్చారు. అందులో ఆయన బీహార్‌లో దేశ రక్షణ నిబంధనల క్రింద పదలాలి రాజకీయ బందీకర్తలు నిర్బంధంలోవున్న స్థితి గురించి ప్రస్తావించారు.

ఎన్నికలు సమీపిస్తున్నప్పుడ్డా, బారం దరూ పదవులయ్యేవరకూ, జైళ్ల విడుదలయ్యేవరకూ, జైళ్ల విడుదలయ్యేవరకూ తుదిమాసం యిచ్చుకుండా ప్రభుత్వం ఎన్నికల కమిషన్‌ను ఆదేశించాలని ఆయన కోరారు.

శ్రీ లిమాయే వ్యాఖ్యను హక్కుల కమిటీముందు పెట్టుటకే నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 25

ఒక గంటసేపు కార్యనిరతిని గురించి గసగసపడి పదిసరత్వాత సంయుక్త సోషలిస్టు పార్టీ సభ్యుడు శ్రీ మధులిమాయే నిన్న టి రోజున హక్కుల దురతిక్రమణ జరిపారని హక్కుల కమిటీ విచారణకు పంపాలని కోన్న నిర్ణయాన్ని స్పీకర్ హుకుమ్‌సింగ్ నేడు రద్దుపరిచారు.

దేశరక్షణా తమ మాటలను పునఃసంహరించుకొని శ్రీ లిమాయే సంతాపం గనక తెలియపరిస్తే ఈ దశలోనైనా ఆ విషయాన్ని అక్కడితో వదిలెయ్యవలసినదిగా సభను కోరగలనని స్పీకరు అన్నారు.

శ్రీ మధులిమాయే శ్రీ రామమనోహర లోహియాతో సంప్రదించి తాము తమవ్యాఖ్యలను దేశరక్షణగానే ఉపసంహరించుకొన్నామనీ, అక్కడ సంతాప ప్రకటన సమస్యే లేదనీ అన్నారు.

ఉత్తర వియత్నాం పోలెండుల మధ్య సాంస్కృతిక ఒప్పందం

హాంకాంగ్, ఆగస్టు, 24

ఉత్తర వియత్నాం పోలెండుల మధ్య సదరిన ఒక సాంస్కృతిక ఒప్పందంపై నేడు సంతకాలు జరిగినట్టు, ఉత్తర వియత్నాం వార్తాసంస్థ తెలియ జేసింది.

దక్షిణ వియత్నాంకు సరకుల ఎగుమతి

(1వ పేజీ తరువాయి)

రాగి, రంగులు వేయడానికి పనికివచ్చే రాగిపొడి అడుగుతున్నవన్నారు.

శ్రీ మోహన్ ధారియా: మన రక్షణావసరాలకేగాక కొరతగా వున్నప్పుడు రాగిని దక్షిణవియత్నాంకు ఎగుమతిచేస్తున్నదా? రాగినేఎగుమతి చేస్తున్నారో, లేక రాగి పొడినే ఎగుమతిచేస్తున్నారో స్పష్టీకరించవలసిందిగా డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ భూపేష్‌గుప్తా: భారతదేశం దక్షిణ వియత్నాంకు సరుకులు రవాణా చేయడాన్ని, "వియత్నాంలో అమెరికా యుద్ధానికి భారత దేశం వాస్తవంగా తోడ్పడుతున్నదని" విదేశీయులను నమ్మించడానికి ఉపయోగించుకొంటున్న విషయం ప్రభుత్వానికి తెలుసునా?

ఈసందర్భంలో లేదు లేదు అంటూ కాంగ్రెస్ సభ్యులు కేకలు వేశారు. శ్రీ సి.డి. పాండేకు, శ్రీ భూపేష్‌గుప్తాకు మధ్య తీవ్రమైన వాగ్వివాదం జరిగింది.

శ్రీ భూపేష్ తిరిగి తన ప్రశ్నవేస్తూ ఈ సామాగ్రి వియత్నాంలో అమెరికా యుద్ధయంత్రాంగానికి పరోక్షంగానూ, ప్రత్యక్షంగానూ తోడ్పడంలేదా? ఇది జెనీవా ఒప్పందానికి విరుద్ధంకాదా? అని ప్రశ్నించారు.

దీనికి మంత్రి సమాధానం చెబుతూ భ



సామాన్యులకు విజ్ఞాన శాస్త్రం

1. లోకాంతర యానం	— కార్లగిల్లిన్	238	6-00
2. మీకు తెలుసా	— ఇలిన్ & పెగాల్	—	4-00
3. అణుబాంబు ప్రేలుడు ప్రపంచ వ్యాపిత ప్రమాదం	— కూపర్	150	0-50
4. మనకు వినబడని ధ్వనులు	— కుడ్యాట్సేవ్	160	0-50
5. జంతుశాస్త్రం	— వి. వలాయేవ్	350	2-12
6. సోవియట్ యూనియన్‌లో అంటువ్యాధులు అదుపులోనికి తెచ్చుట	— వి. ఫ్రాన్సోవ్	110	0-44

పోస్టేజి అదనం - వ్రతులకు:

విశాలాంధ్ర ప్రచురణాలయం

ఏ బూరు రోడ్డు సెంటర్ - విజయవాడ - 2

విశాలాంధ్ర బుక్‌హౌస్-సుల్తాన్‌బజారు-హైద్రాబాదు.

ADMARK

టెండరు నోటీసు

బాపట్ల తాలూకా పర్చూరు పంచాయతీ తాలూకు ఈ క్రింద వివరించిన పనులు చేయుటకు వీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. పనుల టెండర్లు పంచాయతీ యిన్‌చార్జి ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే ది 5—8—1966 సాయంత్రం 4 గంటలవరకు పంచాయతీ కార్యాలయములో తీసుకొనబడును. అదేరోజు సాయంత్రం 4-30 గంటలకు అప్పటికి హాజరయిన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. టెండరు కండిషనులు, తదితర వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

క్ర. నెం.	పని వివరము	ఎస్టిమేటు మొత్తం	డిపాజిట్టు
1.	పంచాయతీ మార్కెటు షెడ్డుకు నాల్గువైపుల గోడలు నిర్మించుట.	రు. 2000-00	రు. 100-00
2.	రింగ్‌రోడ్డుకు గ్రావెలుతో రిపేరు చేయుట.	1000-00	50-00
3.	వడమర గ్రామాలయం వీధి, బండిలదొడ్డి బజారు, చాకలవారి గళ్ళీ, చెట్టి రోడ్డుకు గ్రావెలుతో రోడ్లు నిర్మాణము చేయుట.	1800-00	90-00
4.	వై. సుబ్బయ్యగారి వీధి, హాస్పిటల్ వెనుక వీధి, యల్. వెంకటేశ్వర్లు కల్వర్టునుండి డి. బుల్లియ్యగారి యింటివరకు గల వీధి, వల్లి చెర్వునుండి జి. పాపయ్యగారి ఇంటి వరకు గల వీధులకు గ్రావెలుతో రోడ్ల నిర్మాణము చేయుట.	900-00	45-00

(సం.) టి. వెంకటేశ్వర్లు

సర్పంచ్ అండ్ యిన్‌చార్జి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,

గ్రామ పంచాయతీ కార్యాలయం, పర్చూరు.

పర్చూరు ది 24-7-66

ఆర్. ఓ. సి. నెం. 70/66 తేది 19—8—66.

టెండరు నోటీసు

గుంటూరుజిల్లా తెనాలి తాలూకా కొల్లూరు గ్రామ పంచాయతీకి ఈ క్రింది చూపిన పనులకుగాను పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే ది 3-9-66 శనివారం సాయంత్రం 5 గం. ల వరకు సీల్డు టెండర్లు తీసుకొనబడును. సకాలంలో వచ్చిన టెండర్లు అదేరోజు సాయంత్రం గం॥ 3-30 లకు హాజరైన టెండరుదార్ల లేక వారి ఏజెంట్ల సమక్షమున తెరువబడును. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

క్ర. నెం.	వివరములు	ఎస్టిమేటు మొత్తం	కట్టవలసిన డిపాజిట్టు
1.	10 ప్రదేశములలోని మంచినీటి బావులకు వళ్లెములు కట్టుట	రు. 1330/-	రు. 70/-
2.	గొల్లపాలెంలో మెయిను రోడ్డుకు రబ్బిషు చేయుట	రు. 1900/-	రు. 95/-
3.	ఆకులవారివీధి మెయింటినన్స్ చేయుట	రు. 1100/-	రు. 55/-
4.	కానూరివారి వీధి ,,	రు. 850/-	రు. 45/-
5.	తల్లవనేనివారి వీధి ,,	రు. 1800/-	రు. 90/-
6.	గొల్లపాలెంలోని మంచినీటి బావికి రిపేర్లు చేయుట	రు. 600/-	రు. 30/-
7.	పంపుల సామాన్లు (Tube well articles) సప్లయి చేయుట	—	రు. 25/-

(సం.) వై. సత్యనారాయణరావు.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,

కొల్లూరు. 19—8—66.

రాష్ట్ర ప్రణాళికా పరిమాణం నిర్ధారణ కాలేదు

శ్రీ చెన్నారెడ్డి ప్రకటన

హైదరాబాదు, ఆగస్టు 23

చతుర్థ ప్రణాళికలో రాష్ట్ర ప్రణాళిక పరిమాణాన్ని ఇంకా నిర్ధారించడం జరగలేదని ఢిల్లీలో జరిగిన జాతీయాభివృద్ధి మండలి సమావేశంలో పాల్గొని వచ్చిన రాష్ట్ర ఆర్థికమంత్రి డాక్టరు చెన్నారెడ్డి నేడిక్కడ పత్రికా విలేకరులకు తెలిపారు.

రాష్ట్ర ప్రణాళికపై పెట్టుబడికి సంబంధించి వినంతవరకు కేంద్రంనుండి త్వరలోనే సమాచారం వస్తుందని అన్నారు.

కేంద్ర తోడ్పాటును యే ప్రాతిపదికపై వసూలు చేయాలనే విషయంపై తుది నిర్ణయం జరగలేదని తెలిపారు.

సక్రమ ధరలకు ఎరువుల సరఫరా

జరగాలని పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీలో డిమాండ్

న్యూఢిల్లీ ఆగస్టు 23

వ్యవసాయదారులకు సరాలంలో సక్రమమైన ధరలకు మేలిరకం విత్తనాలను, ఎరువులను సరఫరా చేయాల్సిన అవసరం ఉన్నదని శ్రీ యస్. యస్. అత్వాల్, మరికొందరు సభ్యులు నేడిక్కడ పార్లమెంటరీ కాంగ్రెస్‌పార్టీ కార్యవర్గ సమావేశంలోనాక్కి చెప్పారు. చిన్నతరహా ట్రాక్టర్లను ఉత్పత్తి చేయాలని ఆయన కోరారు.

దేశంలోని పంటల పరిస్థితిపై కార్యవర్గం సమీక్ష చేసింది.

సెప్టెంబరులో వర్షాలు సక్రమంగా వున్నట్లయితే కరీఫ్‌పంట దెబ్బతినదని ఆహార, వ్యవసాయమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం తెలిపారు.

మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, పంజాబ్, కేరళల్లో ప్రస్తుతం పంటలకు మంచి అవకాశాలున్నాయని, ఆంధ్రలో తగినంత సంతృప్తికరంగా వున్నాయని, మహారాష్ట్ర, ఒరిస్సాలలో సామాన్యంగా వున్నాయని ఆయన తెలిపినట్లు తెలుస్తున్నది.

ఇతర రాష్ట్రాలలోని పరిస్థితి కూడ గత సంవత్సరం కన్నా మెరుగుగా వున్నదని తెలిపారు.

వ్యవసాయ ధరలను నిర్ణయించడానికి రైతుప్రతినిధులతో వ్యవసాయ ధరల కమిషన్‌ను నియమించాలని డాక్టర్ రామ్‌సుభగ్ సింగ్ సూచించారు.

సంకరజాతి విత్తనాల ధర అధికంగా వున్నదని కొంతమంది సభ్యులు తెలిపారు.

యం. పి. లకు కేటాయించిన గృహాలు

అద్దెకిచ్చుకొంటున్నట్లు బారువా ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 24

పార్లమెంటు సభ్యులు తమకు కేటాయించబడిన గృహాలను, పనివాండ్ల నాటాలనూ అద్దెలకు ఇచ్చుకుంటున్నారంటూనే డు లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో పి. ఎస్. పి. సభ్యులు శ్రీ హేంబారువా ప్రస్తావించడంతో కందిరేయల తుట్టను లేపినట్లయింది. సభ్యుల నిరసనల, ప్రతినిరసనలతో సభా భవనం ప్రతిధ్వనించింది.

పార్లమెంటు సభ్యులు కొందరు, సాగిస్తున్న ఈ అవినీతి చర్యను గురించి తాను స్వీకరు. గృహనిర్మాణశాఖ మంత్రుల దృష్టికి తెచ్చినప్పటికీ దీనిని నిరోధించడానికి ఇంతవరకూ ఎట్టి ప్రయత్నమూ జరగలేదని శ్రీ బారువా అన్నారు.

"మనం ప్రజా ప్రతినిధులమని చెప్పుకొంటున్నాం. అయినప్పటికీ మనం ఈ విధంగా దిగజారి పోతేతం దేశానికి మోక్షం లేదు. అని తనను నిరసిస్తున్నవారికి ప్రతి సవాలు చేశాం.

దీనిపై స్పీకరు మాట్లాడుతూ ఈ విషయంలో ఇప్పటికి కొన్ని చర్యలు గైకొన్నామనీ, ఇంకా అక్రమ వినియోగాల గురించి సభ్యులు ఏవైనా నిర్దిష్టమైన ఆరోపణలు చేస్తే ఆ విషయం పరిశీలించడానికి తాను సిద్ధమనని అన్నారు.

విదేశాల నుండి శాకతైలాల దిగుమతి

బొంబాయి, ఆగస్టు 23

వనస్పతి ఉత్పత్తికి ముడిసరుకులైన శాకతైలాలు దేశంలో కొరతగా వున్నందువల్ల విదేశాలనుండి వీటిని దిగుమతి చేసుకొంటున్నట్లు వనస్పతి ఉత్పత్తిదారుల సంఘం ద్వారా తెలుస్తున్నది.

వచ్చే 3, 4 నెలలో అమెరికా నుండి 35 వేల టన్నుల సోయాబీన్ నూనె దిగుమతి అవుతున్నది. మరో 35 వేల టన్నులు దిగుమతి చేసుకోడానికి సంప్రదింపులు జరుగుతున్నవి.

ప్రభుత్వ వ్యాపారసంస్థ సోవియట్ నుండి వేయి టన్నుల సన్‌ఫ్లవర్ నూనె గత నెలలో దిగుమతి చేసింది

ఈ సరుకంతా త్వరలో దేశంలోని వనస్పతి ఉత్పత్తిదారులకు పంపిణీ చేస్తారు.

గత సంవత్సరం దేశంలో 4 లక్షల 23 వేల టన్నుల వనస్పతి తయారయింది. అయితే శాకతైలాల కొరతవల్ల ఈసంవత్సరం ఉత్పత్తి 20 శాతం తగ్గింది.

హైదరాబాద్ రవీంద్ర భారతిలో ఆగస్టు 20 న దక్షిణ భారత సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యాన బాలల దినోత్సవం జరపబడింది.

కళాశాల టీచర్లకు గ్రాంట్స్ కమిషన్ స్కేళ్లు

బెంగాల్ ప్రభుత్వ సమ్మతి

కలకత్తా, ఆగస్టు 23

కళాశాల ఉపాధ్యాయులు కలకత్తాలో యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ స్కేళ్ళ ప్రకారం వేతనాలు ఇవ్వాలని నేడు పశ్చిమ బెంగాల్ మంత్రివర్గం నిర్ణయించింది.

యూనివర్శిటీ గ్రాంట్స్‌కమిషన్ స్కేళ్లను గత ఏప్రిల్ 1 వ తేదీ నుండి వర్తింపజేస్తారని అధికార ప్రకటిత తెలియజేశారు. కొత్త స్కేళ్ల ప్రకారం ఉపాధ్యాయులకు నిర్ణయించిన వేతనాలను కేంద్ర ప్రభుత్వం ఆమోదించవలసి వుంటుందనీ, దీని తరువాత కొత్తస్కేళ్లు అమల్లోకి వస్తాయని ఆయన అన్నారు.

యు. జి. సి. స్కేళ్ళప్రకారం జూనియర్ లెక్చరర్ జీతం 3 వందలతో ప్రారంభమవుతుంది. (ఇప్పుడు ఇతని స్కేలు 200-500) సీనియర్ లెక్చరర్ స్కేలు రు. 400-800 (ప్రస్తుతం ఇతని స్కేలు రు. 300-600) ప్రిన్సిపాల్ స్కేలు రు. 700-1100. (ఇప్పటి స్కేలు రు. 600-800) కొత్త స్కేళ్ళను అమలుజరపటంవల్ల అయ్యే అదనపుఖర్చుతో 80 శాతం బడ్జెట్లపాటు కేంద్రం భరిస్తుంది. ఆ తరువాత ఈ వ్యయమంతా రాష్ట్ర ప్రభుత్వాలే భరించవలసివుంటుంది.

మహారాష్ట్ర మైసూరు వివాద విచారణకు త్వరలో కమిషన్

రాజ్యసభలో మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ ఆగస్టు 24

పరిశీలనాంశాలపై సంప్రతింపులు జరుపుతున్న మహారాష్ట్ర మైసూరు ముఖ్యమంత్రులు ఒక నిర్ణయానికి వస్తూనే, మైసూరు మహారాష్ట్ర వివాదాన్ని గురించి విచారించేందుకు ఒక కమిషన్ నియమించ బడుతుందని హోం శాఖ సహాయ మంత్రి శ్రీ జె. యల్. హతీ నేడు లోక్ సభలో చెప్పారు.

కమిషన్‌ను నియమించే విషయమై ప్రభుత్వం నిర్ణయం చేసిందా అని శ్రీ ద్వివేదీ అడిగిన ప్రశ్నకు శ్రీ హతీ సమాధానం చెప్పారు.

గ్రామ ప్రాతిపదికపై సరిహద్దును నిర్ణయిస్తారా? అని శ్రీద్వివేదీ ప్రశ్నించగా పరిశీలనాంశా లేమిటో చదివి చూడాలం" అన్నారు శ్రీ హతీ.

అంతకుముందు శ్రీ రామ మనోహర లోహియా ప్రశ్నకు సమాధానంచెప్తూ మంత్రి యిలా చెప్పారు.

"రోగడ అంతర్రాష్ట్ర వివాదాలను పరిశీలించడానికై ఆయా వివాదాల స్వభావాన్నీ, ఆ వివరంనుబట్టి కమిటీలను, లేక కమిషనులను నియమించారు. అటువంటి వివాదాలను పరిష్కరించడానికి యంత్రాంగం అవసరమా అనే సమస్యను ఇంకా పరిశీలన చేస్తున్నాము."

అప్పుడప్పుడు భాషా వివాదాలు వస్తున్నవనీ, ఈ వివాదాల పరిష్కారానికి ఒక స్పష్టమైన సూత్రాన్ని రూపొందించే విషయమై ప్రభుత్వం ఆలోచించిందా? అని డా॥ లోహియా ప్రశ్నించారు.

అటువంటి శాశ్వత కమిషన్ నియమించే విషయం తాను ఆలోచించ లేదనీ, వివాదాలు ఉత్పన్నమయినప్పుడు కమిషన్‌లనో, లేక కమిటీలనో నియమిస్తూ వస్తామనీ శ్రీ హతీ అన్నారు.

సరిహద్దు వివాదాలను పరిష్కరించే ఉద్దేశం. ప్రజాభిప్రాయాన్ని సేకరిస్తారా అని శ్రీ మదులిమయే ప్రశ్నించారు.

అటువంటి ఏర్పాట్లను గురించి తాము ఆలోచించ లేదని మంత్రి అన్నారు.

దక్షిణ కొరియాలో భారత కాన్సులేట్ జనరల్ కార్యాలయం

న్యూఢిల్లీ, ఆగస్టు 23

దక్షిణ కొరియాలో కాన్సులేట్ జనరల్ కార్యాలయాన్ని ప్రారంభించడానికై ప్రభుత్వం నిశ్చయించిందనీ అయితే విదేశీద్రవ్యం పరిస్థితి కొంచెం చక్కబడినాకనే అది అమలుజరుగుతుందనీ విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నేడు రాజ్యసభలో చెప్పారు.

దక్షిణ కొరియా న్యూఢిల్లీలో కాన్సులేట్ జనరల్ కార్యాలయాన్ని తెరవాలి.

మరొక ప్రశ్నకు సమాధానం యిస్తూ ఆంగ్లో ఇండియన్ విద్యార్థులు 24 మంది భారతదేశములో నర్సింగ్ శిక్షణ పొందుతున్నారనీ, అదిగాక ఉన్నత విద్యాభ్యాసానికై ప్రతి ఏడాదీ పోర్చుగీసు వలసల నుంచి వచ్చే విద్యార్థులకు మరికొన్ని విద్యార్థి వేతనాలు యివ్వబడుతున్నాయని ఆయన అన్నారు. ప్రవాసంలోవున్న పోర్చుగీసువలసల జాతీయవాదులకు పుండులు, ప్రథమ చికిత్సా సాధనాలు, రుట్టుమిషన్లు, పుస్తకాలు వగైరా సరఫరా చేస్తున్నామన్నారు.

పోర్చుగీసు వలసపాలనను ప్రతిఘటించేటందుకు భారతదేశం తీసుకున్న చర్యలను కూడా మంత్రి వివరించారు.

బాంగ్లా కాంగ్రెస్ శాసనసభ పార్టీ

కలకత్తా, ఆగస్టు 23

బాంగ్లా కాంగ్రెసు శాసనసభ పార్టీ నాయకునిగా శ్రీ అజయ్‌కుమార్ ముఖర్జీని, శ్రీ జహాంగీర్ కబీర్‌ను విప్‌గా, మహానందా హల్దార్‌ను కార్యదర్శిగా నేడు ఎన్నుకొన్నారు. పశ్చిమబెంగాల్ కాంగ్రెసుపార్టీ విధానాలను అంగీకరించక విడిపోయినవారితో శ్రీ అజయ్ కుమార్ ముఖర్జీ నాయకత్వాన బాంగ్లా కాంగ్రెసు ఏర్పడింది.

ఈ పార్టీ సభ్యులను నేడు ప్రారంభమయిన పశ్చిమబెంగాల్ శాసనసభలో ప్రత్యేక స్థానాలు కేటాయించారు.

ఇండోనీషియాలో కమ్యూనిస్టుల వేట

జకర్తా, ఆగస్టు 21

కమ్యూనిస్టులను ఎక్కడ కనపడితే అక్కడ నేలాడి తంపివేయవలసినదిగా జకర్తా పెరిక కమాండర్ మేజర్ జనరల్ ఆమీర్ మాక్మూద్ నేడు జకర్తా ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు. బందుగుల కమ్యూనిస్టుపార్టీ నాయకులు ఇంకా బ్రతికేవున్నారని, వెంటనే ప్రజాసమీకరణను ప్రయత్నించేసే సమ్యూనిస్టులనైనా చూపిందే శిక్షగా చంపివేయమని ప్రజలను కోరారు.

ఇండోనీషియాలో పరిస్థితి తూర్పున ఉన్న లంబోక్ దీవిలో 20 వేల మంది ప్రజానీకం కష్టపుతో అలమటిస్తున్నారు.

వీరి రక్షణకు అత్యవసర సరఫరాలను అందించి అమరోశాంతిలంబోక్ దీవిఅరోగ్య మంత్రి జకార్తా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఆహార సహాయం నిత్యరచి అందకపోతే వందలాది మంది ప్రజలు ఆకలి బాధలకు బలగాక తప్పదని ఆయన లండన్ వార్తా సంస్థతో చెప్పారు.

ఈ దీవిలో నివసించే 40 లక్షల మంది ప్రజానీకం, ప్రధానంగా జాలరులను, వర్తకులను, కూలీలు, ఆదివాసులు, మలేరియా వ్యాధులు ఒక్కుమ్మడిగా పట్టి పీడిస్తున్నాయి.

కొచ్చిన్ రాజకుటుంబీకుల పిల్లలకు ట్యూషన్ ఫీజు మినహాయింపు

తిరువనంతపురం, ఆగస్టు 23

1950 మార్చి 1 కు పూర్వం జన్మించిన లేదా అనాటికి గర్భ స్థానంలోవున్న పూర్వపు కొచ్చిన్ రాజకుటుంబ సభ్యుల పిల్లలు 9, 10 తరగతులలో ట్యూషన్ ఫీజులనుగాని, ప్రత్యేక ఫీజులనుగాని చెల్లించనవసరం లేదని కేరళ రాష్ట్రప్రభుత్వం నేడు గజెట్‌లో ప్రకటించింది.

ఈ ఉత్తర్వు 1959 జూన్ 1 వ తేదీ నుండి అమలు జరపబడుతుంది.

రొడీషియాపై ఆంక్షల అమలుకు అవకాశాలు

కామన్వెల్తు అధికార్లచే నివేదిక

లండన్, ఆగస్టు 23

దక్షిణ రొడీషియాపై ఆంక్షలను ఏకరృందీగా అమలు జరపడానికి సాధ్యమైన అవకాశాలను గురించి కామన్వెల్తు అధికారులు ఒక నివేదికనుపూరించేశారని అభిజ్ఞవర్గాల వారు నేడిక్కడ చెప్పారు.

20 పుటలుగల ఈ నివేదికలో రొడీషియా ప్రభుత్వంపై విధించిన ఆర్థిక ఆంక్షల ప్రభావాన్ని గురించి బృహత్ సమీక్ష జరిపారు. సెప్టెంబరు 6 నుండి 15 వ తేదీ వరకూ ఇక్కడ జరగబోయే కామన్వెల్తు ప్రధాన మంత్రుల సమావేశంలో రొడీషియా సంక్షోభం ప్రధానంగా చర్చకు రాగలదని భావించబడుతున్నది. ఈ చర్చలలో ఈ నివేదిక కీలక పాత్రవహించగలదు.

ఇవాన్ స్మిత్‌పై బలప్రయోగానికి మలేషియా వ్యతిరేకత

కౌలాలంపూర్, ఆగస్టు 23

రొడీషియాలో దక్షిణ వ్యతిరేకంగా కొనసాగుతున్న ఇవాన్‌స్మిత్ శ్వేతజాతి ప్రభుత్వంపై బలప్రయోగానికి తాను వ్యతిరేకమని మలేషియా ప్రధాని టుంకూ అబ్దుల్ రహమాన్ నేడు మలేషియా పార్లమెంటులో చెప్పారు.

బలప్రయోగం అత్యంత తీవ్ర పరిణామాలకు దారితీయగలదనీ, కనుక దానిని తప్పనిసరిగా వర్జించాలనీ అన్నారు.

బ్రిటన్ తదితర ఆసేక ఇతర కామన్వెల్తు దేశాలు అమలు జరుపుతున్న ఆర్థిక ఆంక్షలు కొంతవరకు సమర్థవంతంగా అమలు జరుగుతున్నాయన్నారు. కామన్వెల్తు ప్రధానుల సభలో ఈ చర్యలను గురించి సమీక్షించడం జరుగుతుందన్నారు.

రొడీషియాలోని శ్వేతజాతీయులపై బలప్రయోగం జరిపితే బ్రిటిష్ ప్రధాని ఒక్కరోజు కూడా ఆ పదవిలో వుండకూడదని ఆయన అన్నారు.

రొడీషియాలో శ్వేతజాతి ప్రభుత్వాన్ని అంతం చేయడానికి ఏ చర్యలు గైకొనాలని మలేషియా ప్రతిపాదిస్తున్నదో? అని పార్లమెంటులో అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ ఈ తీసుకునే ప్రభుత్వానికి వ్యతిరేకంగా మలేషియా తనంతటాతనే ఏ చర్యలూ గైకొనదన్నారు. అయితే ఈ శ్వేతజాతి పాలనపై వత్తిడి తేవడానికి ఆఫ్రో ఏషియన్ దేశాలతో కలిసి పనిచేస్తున్నదన్నారు.

మలేషియా రొడీషియాతో వాణిజ్య సంబంధాలను పూర్తిగా నిషేధించిందనీ, అదేశం వెళ్లడానికి ఇచ్చేఅనుమతి పత్రాలపై ఆంక్షలు పెట్టిందనీ, తంతి తపాలా సంబంధాలను త్రెంచుకున్నదనీ ఆయన అన్నారు.

ఆంధ్రలో క్రీడాకారులకు ఆర్థిక సహాయం

హైదరాబాద్, ఆగస్టు 24

ఆంధ్ర ప్రభుత్వం రాష్ట్రంలోని పది మంది క్రీడాకారులకు 1966-67 సంవత్సరానికి మొత్తం రు. 5,500 ల ఆర్థిక సహాయం మంజూరు చేసింది.

బ్రిటన్‌లోని సిక్కుల అవస్థలు

కష్టపాగాలు, గడ్డాలు, ఉద్యోగాలు లేక సాకుతో ఉద్యోగాల నిరాకరణ

స్మెథ్‌విక్ (ఇంగ్లాండ్) ఆగస్టు 23

బ్రిటన్‌లో పుంటూ పున్న సిక్కులకు ఉద్యోగాలు ఇవ్వడానికి బ్రిటన్‌లో నిరాకరిస్తున్నారని సిక్కుదేవాలయ కార్యదర్శి టి. సింగ్ నేడిక్కడ చెప్పారు.

సిక్కులు తమ మత సంప్రదాయాన్ని అనుసరించి సురకర్మ చేసుకొనకుండా తలపాగాలు దరిస్తున్నందున ఉద్యోగాలు నిరాకరించడం జరుగుతున్నదని ఆయన చెప్పారు.

బ్రిటన్‌లోని అక్కడి సంస్థ సభ్యులు సూచనలందలుచుంటే సమావేశం జరిపి తమకు ఉద్యోగాలను నిరాకరిస్తూ యజమానులు చేస్తున్న అక్రమాలపై పోరాటం సాగించేందుకు బ్రిటిష్ పార్లమెంటు సభ్యుల తోడ్పాటు కోరటానికి నిశ్చయించారని ఆయన అన్నారు.

'ప్రతి సిక్కూ తప్పనిసరిగా తలపాగా దరించాలనీ, జీరకర్మ చేయించుకోరాదన్న విషయం ప్రతి ఒక్కరు తెలుసుకునేలా చేయడానికి ప్రయత్నిస్తున్నాం.

మతం పేరుతో ఏ ఒక్కరికీ ఉద్యోగం నిరాకరించబడరాదు. అని ఆయన స్పష్టీకరించారు.

రొడీషియా మంత్రివర్గానికి అసాధారణాధికారాలు

సాలిస్‌బరీ, ఆగస్టు 23

ఎలాంటి విచారణ లేకుండా ప్రజానీకాన్ని అయిదు సంవత్సరాలపాటు నిర్బంధించడానికి రొడీషియా శ్వేతజాతి ప్రభుత్వం 1962 లో ధారాపాతం చేసుకొన్న అసాధారణాధికారాలను గురించి రెండేండ్లపాటు పొడిగిస్తూ నేడు రొడీషియా పార్లమెంటు నిశ్చయించింది.

మంత్రి డిస్మాండ్ లార్డ్‌నర్ స్మిత్ నేడు పార్లమెంటులో మాట్లాడుతూ తాము శాంతిభద్రతలు నెలకొల్పడానికి చేసే ప్రయత్నాలు యింకా సవరం కాలేదని ఇప్పటికీ క్లిష్ట పరిస్థితిలోనే వున్నామని చెప్పాడు. రెండు సంవత్సరాలక్రిందటే ప్రస్తుతం భద్రతా పరిస్థితి మెరుగై నప్పటికీ కమ్యూనిస్టులచే శిక్షణ పొందిన "దౌర్జన్యవాదుల" దాడుల ప్రమాదం తొలగిపోలేదన్నారు.

కొచ్చిన్ నౌకా నిర్మాణ పథకానికి రు. 15 కోట్లు

రక్షణ పరికరాల ఉత్పత్తి సహాయ మంత్రి ప్రకటన

ఎర్నాకులం, ఆగస్టు 24

కొచ్చిన్ నౌకా నిర్మాణ పథకానికి ప్రణాళికా సంఘం తాత్కాలికంగా రు 60 కోట్లను కేటాయించడానికి ఆమోదించిందని, చతుర్థ ప్రణాళికలో రు 15 కోట్లను ఖర్చు చేయడానికి అంగీకరించారని రక్షణ పరికరాల ఉత్పత్తి సహాయమంత్రి శ్రీ ఎ. యం. థామస్ నేడిక్కడ పత్రికావిలేకరులకు తెలిపారు.

4వ ప్రణాళికాంతానికి కేటాయించిన రు 15 కోట్లను ఖర్చు చేయగలిగినట్లయితే యింకా ఎక్కువ నిధులు లభ్యమవుతాయని కేరళ పార్లమెంటు సభ్యులకు ప్రణాళికా సంఘం హామీ యిచ్చిందని ఆయన అన్నారు.

కేంద్ర పథకాలకు రు. 50 కోట్లు కేటాయింపు

కేరళలోని కేంద్రరంగ పథకాలకుదక్కు ప్రణాళికలో రు. 50 కోట్లను కేటాయించారని. అందులో 2½ కోట్లను టిటానియం ఉత్పత్తుల పథకాన్ని ఏ స్తరంవరకే నేటిందును, సోవియటు రోడ్డాటుతో నిర్మింపబడుతున్న సున్నిత పరికరాల ఫ్యాక్టరీకి రు. 6 కోట్లను, కొచ్చిన్ నౌకా నిర్మాణపథకానికి రు. 15 కోట్లు కేటాయించారని కేరళ గవర్నరు సంహారాదు శ్రీ రాఘవాచారి నేడిక్కడ పత్రికా విలేకరులతో అన్నారు.

సాంద్ర వ్యవసాయ బంగీ పథకం

నాల్గవ ప్రణాళికలో 125 జిల్లాలలో అమలు

న్యూఢిల్లీ, ఆగస్టు 23

నాల్గవ ప్రణాళికలో సుమారు 125 జిల్లాలలో సాంద్రవ్యవసాయాభివృద్ధికై ఉద్దేశింపబడిన బంగీ పథకాన్ని అమలు జరుపనున్నామని వ్యవసాయ ఆహార ఉపమంత్రి శ్రీ యస్. డి. మిశ్రా లోక్‌సభలో చెప్పారు.

ప్రస్తుతం ఈ పథకం 15 జిల్లాలలోని కొన్ని బ్లాకులో అమలు జరుగుతున్నది. వచ్చే అయిదేళ్ళలోను ఇది చేయి బ్లాకులో అమలు జరగగలదని మంత్రి అన్నారు.

'బంగీ పథకం' జయప్రదమయినదనీ, ఈ పథకంకింద వ్యయం చేసిన ప్రతి రూపాయికి 2½ రూపాయలు ఆదాయం వచ్చిందనీ మంత్రి చెప్పారు.

పంజాబ్ విభజన బిల్లుకు రాజ్యసభ ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 24

పంజాబును భాషాప్రయుక్త రాష్ట్రంగా పునర్వ్యవస్థీకరించడానికి ఉద్దేశింపబడిన 18 వ రాజ్యాంగ సవరణ బిల్లు నేడు రాజ్యసభలో ఏకగ్రీవామోదం పొందింది. దీనివలన పంజాబ్ రాష్ట్రం పంజాబీభాష మాట్లాడే పంజాబీయులు హిందీ మాట్లాడే హరియానా అనేరెండురాష్ట్రాలుగా విభజింపబడుతుంది.

భాషాప్రాతిపదికపై పంజాబును పునర్వ్యవస్థీకరించే ప్రయత్నం నిర్ణయాన్ని కమ్యూనిస్టు నేత నాయుడమ్మ శ్రీ భూపేష్‌గుప్తా అభినందించారు.

కేంద్ర పాలిత ప్రాంతాలలో శాసనసభల క్రమపద్ధతి రాష్ట్రశాసన సభలతో సమానం వుండాలని కొంతమందినగ్గులు చేసిన అభ్యర్థనను న్యాయశాఖ మంత్రి శ్రీ సత్యనారాయణ పేర్కొంటూ కేంద్ర పాలిత ప్రాంతాలలోని శాసనసభల రాజ్యాంగవ్యవస్థలోని మార్పుకు తేవలసిన కారణం తెలిపారు. ఈ శాసన సభలు చేసిన చట్టాలను పార్లమెంటు సంబంధపరిచి వున్నదని తెలిపారు.

ప్రస్తుతం పంజాబును చెందిన కొంతభాగాన్ని హిమాచల్‌ప్రదేశ్‌లో విలీనంచేయడానికి ఈ బిల్లులో తలపెట్టారని బిల్లును ప్రతిపాదించబోయేముందు శ్రీ సత్య తెలిపారు.

పంజాబును భాషాప్రయుక్త రాష్ట్రంగా పునర్వ్యవస్థీకరించే పద్ధతిని, చండీగఢ్ కేంద్రపాలిత ప్రాంతంగా ఆట్టిపెట్టే నిర్ణయాన్ని కాంగ్రెసు, ప్రతిపక్షాల సభ్యులు కొంతమంది విమర్శించారు.

యుద్ధోన్మాద వ్యతిరేకతకు శిక్ష

అమెరికాలో కొత్త బిల్లు

వాషింగ్టన్, ఆగస్టు 24

వియత్నాంలో కమ్యూనిస్టులకు సహాయం చేసే అమెరికనులను నేరస్థులుగా విచారించడానికీ, కఠినంగా శిక్షించడానికీ ఒక బిల్లును నేడు కాంగ్రెసు సంబంధి కమిటీ ఆంగీకరించింది.

వత్రినిదుల సభకు చెందిన అమెరికా త్యజితి రేకవర్గాల కమిటీ ఆ బిల్లును ఒక్క గంటసేపు చర్చతో బలపరచ నిర్ణయించింది. అంతకు ముందు దానిని కాయాలు చేసిన సబ్‌కమిటీ అరురోజుల తీవ్ర వాదోపవాదాల అనంతరం నిన్నరాత్రే దానిని ఆంగీకరించింది.

వియత్నాంగ్ గెరిల్లాలకుగాని, ఉత్తర వియత్నామ్ సైన్యాలకుగాని సరఫరాలు పంపేవారికి 20 సంవత్సరాల జైలుశిక్ష, 20 వేల డాలర్ల జరిమానా విధించాలని బిల్లు నిర్దేశిస్తుంది.

కమ్యూనిస్టులకుసాయం ఇవ్వవలసిందిగా కోరినా, సలహా ఇచ్చినా, దక్షిణ వియత్నాములకు సైన్యాలూ, సరఫరాలు పంపేలాంటివి అభ్యంతర పరచినా, అటువంటి కఠినంగా శిక్షవిధించాలని మొదట బిల్లులోవుంది. కాని, తరువాత తొలగించబడింది.

ఈ బిల్లు చట్టంగా మారుతుందా అని ప్రభుత్వ నిర్వాహకశాఖవారు అనుమానిస్తున్నారు.

అద్భుతమైన

2వ వారం

యన్. వి. యన్. పిక్చర్సువారి

నాగజ్యోతి

—వాణీ రిలీజు


ఆనందాలు అందిస్తున్న 5 వ వారం
నమస్కారంసార్! నాకు అశేష ప్రజాదరణ లభించినందుకు కృతజ్ఞుడను! అందుకు మీలో ప్రతి ఒక్కరికి పూలమాలవేసి... అభినందించ వలసిందే! కాని... నాకు అవకాశంలేదు కదా! అయినా, నన్ను చూడవచ్చేవారికి స్పెషల్ కాఫీలాంటి కథ... మసాలాగారెలువంటి మాటలు... బాదాం హల్వాలాంటి సంగీతం... ఐస్‌క్రీంలాంటి నీతి...సఫలయి చేసే పూచీ నాది!! తప్పక వస్తారుగా!!
మీ-
సర్వర్ సుందరం
ఇదిగో... టైగర్ ప్రొడక్షన్స్.....
సమర్పించు ఎ.వి.యం. వారి చిత్రం
నిర్మాత: N. కాంతారావు హోల్డ్ ఫ